ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 174 పేజీలు: 12 వెల: 6.50


అమెరికా అధ్యక్ష ఎన్నిక బరిలో కమలా హ్యారిస్ 4లో

బీహార్‌కు ప్రత్యేక హోదా లేదన్న కేంద్రం


# సమ్మిళిత అభివృద్ధికి కృషి

## అసెంబ్లీ ఉభయసభల ప్రసంగంలో గవర్నర్ నజీర్


## రాష్ట్రానికి భారీ ఆర్థిక భారం మిగిల్చిన గత ప్రభుత్వం

## శ్వేతపత్రాల ద్వారా వాస్తవాలు వివరిస్తాం

## గవర్నర్ ప్రసంగిస్తుండగా వాకౌట్ చేసిన వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు



సోమవారం గవర్నర్ ప్రసంగాన్ని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు



సోమవారం ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ, జులై22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు ఆశించిన మార్పుకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌ను సమ్మిళితంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్పష్టం చేసారు. ఎపి అసెంబ్లీ సమావేశాలు సోమవారం ఉదయం10గంటలకు ప్రారంభమయ్యాయి. నేటి నుంచి ఈ నెల 26 వరకు అయిదురోజుల పాటు జరిగే ఈ సమావేశాలు తొలిరోజున ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ విభజన వల్ల ఎపి అభి వృద్ధి, రాజధాని నిర్మాణానికి ఆయన తీవ్రంగా కృషి చేసారు. 2014-19 మధ్య రాష్ట్రంలో పెట్టుబడులవరద కొనసాగిందన్నారు. 2019లో వైఎస్సార్సీ అధికారం లోకి వచ్చాక అన్ని రంగాలను నష్టాలను చవిచూసాయి. ఎన్నికల ప్రక్రియలో ప్రజలు చురుగ్గా పాల్గొన్నారు. దాదాపు రాష్ట్రంలో ప్రజలంతా మార్పు కావాలని ఆకాంక్షించారు. వారి నమ్మకాన్ని బలపరిచే రీతిలో తమ ప్రభుత్వ పాలన ఉంటుందని స్పష్టం చేసారన్నారు.

రాష్ట్రం అత్యున్నత అభివృద్ధి పథంలో పయనించడానికి సిద్ధమైన సమయంలో గత ప్రభుత్వ విధానాలు రాష్ట్రానికి తీవ్ర నష్టం కలిగించాయన్నారు. ప్రజలను బెదిరించి, అధికారులను నిరుత్సాహరచిన అసమర్ధపాలన రూపంలో రాష్ట్రం అభివృద్ధిపరంగా మరో పెద్ద పరాజయాన్ని చవిచూడటం దురదృష్టకరమన్నారు. వాస్తవానికి జూన్ 2014లో జరిగిన రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణతో పోలిస్తే 2019-24 కాలంలో జరిగినహాని, నష్టాలు చాలా తీవ్రంగా ఉన్నాయన్నారు. 2019 జూన్‌లో బాధ్యతలు స్వీకరించిన ప్రభుత్వం ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసకర విధానంతో ప్రారంభించిందన్నారు. 2014-19మధ్య భారీగా పెట్టుబడులను ఆకర్షించగలిగిందన్నారు. పోలవరాన్ని 75శాతానికిపైగా పూర్తి చేసామన్నారు. గత ప్రభుత్వ హయంలో పెట్టుబడులు ఆగిపోయాయి. సంస్థలు ఇతర ప్రాంతాలకు తరలిపోయాయన్నారు. అమరావతి కలను చెదరగొట్టడానికి డీసెంట్రలైజేషన్ పేరుతో మూడు రాజధానులన్నారు. గత అయిదేళ్ల ఎపిలో వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్నారు. శ్వేత పత్రా లతో ఎపికి జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరిస్తున్నామన్నారు. 2018 >>2



# పార్లమెంటులో రాజకీయాలొద్దు

## బడ్జెట్ సమావేశాల ముందు విపక్షాలతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జులై 22:** రాజకీయాలు చేసేందుకు పార్లమెంటు వేదిక కాదని దేశం కోసం ఉందని ప్రధానిమోడీ ప్రతిపక్షాలకు హితబోధచేసారు. పార్లమెంటు సమావేశాలకు ముందు ఆయన మాట్లాడుతూ మనం 2029 ఎన్నికల్లో మరోసారిపోటీపడదామని అప్పటివరకూ పార్లమెంటును మహిళలు, రైతులు,యువ జీవితాలను బాగుచేసేందుకు వినియోగించుకుందాం అని పేర్కొన్నారు. సభలో నిరంతరం గందరగోళం వల్లకొందరు సభ్యులు తమ పాయింట్లను చెప్పలేకపోతు న్నారని అన్నారు. ప్రజలు తీర్పు ఇచ్చేసారి చెప్పినమోడీ ఇక ఆ రాజకీయాలనుంచి పార్టీలు బయటకు వచ్చి దేశం కోసం పనిచేయాలనిపిలుపునిచ్చారు. కొన్ని పార్టీలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పార్లమెంటు సమ >>2

కేంద్ర బడ్జెట్ నేడే 2లో

# మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో హఠాత్తుగా మంటలు

## కాలి బూడిదైన 25 రకాల కీలక ఫైళ్లు

## ఘటనపై ముఖ్యమంత్రి సీరియస్

## హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలానికి డిజిపి

## పది బృందాలతో ప్రమాదఘటనపై దర్యాప్తు



సోమవారం మదనపల్లెలో మీడియాతో మాట్లాడుతున్న డిజిపి ద్వారకా తిరుమలరావు



అగ్నిప్రమాదంలో కాలి బూడిదైన ఫైల్స్

**మదనపల్లె, జులై 22 ప్రభాతవార్త :** మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకొంది. ఈ అగ్నిప్రమాదంలో 25రకాలకు సంబంధించి రెవెన్యూ రికార్డులు కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాద ఘటనపై స్వయాన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్పందించి రెవెన్యూశాఖపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రమాద ఘటనపై వివరాలు క్షున్నంగా పరిశీలించేందుకు రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమల రావు, సిఐడి ఛీఫ్ రవిశంకర్‌లు హ్యాలిక్యాప్టర్ ద్వారా సోమవారం మదనపల్లెకు చేరుకున్నారు. సబ్‌కలెక్టరేట్‌లో చోటు చేసుకొన్న అగ్నిప్రమాద సంఘటనకు సంబంధించి సుమారు 3గంటల సేపు క్షున్నంగా పరిశీలించారు. సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో చుక్కల భూములు, నిషేదిత భూములు రికార్డులు ఉండే 22-ఏ సెక్షన్ కార్యాలయంలో ప్రమాదం జరిగినట్లు పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో పెద్ద ఎత్తున భూ కబ్జాలు జరిగాయన్న ఆరోపణలు వచ్చాయి. ఈప్రమాదంలో కీలకమైన రెవెన్యూ రికార్డులు, డాక్యుమెంట్లు దగ్ధం కావడంపట్ల పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ప్రమాద ఘటనను తెలుసుకొన్న వెంటనే జిల్లా కలెక్టర్ చామకూరి >>2

# మదనపల్లె ఘటనపై సిఎం సీరియస్

**విజయవాడ, జులై22,ప్రభాతవవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదంపై సిఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై అత్యవసర విచారణకు ఆదేశించారు. వెంటనే ఘటనాస్థలికి హెలికాప్టర్‌లో వెళ్లాలని డిజిపి ద్వారకా తిరుమలరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం అర్ధరాత్రి మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. ఇందులో విలువైన రెవెన్యూ రికార్డులు, కంప్యూటర్లు, సామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. కార్యాలయం సిబ్బంది విషయం తెలుసుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక కేంద్రం పక్కనే ఉండటంతో హుటా హుటిన అక్కడకి చేరుకుని మంటలను అదుపుచేశారు. అయితే ఈ మంటల్లో విలువైన రెవెన్యూ రికార్డులు దగ్ధమైనట్లు తెలుస్తోంది. ఇదే కార్యాలయంలో పనిచేసే గౌతమ్ అనే ఉద్యోగి కార్యాలయంలో రాత్రి 12 గంటల వరకు ఉన్నట్లు సమాచారం. అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అన్నమయ్య జిల్లాకలెక్టర్ శ్రీధర్, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఏఎస్పీ రాజ్‌కుమార్ ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు.

మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో అగ్నిప్రమాదంపై సిఎం చంద్రబాబు అసెంబ్లీలో సమీక్ష నిర్వహించారు. తన ఛాంబర్‌లో ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. సమీక్షకు సీఎస్ నీరబ్ కుమార్‌ప్రసాద్, ఇంటెలిజెన్స్ చీఫ్ మహేశ్ చంద్ర లడ్హా, సీఎంవో అధికారులు హాజర >>4



# 6.5-7% మధ్య భారత్ జిడిపి

## జిఎస్‌టి అమలు, ఐబిసి కోడ్‌తో అభివృద్ధికి బాటలు

## ఆర్థిక సర్వేలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, జులై 22:** భారత్ స్థూల దేశీయోత్పత్తి అంటే జిడిపి 2025 ఆర్థిక సంవత్సరంలో 6.5 నుంచి 7శాతానికి నమోదవుతుందని ఆర్థికసర్వే ప్రస్తావించింది. అంతేకాకుండా మార్కెట్‌నిపుణులు కూడా అంచనాలను మరింతగా ఎక్కువగా చూస్తున్నట్లు వెల్లడించింది. రిజర్వుబ్యాంకు 7.2శాతం ఆర్థికవృద్ధి నమోదవుతుందని అంచనావేసింది.

అందుకు అనుగుణంగానే ఏడుశాతం అంచనాలు ఉన్నాయని సర్వేలోప్రస్తావించారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, ఆసపియా అభివృద్ధి బ్యాంకులు కూడా ఆర్థికవృద్ధి 7శాతంగా ఉంటుందని అంచనావేసాయని సర్వేలోప్రస్తావించారు. జిఎస్టీ అమలు, ఐబిసి కోడ్ వంటివి నిర్మాణాత్మక సంస్కరణలతోనే ఆర్థికవృద్ధికి బాటలు వేసిందని సర్వేలో ప్రస్తావించారు. గడచిన మూడేళ్లలో ప్రైవేటు మూలధన రూపకల్పన మరింతగా పెరిగిందని, అయితే విదేశాలనుంచి అతిగా కారుచౌకగా వస్తున్న దిగుమతులు భవిష్యత్తులో కొంతప్రభావం చూపిస్తాయన్నారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా వాస్తవ జిడిపి వృద్ధి 6.5నుంచి ఏడుశాతంగా ఉంటుందని తేలింది. అయితే మార్కెట్‌నిపుణుల అంచనాలు మాత్రం మరింత ఎక్కువ ఉంటున్నాయని సర్వే ప్రస్తావించింది. ప్రస్తుత జిడిపి అంచనాలు గత కరోనాకు ముందున్న స్థాయిలో ఉన్నాయని, కరోనా తర్వాత రికవరీ స్థాయికి కూడా చేరినట్లు తేలిందన్నారు. అంతర్జాతీయ ఆర్థిక మార్కెట్లు గత ఏడాదిగా గరిష్టస్థాయిలకు వెళ్లాయని, ఇన్వెస్టర్లు కూడా ప్రపంచ ఆర్థిక విస్తరణపై బెట్టింగ్‌లతో ఉన్నట్లు సర్వేలో ఉటంకించారు. కుటుంబ ఆర్థిక స్థితులు, కార్పొరేట్ విలువలు వంటివి కొంతమేర వృద్ధికి ప్రతిబంధకాలు కావచ్చని చెపుతున్నారు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో నియా >>4

# 'ఎటిఎల్‌వి' ప్రయోగం విజయవంతం

## అంతరిక్ష శోధనలో మరో ముందడుగు

## తక్కువ బరువుతో రాకెట్ల ప్రయోగానికి ఊతం



**శ్రీహరికోట (తడ), జులై 22 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు మరో ముందడుగు వేశారు. తక్కువ బరువుతో ఖర్చు తక్కువగా రాకెట్లను ప్రయోగించడానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజి లాంచ్ వెహికల్‌ను విజయవంతంగా ప్రయోగించారు. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం తిరుపతి జిల్లా శ్రీహరికోట నుంచి సోమవారం ఉదయం 7 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగించారు. ఇందులో ఎటువంటి ఉపగ్రహాలు లేవు. కేవలం భవిష్యత్ ప్రయోగాలకు ఊతమిచ్చే ఒక పరిశోధన మాత్రమేనని శాస్త్రవేత్తలు అంటున్నారు. సాధారణంగా రాకెట్లలో హైడ్రోజన్, ఆక్సిజన్‌ను ఇంధనంగా వినియోగించి ప్రయోగాలు చేపడతారు. అయితే ఈ ఎటివి తరహా రాకెట్‌లో ఆక్సిజన్ సిలిండర్‌ను ఉపయోగించలేదు. వాతావరణం నుంచే అది ఆక్సిజన్‌ను స్వీకరించేలా పరికరాలు అమర్చారు. ఇది విజయవంతంగా అమలు జరగడంతో శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి వీక్షించిన ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ తదితరులు ఒకరి నొకరు అభినందించుకున్నారు. షార్‌లోని సౌండింగ్ రాకెట్ ప్రయోగ వేదిక నుంచి ఈ రాకెట్ నింగికి ఎగిరింది. ఇటీవల భారీ రాకెట్ల ప్రయోగాలు మాత్రమే కాకుండా పరిశోధనల కోసం ఎస్ఎస్ఎల్‌వి రాకెట్లు, హెలికాప్టర్ పుష్పక్ ప్రయోగాలు, రీయూజబుల్ రాకెట్లు వంటివి విజయవంతంగా జరిపిన శాస్త్రవేత్తలు ఈ అడ్వాన్స్‌డ్ టెక్నాలజి ప్రయోగాన్ని కూడా అదే తరహాలో విజయవంతం చేశారు. రాకెట్ బరువు తక్కువగా ఉండటం కాకుండా ప్రయోగాల ఖర్చు మరింత తగ్గుతుండటంతో ఈ టెక్నాలజిని పెద్ద తరహా రాకెట్లలోనూ అమలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇస్రో ఎందుచేతనో గాని ఇటువంటి కీలక >>2



ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

# మనకు ప్రజలున్నారు..

## కక్ష సాధింపులు ప్రజాస్వామ్యంలో మంచి సంప్రదాయం కాదు: ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ. జులై22, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రత్యర్థులపై కక్షసాధించాలంటే తాను ముందుండాలని,ప్రజాస్వామ్యంలో అదిమంచి సంప్రదాయం కాదని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. మనకు తెలుసు రాష్ట్రంలో విపక్షనాయకులు ఎటువంటి సంప్రదాయాలను అనుసరించారో అనేది. మౌనంగా ఉన్నాం, మన తరపున ప్రజలు నిలబడ్డారు, వాళ్ళను గద్దెదించారు. అక్రమకేసులు ఎదుర్కొని 53 రోజులు జైల్లో ఉన్నానని చంద్రబాబునాయుడు అన్నారు. అనారోగ్యంతో ఉన్నానని కుడా చూడకుండా తప్పుడు ఆరోపణలతో గత ప్రభుత్వం చర్యలు వలన జ్యాడిషియల్ రిమాండ్‌లో ఉండాల్సి వచ్చిందన్నారు. శాసనసభలో నా కుటుంబ సభ్యులను అవమాన పరిచారు. మానసికంగా తీరని క్షోభకు గురి చేసారు. వారిపై నేను ప్రతీకార చర్యలకు, కక్షసాధింపు పాల్పడవచ్చునన్నారు. అది ప్రజాస్వామ్యయుతమైన విధానం కాదన్నారు. ప్రజలు మనల్ని అందుకోసం గెలిపించలేదన్నారు. శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా ఉపేక్షించేది లేదన్నారు. తప్పు చేసిన వారిని చట్టప్రకారమే కఠినంగా శిక్షిద్దామన్నారు. వివేకా హత్య కేసులో ఆడిన నాటకాన్నే జగన్ మళ్ళీ మొదలు పెట్టారు. వినుకొండ వ్యవహారంలో అదే కుట్ర చేస్తున్నారు. ప్రభుత్వం వచ్చి నెల రోజులు కాలేదు. అప్పుడే విమర్శలా? గవర్నర్ ప్రసంగాన్ని తొలిరోజే అడ్డుకోవడం సరైన పద్దతేనా, తప్పులు చేయడం, పక్కవారిపై నెట్టేయడం జగన్‌కు మొదటి నుంచి అలవాటు అన్నారు. వివేకా హత్య విషయంలో ఇతరులపైకి నెపం నెట్టేసే ప్రయత్నం చేసారు. చివరికి నిజం తెలిసి జనం తగిన బుద్ధి చెప్పారన్నారు. ఇసుక జోలికి వెళ్లొద్దని ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే తన మన అనే విషయాన్ని కూడా చూడను. మళ్లీమళ్లీ చెబుతున్నా, నన్నే జైలుకు పంపారు. కక్ష సాధింపు చేయాలనకుంటే నేనూ చేయగలను. కానీ కక్ష సాధింపు వ్యవహారాన్ని నేను పట్టించుకోవడం లేదు. ఎమ్మెల్యేలూ కక్ష పూరితంగా వ్యవహరించొద్దు. రాజకీయ ప్రతీకారాలకు పోవద్దు. శాంతి భద్రతల విషయంలో నిష్కర్షగా ఉంటా. గతంలో ప్రభుత్వ వ్యవస్థలు పని చేయడం మానేశాయనడానికి మదనపల్లె ఘటనే నిదర్శనం. అర్ధరాత్రి ప్రమాదం జరిగితే మర్నాడు వరకు జిల్లా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం సరిగా స్పందించలేదు. డబ్బుల్లేవని >>4

కేంద్ర జలశక్తి మంత్రి విఆర్ పాటిల్‌తో కేంద్ర మంత్రి కింజరాపు భేటీ! 2లో



వైఎస్సార్సీ ఎంఎల్ఎలను అడ్డుకున్న పోలీసులతో మాజీ సిఎం జగన్ వాగ్వాదం

# నల్లకండువాలతో అసెంబ్లీకి జగన్, ఎమ్మెల్యేలు

## అడ్డుకున్న పోలీసులపై మండిపాటు

**విజయవాడ,జులై22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అసెంబ్లీ ఇవాళ ప్రారంభమైంది. తొలి రోజే అసెంబ్లీ దగ్గర ఉద్రిక్తత కొనసాగింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించడంపై అసెంబ్లీ సమావేశాల్లో నిరసన తెలిపేందుకు నల్ల కండువాలు, బ్యాడ్జీలతో అసెంబ్లీకి "సేవ్ డెమెక్రసీ" నినాదాలు చేస్తూ ముందుకు కొనసాగారు. అయితే వైఎస్సార్సీ సభ్యుల్ని అసెంబ్లీ గేటుదగ్గరే పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జగన్ పోలీసుల తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం ముఖ్యం అని పేర్కొన్నారు. పోలీసులు వైఖరి అత్యంత దారుణంగా మారిపోయిందన్నారు. పోస్టర్లు గుంజుకుని చింపివేసే హక్కు ఎవరిచ్చారు? అని నిలదీశారు. ఈ క్రమంలో అసెంబ్లీ గేటు దగ్గర కాసేపు పోలీసులకు వైఎస్సార్సీ ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం జరిగింది. ఈలోపు అసెంబ్లీ ప్రారంభం అవుతుండడంతో నల్ల కండువాలతోనే వైఎస్సార్సీ ఎమ్మెల్యేలను పోలీసులు లోపలికి అనుమతిని ఇచ్చారు. అసెంబ్లీలోను జగన్‌తో సహా శాంతిభద్రలు కాపాడాలని, తమ కార్యకర్తలకు రక్షణ కల్పించాలని, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని కొద్ది సేపు నినాదాలో గవర్నర్ జస్టిస్అబ్దుల్ నజీర్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు.



సోమవారం పార్లమెంటుకు సైకిల్‌పై వస్తున్న టిడిపి ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు

# నేడు పార్లమెంటుకు కేంద్ర బడ్జెట్

## లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**న్యూఢిల్లీ,జులై 22:** ఎన్డీయే ప్రభుత్వం మూడో సారి కొలువుతీరిన తర్వాత మొట్టమొదటిసారి 2024 ఆర్థికసంవత్సర కొత్తబడ్జెట్‌ను ప్రవేశ పెడుతోంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను మంగళవారం సభలోప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలో కొత్త బడ్జెట్‌పై ఆశలు పెరిగిపోయాయి. అటు సామాన్య మధ్యతరగతితోపాటు, వేతన జీవులు, కార్పొరేట్ రంగం ఎన్నో ఆశలతో నిర్మలమ్మ పద్దుకోసం ఎదురుచూస్తోంది. ఈసారి బడ్జెట్‌లో ఉన్నత విద్యకు పెద్దపీట వేస్తారని, ఎటూ రక్షణరంగానికి కేటాయింపులు ఎక్కువగానే ఉంటాయని తెలుస్తోంది. ఇంధనరంగానికిగాను పెట్టుబడులు 2030 వరకూ 35 బిలియన్ డాలర్ల వ్యయం చేసేందుకు కేటాయింపులుచేస్తారనిఅంచనా. బీమారంగం ప్రీమియంలపై జిఎస్టీని తగ్గించా లన్న ప్రతిపాదన కూడా ఉంది. 18శాతం ఉన్న ఈజీఎస్టీ మరింతగా తగ్గించాలని అంచనా. అలాగే భార్యా భర్తలు, పిల్లలు వంటి వారికి బీమా పై 50 వేలు, సీనియర్ సిటిజన్లకు లక్ష రూపాయలు పన్ను మినహాయింపు పరిమితిని నిర్దేశించాలనిచూస్తున్నారు. ప్రస్తుతం ఐటి చట్టం 80సి కింద 1.5 లక్షలవరకూ పన్నుమినహాయింపు వస్తోంది. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ఆదాయపు పన్నుపరిమితిని వ్యక్తిగత పన్నులకు ఐదు లక్షలవరకూ పరిమితిని పెంచాలన్న డిమాండ్‌కూడా పెరుగుతోంది. కార్పొరేట్‌రంగం, ఎంఎస్‌ఎంఇలకు ప్రోత్సాహ కాలు సుంకాల మినహాయింపు వంటి వాటిపై ఈరంగం ఎక్కువ ఆశతో ఉంది. మంగళవారం ఉదయం పార్లమెంటు సమావేశాలు ప్రారంభం లోనే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌నుప్రవేశపెడతారు. ఈసారి బడ్జెట్‌లో రక్షణరంగంతోపాటు విద్యా రంగం, మౌలికవరుల రంగానికి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని, పెట్టుబడులు ఆకర్షించేందుకు అనువైన ప్రోత్సాహకాలు కూడా పెంచుతారన్న ఆశలతో ఈ రంగాలున్నాయి.

# సమ్మిళిత అభివృద్ధికి కృషి

>> నాటికి ఇంధన మిగులు రాష్ట్రంగా ఎపి మారింది. 2019-24 మధ్య ఎపి ఇంధనరంగానికి రూ.1,29,503 కోట్లు నష్టం జరిగింది. ఇసుక,ఖనిజ సంపదను కొల్లగొట్టడం ద్వారా రూ.19వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు. నాణ్యతలేని మద్యం,గుర్తింపు లేని బ్రాండ్లు తీసుకొచ్చారు. రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయానికి భారీగా నష్టం తీసుకొచ్చారన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలును ప్రారంభించామన్నారు. సూపర్ సిక్స్ వాగ్దానాలకు కట్టుబడి ఉన్నామన్నారు. 16,347 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించామన్నారు. ల్యాండ్‌టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసామన్నారు. సామాజిక భద్రత పెన్షన్లను రూ.4వేలు పెంచామన్నారు.రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు సహకరించాలన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్న కారణంగా బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతున్నందున, చాలా మంది విక్రేతలు, కాంట్రాక్టర్లు ఉపశమనం కోసం హైకోర్టును ఆశ్రయించి, ప్రభుత్వంపై కేసులను దాఖలు చేసారన్నారు. మునుపెన్నడు జరగని విధంగా బిల్లు చెల్లింపుల కోసం దాదాపు 25000 కేసులు దాఖలయ్యాయన్నారు. మూలధన వ్యయాన్ని తగ్గించి గత ప్రభుత్వ హయంలో జలవనరులు, రవాణా, రోడ్లు,భవనాలు వంటి శాఖల నిధుల కొరత కారణంగా ఎలాంటి పనులు చేపట్టలేక పోయాయన్నారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మిళిత వృద్ధి రేటు 8.1శాతానికి పడిపోయిందన్నారు. రెవెన్యూ వ్యయం 7.8శాతం నుండి 10.5 శాతానికి పెరిగిందన్నారు.మూల ధనం వ్యయం వృద్ధి దారుణంగా 26.4శాతం నుండి 3.4శాతానికి క్షీణించింది.ప్రజాస్వామ్యాన్ని పునః స్థాపించడానికి,అపూర్వమైన తీర్పుతో ప్రజాహిత ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి రాష్ట్రంలో 5 కోట్లు మంది ప్రజలు చూపిన సంకల్పానికి అభినందించాల్సి ఉందన్నారు.ఈ సంక్షోభసమయంలో రాష్ట్రం తన పూర్వవైభవాన్ని తిరిగి పొందడంలో ఇది సహాయపడుతుందన్నారు. సిఎం చంద్రబాబు దార్శనికత కలిగిన నాయకుడున్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకమైన మాటలతో ఆయన ప్రసంగాన్ని ముగించారు. "మనమేమిటో,మనకు ఘనంగా ఎలా ఉండాలనుకుంటున్నామో,దానికి మనమే బాధ్యత వహిస్తామన్నారు.దానిని మనమే చేయగలశక్తి మనకు ఉందన్నారు. మనమెప్పుడు ఎలా ఉన్నామో, అది మన స్వీయగత చర్యల ఫలితమై ఉన్నట్లయితే,భవిష్యత్తులో మనం ఎలా ఉండాలనుకుంటున్నామో దానిని ప్రస్తుత చర్యల ద్వారా చేయవచ్చునని తప్పక చెబుతుందన్నారు. కాబట్టి మనం ఎలా వ్యవహరించాలో తెలుసుకోవాలనే ఈ స్వామి వివేకనంద మాటలు ప్రేరణగా తీసుకోవాలన్నారు. ఎపి అసెంబ్లీలో తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించడానికి వచ్చిన గవర్నర్ సిఎం చంద్రబాబు సాదరంగా స్వాగతం పలికారు. శాసనసభ స్పీకరు అయ్యన్న పాత్రుడు,శాసనమండలి ఛైర్మన్ మోషేన్‌రాజులు స్వాగతం పలికి,అసెంబ్లీలోకి తీసుకుని వెళ్లారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగం ముగిసిన తరువాత ఆయనను పంపించేందుకు సీఎం చంద్రబాబు,శాసనసభ స్పీకరు అయ్యన్నపాత్రుడు, మండలి ఛైర్మన్ మోషేన్‌రాజులు వెంటవెళ్లారు. గవర్నర్ ప్రసంగం తరువాత అసెంబ్లీని రేపటికి వాయిదా వేసినట్లు స్పీకరు అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. గవర్నర్ ప్రసంగం జరుగుతుండగా అప్పటికే సభలో నల్లకండువాలు ధరించి సభలోకి వచ్చిన వైకాంగ్రెస్ ఎంఎల్‌ఏలు,మాజీ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు బిగ్గరగా చేసారు.స్పీకరు వారించినా వారు స్పందించలేదు.వారు కొద్దిసేపు నినాదాలు కొనసాగించి సభనుంచి వాకౌట్ చేసారు.



సోమవారం కేంద్ర జలశక్తి మంత్రి విఆర్ పాటిల్‌తో భేటీ అయిన కేంద్రమంత్రి కింజరాపు, ఎపి మంత్రి నిమ్మల

# కేంద్ర జలశక్తి మంత్రి విఆర్ పాటిల్‌తో కేంద్ర మంత్రి కింజరాపు భేటీ!

**శ్రీకాకుళం, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎపి నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడితో కలిసి కేంద్ర జలశక్తి మంత్రి వీఆర్ పాటిల్‌తో సోమవారం భేటీ అయ్యారు. ఇరువురు మంత్రులు పోలవరం ప్రాజెక్టు గురించి ఈ భేటీలో కేంద్ర మంత్రి విఆర్ పాటిల్‌తో చర్చించారు. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబు నాయుడి సంయుక్త నాయకత్వంలోనే ప్రాజెక్టు విజయవంతంగా పూర్తవుతుందన్న విశ్వాసాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ సమావేశంలో విఆర్ పాటిల్ వద్ద వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు ప్రాముఖ్యతతో పాటు ఎపి అభివృద్ధి గురించి రామ్మోహన్ ఈ సందర్భంగా విఆర్ పాటిల్‌కు ప్రత్యేకంగా వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే కాకుండా పోలవరం ఎపికి గర్వకారణంగా నిలుస్తుందని విఆర్ పాటిల్‌తో చెప్పారు. ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థికపరమైన సహాయమే కాకుండా సాంకేతికపరమైన సహకారం కూడా అందించాలని రామ్మోహన్ నాయుడు, నిమ్మల ఈ సందర్భంగా విఆర్ పాటిల్‌ను కోరారు. 2014-19 మధ్య పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని వివరించడంతో పాటు 2019-24 మధ్య ప్రాజెక్టు ఏ విధమైన వివక్షకు, నిర్లక్ష్యానికీ గురైందో కూడా రామ్మోహన్ ఈ సమావేశంలో కేంద్ర మంత్రి వీఆర్ పాటిల్‌కు వివరించారు.
ఈ నేపథ్యంలో ఎపి సర్కార్ ఇప్పుడు పోలవరం ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతాంశంగా గుర్తిస్తూ పూర్తి చేయాలనే సంకల్పంతో ఉందని రామ్మోహన్ స్పష్టం చేశారు. ఈ భేటీ అనంతరం రామ్మోహన్, నిమ్మల పాత్రికేయులతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రంతో ముందడుగు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

# రాజకీయాలొద్దు

>> యాన్ని ఉపయోగించుకున్నాయని, ప్రతికూల రాజకీయాలు చేస్తున్నాయని ఆగ్రహంవ్యక్తంచేసారు. గతసెషన్‌లో తనను మాట్లాడనీయకుండాచేయాలని విపక్షాలు యత్నించాయని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఎత్తుగడకు తావులేదన్నారు. ఈ సారి ప్రవేశపెట్టబోయే బడ్జెట్ అత్యంత కీలకమైనదని ప్రధాని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లకు తమకు కార్యనిర్దేశంచేసేదిగా ఈ బడ్జెట్ ఉంటుందన్నారు. అంతేకాకుండా వికసిత్‌భారత్‌కు ఇది పునాదులు వేస్తుందన్నారు. దాదాపు 60 ఏళ్ల తర్వాతమూడో సారి ఒకే ప్రభుత్వం అదికారంలోకి వచ్చిందన్నారు. మూఐడోసారి ప్రభుత్వంఏర్పాటుచేయడం గర్వంగా ఉన్నదన్నమోడీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తామన్నారు. 2047 నాటికి వికసిత్‌భారత్ లక్ష్యాన్ని పూర్తిచేస్తామన్నారు. కేంద్రంలో ఎన్డీయే సర్కారు మూడోసారి కొలువుదీరిన తర్వాత తొలిసారి బడ్జెట్ సమర్పించేందుకు పార్లమెంటు సోమవారంనుంచి ప్రారంభం అయింది. ఈ సమా వేశాలు ఆగస్టు12వరకూ కొనసాగుతాయి. మంగళ వారం పూర్తిస్థాయి బడ్జెట్‌నుప్రవేశపెట్టను న్నారు. ప్రభుత్వం ఆరు బిల్లులను సభామోదం కోసం తీసుకురానుంది.
కాగా నీట్‌ప్రశ్నాపత్రం లీకేజి, రైల్వేల భద్రత, కావడియాత్రమార్గంలో హోటళ్లపై యజమానుల పేర్లు రాయాలనేనిబంధన వంటి అంశాల్లో కేంద్రాన్ని సమిష్టిగా నిలిదీయాలని విపక్షం భావిస్తోంది. మరోవైపు బడ్జెట్ సమావేశాలు కార్యాచరణపై చర్చించేందుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అద్యక్షతన ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది.


THE GOVERNMENT OF BODOLAND THE GOVERNMENT OF BODOLAND
Results of 22/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 575607
2nd Prize Rs.7000/- 01735
3rd Prize Rs.3500/-
02121 04636 16552 22248 25742
30510 38371 74913 78171 91648
4th Prize Rs.200/-
0471 0498 1675 2198 3719
3915 5494 7325 7890 9004
5th Prize Rs.100/-
0543 1934 2865 3138 3912
5339 6387 6767 7508 8569
6th Prize Rs.50/-
0100 1840 3369 5144 7064 8731
0347 2017 3500 5261 7113 8797
0358 2217 3585 5274 7188 8929
0378 2245 3612 5455 7262 9033
0444 2262 3673 5519 7286 9064
0618 2274 3931 5714 7502 9459
0822 2440 3968 5729 7576 9494
0968 2475 4032 5803 7759 9561
0997 2812 4144 5840 7854 9567
1088 2824 4176 6182 7968 9568
1178 3008 4318 6288 8023 9654
1298 3066 4400 6351 8331 9716
1440 3078 4467 6418 8423 9762
1530 3086 4484 6719 8527 9881
1532 3095 4629 6773 8593 9903
1547 3096 4916 6872 8612
1791 3213 5130 6933 8620

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 062719
2nd Prize Rs.7000/- 62014
3rd Prize Rs.3500/-
16331 19069 31403 36423 47167
49676 49966 66049 79128 87927
4th Prize Rs.200/-
2614 2706 3306 4446 5607
7327 7521 9119 9425 9453
5th Prize Rs.100/-
0987 2763 5093 6412 6419
7602 7829 8595 9355 9715
6th Prize Rs.50/-
0064 1925 3009 4800 6993 8932
0373 1981 3226 4911 7042 8991
0493 1998 3260 5114 7160 9104
0995 2301 3408 5409 7220 9108
1019 2317 3527 5428 7453 9124
1053 2350 3582 5454 7547 9163
1189 2416 4031 5610 7748 9174
1340 2508 4048 5618 7932 9306
1550 2510 4068 5645 8138 9395
1581 2525 4174 5665 8145 9494
1634 2735 4188 5696 8315 9720
1676 2745 4200 6095 8336 9725
1761 2779 4216 6116 8383 9758
1786 2808 4218 6388 8436 9803
1880 2816 4300 6536 8727 9937
1894 2929 4520 6609 8782
1911 2952 4646 6916 8825

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 119316
2nd Prize Rs.7000/- 98536
3rd Prize Rs.3500/-
05925 13682 44669 52582 54878
57960 59465 65700 95057 99453
4th Prize Rs.200/-
1105 1901 2310 4380 5923
6513 7424 9141 9639 9644
5th Prize Rs.100/-
3632 3661 3688 5947 5980
7007 7210 8655 9470 9797
6th Prize Rs.50/-
0127 1836 2999 4560 7118 8571
0149 1898 3231 4618 7183 8606
0152 1917 3353 4902 7195 8618
0351 1960 3367 5024 7306 8828
0405 2002 3405 5203 7320 8967
0420 2055 3643 5327 7331 8969
0442 2077 3654 5396 7338 8971
0520 2160 3706 5400 7358 9222
0673 2182 3801 5419 7362 9238
0965 2189 3808 5649 7451 9527
1046 2212 4035 5813 7460 9543
1078 2222 4074 5865 7556 9552
1083 2226 4190 6055 7908 9715
1430 2359 4226 6190 8112 9811
1459 2371 4339 6241 8426 9888
1521 2588 4388 6755 8512
1809 2731 4548 7019 8537

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 452927
2nd Prize Rs.7000/- 38324
3rd Prize Rs.3500/-
14033 17761 18110 21826 31129
41344 59724 70513 85818 89234
4th Prize Rs.200/-
1688 2452 2805 4843 7004
7109 7602 8140 8257 9016
5th Prize Rs.100/-
0326 1279 2836 3669 5707
6044 6641 7003 8317 8429
6th Prize Rs.50/-
0207 1564 4232 5836 7395 8824
0310 1567 4268 5873 7507 9304
0447 1610 4329 5877 7649 9318
0716 1620 4478 5938 7679 9367
0744 1918 4511 6086 7970 9450
0801 2012 4548 6252 8008 9561
0836 2058 4698 6270 8026 9566
1178 2071 4805 6436 8036 9587
1206 2212 4837 6748 8160 9756
1259 2493 5061 6877 8256 9774
1283 2950 5322 6903 8274 9817
1313 2969 5420 7024 8340 9837
1361 3385 5459 7045 8368 9880
1428 3522 5644 7187 8391 9905
1442 3675 5693 7204 8597 9966
1501 4066 5696 7231 8664
1532 4167 5755 7265 8817

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 454391
2nd Prize Rs.7000/- 75482
3rd Prize Rs.3500/-
09323 13919 14733 26270 34757
36280 57281 58236 67739 97400
4th Prize Rs.200/-
0434 1069 1088 1476 2391
5091 6165 7724 7925 8676
5th Prize Rs.100/-
0387 1436 3055 4550 5510
5515 6987 7001 7772 8278
6th Prize Rs.50/-
0113 1428 3509 4717 6770 7797
0149 1432 3563 4750 6787 7964
0269 1930 3571 4784 6807 8348
0276 1944 3591 4798 6818 8444
0313 2050 3749 5278 6828 8504
0481 2125 3896 5324 7020 8580
0492 2373 3966 5430 7026 8589
0535 2388 4028 5554 7083 8679
0575 2554 4071 5577 7092 8769
0625 2606 4165 5698 7133 8846
0664 2612 4316 5746 7148 8872
0955 2680 4390 5863 7387 8976
1018 2688 4469 6163 7415 9340
1028 2861 4533 6218 7504 9501
1137 2907 4640 6364 7746 9733
1214 3045 4655 6694 7778
1356 3124 4667 6710 7779

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 763443
2nd Prize Rs.7000/- 15360
3rd Prize Rs.3500/-
07980 07989 21638 23479 35159
72216 75949 89687 93373 99216
4th Prize Rs.200/-
1093 2047 2179 2354 5641
6119 8097 9438 9443 9756
5th Prize Rs.100/-
0437 1787 3349 3996 4318
5435 5655 6787 7755 8205
6th Prize Rs.50/-
0192 1730 3121 5449 7537 9094
0337 1755 3215 5451 7550 9097
0585 1764 3290 5502 7590 9182
0632 2092 3394 5589 7794 9287
0646 2106 3396 5857 7893 9291
0762 2381 3655 5894 7912 9303
0852 2439 3777 6019 7991 9318
0870 2497 3847 6158 8007 9335
0909 2546 3865 6397 8034 9489
0926 2554 3872 6851 8042 9549
1107 2688 4226 6905 8158 9629
1137 2848 4441 6943 8193 9696
1252 2867 4739 6964 8323 9710
1254 2888 4873 7050 8553 9754
1295 2926 5053 7205 8636 9774
1393 3046 5102 7243 9053
1419 3089 5291 7268 9056

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 275828
2nd Prize Rs.7000/- 66261
3rd Prize Rs.3500/-
04437 19730 32615 55841 55861
64413 71686 72310 86393 91233
4th Prize Rs.200/-
0062 0397 1309 3454 3697
5473 5986 6783 8639 9515
5th Prize Rs.100/-
0836 1552 1836 2936 7432
7463 8025 8098 8208 9482
6th Prize Rs.50/-
0112 1449 2869 4482 6187 8456
0134 1509 2977 4663 6374 8653
0136 1532 3049 4698 6505 8684
0177 1567 3228 4751 7002 8857
0179 1586 3229 4861 7068 9004
0404 1682 3415 5016 7097 9014
0417 1707 3421 5060 7335 9020
0421 1708 3476 5062 7351 9241
0558 1861 3552 5137 7431 9288
0583 2024 3661 5193 7577 9365
0801 2087 3694 5353 7658 9420
0850 2105 3729 5713 7808 9443
0905 2106 3895 5779 7834 9703
1034 2209 4083 5859 8078 9801
1139 2405 4231 5862 8092 9871
1210 2706 4241 6065 8107
1304 2713 4443 6156 8232

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 882814
2nd Prize Rs.7000/- 72734
3rd Prize Rs.3500/-
14256 15119 16131 17515 26633
44439 48858 91742 93315 99590
4th Prize Rs.200/-
0750 2166 2721 4513 5141
6174 6776 7282 8755 9250
5th Prize Rs.100/-
1287 1464 3948 4457 4481
4612 5505 6692 6729 7850
6th Prize Rs.50/-
0136 1632 2718 4955 6481 8707
0416 1683 2757 5085 6522 8749
0571 1713 2849 5155 7000 8902
0783 1741 2974 5226 7081 8960
0786 1956 3072 5249 7413 9063
0839 2039 3142 5352 7497 9066
0869 2099 3517 5420 7628 9277
1048 2112 3550 5747 7644 9355
1066 2164 3911 5943 7730 9367
1117 2194 3913 5992 7973 9411
1195 2280 3915 6132 8058 9416
1262 2332 3924 6133 8060 9479
1313 2498 4271 6139 8178 9524
1353 2588 4509 6239 8349 9614
1503 2611 4576 6333 8464 9722
1528 2685 4778 6357 8687
1605 2692 4798 6475 8704

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/07/2024
M.R.P. ₹.2/-

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 574591
2nd Prize Rs.7000/- 39896
3rd Prize Rs.3500/-
17923 28542 41582 52584 63131
63492 63942 85693 96301 96946
4th Prize Rs.200/-
0036 0044 0182 1367 2276
4219 5630 6682 8730 9198
5th Prize Rs.100/-
0519 0882 4050 6152 6622
7619 8228 8452 9182 9702
6th Prize Rs.50/-
0179 2235 3794 5113 6929 9070
0230 2318 3813 5150 7197 9112
0285 2321 3877 5152 7508 9148
0471 2365 3884 5661 7527 9150
0547 2458 3892 5721 7534 9304
0566 2649 3939 5828 7615 9332
0699 2676 3948 5925 7623 9448
0731 2747 4083 6017 7676 9482
0811 2830 4273 6252 7711 9523
0873 3371 4288 6340 7912 9550
1114 3385 4589 6361 8386 9555
1324 3419 4601 6404 8558 9637
1366 3424 4660 6494 8619 9653
1524 3655 4722 6519 8655 9838
1683 3686 4823 6673 8885 9942
1889 3732 5000 6695 8988
2138 3737 5089 6887 9048

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 527753
2nd Prize Rs.7000/- 84177
3rd Prize Rs.3500/-
16552 27483 38897 49700 51816
62742 73117 73432 84863 95284
4th Prize Rs.200/-
0323 2439 2612 3562 5784
6851 7154 8149 8213 8672
5th Prize Rs.100/-
0616 0757 0898 1061 1267
3948 4265 7286 7766 9696
6th Prize Rs.50/-
0086 1480 3046 4657 5971 7613
0089 1511 3155 4704 6071 7772
0305 1580 3231 4747 6132 8102
0307 1638 3322 4799 6388 8164
0478 1672 3342 4842 6534 8390
0520 1756 3367 4873 6763 8401
0707 1766 3559 4876 6774 8690
0709 1809 3652 5074 6807 8815
0713 2056 3951 5154 7000 9014
0725 2067 4058 5240 7003 9076
0847 2135 4183 5322 7032 9328
0873 2567 4237 5362 7110 9335
0900 2577 4303 5461 7288 9646
0917 2581 4373 5767 7348 9663
1140 2764 4435 5790 7372 9711
1265 2768 4551 5839 7426
1465 2865 4591 5892 7493

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:22/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 998560
2nd Prize Rs.1000000/- 324542
3rd Prize Rs.7000/- 96230
4th Prize Rs.3500/-
08835 18413 20189 33629 43297
46353 47368 59123 78998 81724
5th Prize Rs.200/-
0002 0320 0441 0718 2003
3761 3847 4123 7266 8479
6th Prize Rs.100/-
0134 2373 3340 4476 6238
7848 8030 9144 9167 9614
7th Prize Rs.50/-
017 153 246 367 481
583 624 708 854 967
8st Prize Rs.100000/- 998560
9st Prize Rs. 50000/- 98560
10st Prize Rs. 30000/- 8560
11st Prize Rs. 1000/- 560
12st Prize Rs. 100/- 60
13st Prize Rs. 10/- 0


FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 668257
2nd Prize Rs.1000000/- 923745
3rd Prize Rs.7000/- 45520
4th Prize Rs.3500/-
16073 22338 24729 46635 58490
88126 88376 90703 92446 97981
5th Prize Rs.200/-
0181 2980 3570 7799 7987
8832 8873 9316 9431 9907
6th Prize Rs.100/-
3557 4196 4851 6577 7028
7773 7901 8395 9275 9416
7th Prize Rs.50/-
035 160 276 314 434
563 664 725 850 918
8st Prize Rs.100000/- 668257
9st Prize Rs. 50000/- 68257
10st Prize Rs. 30000/- 8257
11st Prize Rs. 1000/- 257
12st Prize Rs. 100/- 57
13st Prize Rs. 10/- 7


## అసెంబ్లీలో ఆసక్తికర పరిణామం

# జగన్‌ను 'పలుకరించిన' రఘురామ కృష్ణరాజు



**విజయవాడ, జులై22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సమావేశాలు ప్రారంభమైన వెంటనే ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ రేపటికి వాయిదా పడింది. ఇదిలా ఉంటే ఎపి అసెంబ్లీకి ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు మాజీ సిఎం జగన్ వద్దకు వెళ్లి పలకరించారు. హాయ్ జగన్ అంటూ జగన్ కూర్చున్న సీటు వద్దకు వెళ్లి పలకరించారు. ఈ సమావేశాలు జరిగినన్ని రోజు అసెంబ్లీకి రావాలని జగన్‌ను కోరారు. ఈ క్రమంలోనే హాజరవుతానని జగన్ బదులిచ్చారు. కొన్ని నిమిషాల పాటు ఆసక్తికర చర్చ జరిగింది. అనంతరం జగన్‌తో జరిగిన సంభాషణ వివరాలను ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు మీడియాతో పంచుకున్నారు.
అసెంబ్లీ హాల్‌లో జగన్ తన భుజంపై 2 సార్లు చేయి వేసి మాట్లాడారని చెప్పారు. కనిపించిన వెంటనే హాయ్ అని జగన్ పలకరించారని పేర్కొన్నారు. రోజూ అసెంబ్లీకి రావాలని తాను జగన్‌ను కోరానని రెగ్యులర్‌గా వస్తాను మీరే చూస్తారుగా అని జగన్ చెప్పారని రఘురామ కృష్ణంరాజు వెల్లడించారు. తనకు జగన్ ప్రక్కనే సీట్ వేయించాలని పయ్యావుల కేశవ్‌ను కోరినట్లు రఘురామ కృష్ణ రాజు తెలిపారు. తప్పని సరిగా అంటూ లాబీల్లో నవ్వుకుంటూ శాసనసభ వ్యవహారాల మంత్రి కేశవ్ వెళ్లారు.



## జనసేన డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా

# నాదెండ్ల మనోహార్

**అమరావతి, జులై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర శాసనసభలో జనసేన పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు శాసన సభాపతికి ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమాచారం అందించారు. పార్టీ చీఫ్‌విప్‌గా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, కోశాధికారిగా భీమవరం ఎమ్మెల్యే పులవర్తి రామాంజనేయులు, కార్యదర్శులుగా విశాఖ సౌత్ ఎమ్మెల్యే చెన్నుబోయిన వంశీకృష్ణయాదవ్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ నియమితులయ్యారు.

# 'ఎటిఎల్‌వి' ప్రయోగం విజయవంతం

>> ప్రయోగం గురించి ఎటువంటి ప్రచారం చేయలేదు. కనీసం ఫొటోలు కూడా విడుదల చేయలేదు. రాకెట్ ప్రయోగాన్ని పర్యవేక్షించడానికి షార్‌కు వచ్చి మూడురోజులైన ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆగస్టు 23న నేషనల్ సైన్స్‌డే గురించి ఒక వీడియో విడుదల చేశారు. శాస్త్రవేత్తలతో కలిసి ఆయన మాట్లాడుతూ చారిత్రాత్మకమైన గత ఏడాది ఆగస్టు 23ను ప్రధాని మోడీ జాతీయ సైన్సు దినోత్సవంగా ప్రకటించారని ఈ సందర్భంగా సోమవారం నుంచి వివిధ రాష్ట్రాలలో ప్రత్యేక కార్యక్రమాలు జరుపుతున్నట్లు తెలిపారు.

# హఠాత్తుగా మంటలు

>> శ్రీధర్, ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడులు ఉదయాన్నే సబ్‌కలెక్టర్ కార్యాలయంకు చేరుకొని జరిగిన ప్రమాద సంఘటనను ప్రభుత్వ ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఆదివారం సెలువురోజు అయినప్పటికి సబ్‌కలెక్టరేట్‌లో గౌతంతేజ్ అనే ఉద్యోగి రాత్రి 11గంటల వరకు కార్యాలయంలో ఉండడం వల్ల ప్రమాదం పట్ల పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని అధికారులు తెలిపారు. రాత్రి 11.30గంటలకు అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో సోమవారం తెల్లవారు జామున 2.30గంటలవరకు అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది ఆర్పారు. ఈ ప్రమాదంలో తంబళ్ల పల్లె, మదనపల్లె, పీలేరు, పుంగనూరు నియోజక వర్గాలకు చెందిన కీలకమైన రెవెన్యూ రికార్డులు, డాక్యుమెంట్లు కాలి బూడిద అయ్యాయి. ఇక్కడ ఎన్నికల అధికారిగా పనిచేసిన ఆర్డీఓ హరిప్రసాద్ బదిలీ కావడం, మదనపల్లెకు నూతన సబ్‌కలెక్టర్‌గా మేఘ స్వరూప్ నియామకంఅయ్యారు. ఈనేపథ్యంలోనే ఈ అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. గతంలో జరిగిన రెవెన్యూ అవకతవకలకు సంబంధించి ఎక్కడ బయట పడుతాయోనని కిందిస్థాయి ఉద్యోగులే అగ్ని ప్రమాదానికి కారకులై, విద్యుత్ సర్క్యూట్ పేరుతో ప్రచారం నిర్వహించారని ఆరోపణలు వినవడుతున్నాయి. పరిశీలన కార్యక్రమంలో జిల్లాఏఎస్‌పి రాజ్‌కమల్, డిఆర్‌ఓ సత్యనారాయణ రావు, ఆర్డీఓలు హరిప్రసాద్, రంగస్వామి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**అగ్నిప్రమాదంపై అనుమనాలు ఉన్నాయి : డిజిపి**

మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు ఉన్నాయని డిజిపి ద్వారక తిరుమలరావు తెలిపారు. సోమవారం ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ ప్రమాదం విద్యుత్ సర్క్యూట్‌తో జరిగినది కాదని మరో ప్రమాదంతో ఈ ఘటన చోటు చేసుకొందన్నారు. ఈ ప్రమాదంపై ట్రాన్స్‌కో సిఎండి సంతోషరావు, సిఐడి ఛీఫ్ రవిశంకర్‌లతో కలిసి సుమారు 3గంటల సేపు దర్యాప్తు చేశామన్నారు. ప్రమాదం ఘటనా స్థలంలో అగ్నిపుల్లలు, వివిధ రకాల వస్తువులు పడిఉండడం గుర్తించామన్నారు. సబ్‌కలెక్టరేట్‌లో 22-ఏకు సంబంధించి కీలకమైన రికార్డులు, డాక్యుమెంట్లు ఉన్న ప్రాంతంలోనే ప్రమాదం చోటు చేసుకొందన్నారు. ఈ అగ్నిప్రమాదంతో 25రకాల ఫైల్స్ దగ్ధమయ్యాయన్నారు. ఈ ప్రమాదానికి సంబంధించి ఆర్డీఓ కలెక్టర్‌కు, ఎస్‌పిలకు సమాచారం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ప్రమాదం పట్ల పలు అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ ప్రమాదం సంబవించి కీలకమైన సమాచారం కోసం ఏఎస్‌పి ఆధ్వర్యంలో పది బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. త్వరలోనే ఈ అగ్నిప్రమాద నింధితులను పట్టుకొని నిగ్గు తేల్చుతామన్నారు. డాగ్ స్క్వాడ్ ద్వారాకూడా పరిశీలించడం జరిగిందన్నారు. డిజిపి వెంట కలెక్టర్ శ్రీధర్, ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు, డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

**అగ్నిప్రమాదం వెనుక వైఎస్సార్సీ హస్తం : టిడిపి నాయకులు**

సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన అగ్ని ప్రమాదం వెనుక మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హస్తం ఉందని టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, టిడిపి తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, తంబళ్ళపల్లె జయచంద్రారెడ్డిలు ఆరోపించారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయం వద్ద వారు మీడియాతో మాట్లాడుతూ కీలకమైన రెవెన్యూ రికార్డులు దగ్ధం కావడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. వైఎస్సార్సీ నాయకుల భూ దందాలు బయటకు వస్తాయనే ఈ ఘటనకు పాల్పడ్డారన్నారు. ముఖ్యమంత్రి స్పందించడంతో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు డిజిపి వెల్లడిస్తారని తెలిపారు. ప్రమాదానికి కారకులైన ఉద్యోగులపైన, వైఎస్సార్సీ నాయకులపైన కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిజిపికి వారు వినతిపత్రం అందజేశారు.

## వారం - వర్జ్యం

తేది : 23-07-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
విదియ ఉ.10.24
ధనిష్ఠ రా.8.17
వర్జ్యం రా.2.52-4.20
దు.ఉ.8.28-9.20, 2) రా.12.04-12.56
శుభసమయం : ఉ.6.30-7.15
సా.5.15-6.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగాలలో స్థానమార్పులు. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటుపోటులను అధిగమిస్తారు.

**వృషభం :** సంఘంలో గౌరవం పొందుతారు. సంతానంనాకు నూతన ప్రయత్నాలు అనుకులం.

**మిథునం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** బంధువులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలగుతాయి. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

**కన్య :** సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం పొందుతారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఏర్పడిన అవరోధాలు తొలుగుతాయి.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. మిత్రుల నుండి కీలక సమాచారం అందు కొంటారు.

**కుంభం:** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ప్రశాంతత పొందుతారు.

**మీనం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. గృహ నిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## జనసేన నేతలకు, వీరమహిళలకు,జనసైనికులకు వందనాలు: నాగబాబు

**అమరావతి, జులై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** కార్యకర్తలకు భద్రత, భరోసా కల్పించే క్రియాశీలక సభ్యత్వం జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ మనసులోంచి పుట్టిన గొప్ప ఆలోచన అని పార్టీప్రధాన కార్యదర్శి కె.నాగబాబు పేర్కొన్నారు. ఇటీవల వేర్వేరు ప్రమాదాల్లో మృతిచెందిన 81 మంది క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు రూ.4.05 కోట్ల బీమా చెక్కులను పార్టీ కేంద్ర కార్యాలయంలో పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు. ఎందరో కుమారులను కోల్పోయిన తల్లిదండ్రులు, భర్తను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను తన చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఇస్తూ వారిని ఓదార్చినపుడు నా కళ్లు చమర్చాయని అన్నారు. బాధిత కుటుంబాలకు వారు కోల్పోయిన మనిషిని వెనక్కి తీసుకురాలేం కానీ, వారి బాధలను ఒక కుటుంబ సభ్యునిగా నేను ఉన్నాను అని ధైర్యాన్ని ఇచ్చేది ఈ జనసేన క్రియాశీలక సభ్యత్వం అని అన్నారు. ఒక కుటుంబాన్ని జనసేన పారీనతో మమేకం చేసే ఈ కార్యక్రమాన్ని నాయకులు, వీరమహిళలు, జనసైనికులు అందరూ పవిత్ర కార్యక్రమంగా భావించి నిర్ణయించిన గడువు వరకు నిబద్ధతతో సభ్యత్వాలన చేయించాలని కోరుతున్నానని విజ్ఞప్తి చేశారు. బాధల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకునే ప్రక్రియలో అందరూ పార్టీ అధ్యక్షుడు పవన్‌తో తోడు నడవాలని ఆశిస్తున్నానని నాగబాబు పేర్కొన్నారు.

# ఆడికృత్తిక మహోత్సవాల్ని ఘనంగా నిర్వహించాలి!

## 24 నుంచి శ్రీకారం, ఏర్పాట్లలో అధికారులు

**శ్రీకాళహస్తి,జులై 22 ప్రభాతవార్త** ఈ నెల 18 నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి నెల ఓ ఉత్సవం నిర్వహిస్తున్నారు. ఈ నెప ధ్యంలో ఈ నెల 24 నుంచి ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు ఏర్పాట్లలో తల మునకలై ఉన్నారు. ఆలయంలోని చెంగల్వ రాయస్వామి ఆలయంలో అంకుర్పారణతో ప్రారంభం అయ్యే ఉత్సవాలు కుమార స్వామితిప్పపై భక్తుల బాగస్వామ్యంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం ఆనవాయితి.



కుమారస్వామి కొండ ఫోటో ఇన్‌సెట్ ఇఓ మూర్తి

**సంప్రదాయాలకు ప్రతీక ఉత్సవాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలు మన సంప్రదాయాలు,సంస్కృతికి నిదర్శనాలని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్‌వియస్‌ఎన్ మూర్తి అన్నారు. సోమవారం బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ నెల నెలా ఓ ఉత్సవంతో నిత్యకళ్యాణం పచ్చతోరణం అన్నట్లు పట్టణం కళ కళ లాడుతుందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఆలయం హృదయమని దీనిపై ప్రతి ఒక్కరి కన్ను ఉంటుందన్నారు.ఇక్కడి పాలన పారదర్శకంగా సాగాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తున్నట్లు ఇఓ వివరించారు. ఒక్క మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో దర్శనం తప్ప మిగిలిన అన్ని ఉత్సవాలు కూడా జనంతో సంబంధం ఉన్నవే అన్నారు ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరిపిన అధికారులు, సిబ్బంది అదే స్ఫూర్తితో బుధవారం నుంచి ప్రారంభమయ్యే ఆడికృత్తిక మహోత్సవాల్ని ఇంకా బాగా జరపాలని ఇఓ తన సిబ్బందికి ఆదేశించారు.

**ఉత్సవాలతో సందడి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి, జులై నెలలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు, అలాగే ఆలయంలోనూ, విజ్ఞాన గిరిపై వెలసిన, చెంగల్వరాయ స్వామి, కుమారస్వామి మహోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. చెంగల్వరాయస్వామి ఉత్సవాలు ఆలయంలో నిర్వహించగా ఆడికృత్తిక నాలుగురోజులు భారీ ఎత్తున విజ్ఞాన గిరిపై ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. కాబట్టి ఇక్కడ వచ్చే భక్తులకు సకల సదుపాయాలు కల్పించాలని సోమవారం ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి ఇంజనీరింగ్ అధికారులు, తన సిబ్బందికి సూచించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం తండోపతండాలుగా వస్తారన్నారు. పట్టణంలోనూ పరిసర గ్రామాల్లో సుమారు 15వేల మందికి పైగా తమిళ సోదరులున్నారన్నారు. గతంలో శ్రీకాళహస్తికి చెందిన భక్తులు ఆడికృత్తికకు తిరుత్తణి వెళ్ళే వారని సిబ్బంది తెలిపారన్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే నిర్వహిస్తున్నట్లు వివరించారు. ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఉత్సవాలు ఎలాంటి విమర్శలు,ఆరోపణలు లేకుండా పక్కా ప్రణాళికతో నిర్వహించారు.ఇందుకు దేవస్థానం పోలీసు, మున్సిపల్,అగ్నిమాపక, విద్యుత్ అధికారులు సిబ్బందిని అభినందించారు. ఈ నెల 24 నుంచి ఆలయంలోనూ, 28 నుంచి విజ్ఞానగిరిపై జరిగే మహోత్సవాలను కూడా అంతే ప్రణాళికతో పోలీసుల సహకారంతో విజయవంతం చేస్తామన్నారు. తాను శివయ్య ఆశీర్వాదంతో ఇక్కడ బాధ్యతలు చేపట్టిన తరువాత వచ్చిన మొదటి ఉత్సవాలు ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల్ని ప్రజల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించటంతో మంచి పేరు వచ్చిందన్నారు.

అలాగే ఆడికృత్తిక మహోత్సవాల్ని కూడా గతంలో నిర్వహించని రీతిలో నిర్వహించాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచించారని ఈ మేరకు అధికారులకు ఏర్పాట్ల గురించి వివరించామన్నారు.

ఈ నెల 28న భరణి, 29న ఆడికృత్తిక, 30న రథోత్సవం, 31న కళ్యాణోత్సవం, ఆగస్టు 1న పార్వేట ఉత్సవం, 2న ధ్వజ అవరోహణం, 3న పల్లకీసేవ కార్యక్రమాలు నిర్వహించబడుతాయని వివరించారు.

# తిరుమల సమాచారం

## మొదలైన జీయర్ల చాతుర్మాస్య దీక్ష సంకల్పం



**తిరుమల, జులై 22ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవ సంప్రదాయకర్త రామానుజాచార్యుల పారం పర్యంలో చాతుర్మాసదీక్ష విశేషమైందని టిటిడి పెద్దజీయంగారు తెలిపారు. ఆషాడ శుద్ద ఏకాదశిన శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్ళి తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశిన మేల్కొంటారు. ఈ నాలుగునెలల కాలాన్ని చాతుర్మాస్యం అంటారన్నారు. చాతుర్మాస్య దీక్షలో భాగంగా తిరుమలలోని పెద్దజీయర్ స్వామి మఠంలో కలశస్థాపన, కలశపూజ, విశ్వక్సేనారాదన, మేధినపూజ, మృత్సం గ్రహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. తరువాత పుట్టమన్ను సేకరించి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చాతుర్మాస సంకల్పం స్వీకరించారు. అక్కడ నుండి పెద్దజీయర్‌స్వామి మఠం వద్దనుండి చిన్న జీయంగారు, శిష్య బృందంతో కలసి మంగళ వాయిద్యాల నడుమ బయలుదేరి తొలుత వరాహస్వామిని, అక్కడ నుండి దేవదేవుని ఆల యంలోనికి చేరుకున్నారు. ఆలయ మహ ద్వారం వద్ద టిటిడి ఇఒ జె.శ్యామలరావు, .జెఇఒ వీరబ్రహ్మం అర్చకులు సంప్రదాయంగా స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనానంతరం పెద్దజీయర్‌కు మేల్‌ఛాట్‌వస్త్రాన్ని, చిన్న జీయర్‌కు నూలువస్త్రాన్ని బహుకరించారు. అలాగే టిటిడి ఇఒ,జెఇఒలను జీయంగార్లు శాలువతో సన్మానించారు. శ్రావణ, భాద్రపద, ఆశ్వయుజ ,కార్తీక పవిత్ర మాసాలలో ఆచార్య పురుషులు స్నాన,జప,హోమ, వ్రత దానాదులను నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, జీయంగార్లుపాల్గొన్నారు.

## శ్రీవారి సన్నిధిలో సుజయానిధితీర్ధస్వామి



**తిరుమల,జులై 22ప్రభాతవార్తప్రతినిధి:** చాతుర్మాసదీక్షలో భాగంగా సోమవారం ఉదయం ఆలయం వద్దకు ములబాగల్ శ్రీపాద రాజమఠం పీఠాధిపతి సుజయానిధితీర్ధస్వామి శిష్యులతో కలసి చేరుకున్నారు. టిటిడి ఇఒ జె.శ్యామలరావు,జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వాగతం పలికారు. విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్ధప్రసాదాలు అందజేశారు.

## ప్రజలందరికీ మంచి జరగాలని వేడుకున్నా

### - హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ శివ్‌ప్రతాప్‌శుక్ల



**తిరుమల,జులై 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని వేడున్నానని హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ శివ్‌ప్రతాప్‌శుక్ల తెలిపారు. స్వామివారి దయతో మా రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్ధించినట్లు చెప్పారు. సోమవారం ఉదయం ఆ రాష్ట్ర గవర్నర్ శుక్ల కుటుంబంతో కలసి తిరుమలేశుని ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి అధికారులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు ,శ్రీవారి చిత్రపటం అందజేశారు.

# కేంద్ర బడ్జెట్‌పై వేతన జీవుల ఆశలు

**- కొవిడ్‌లో స్తంభింపచేసిన కరవు భత్యం బకాయిలను చెల్లించలేదు.. - నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్ని పునరుద్ధరించాలి - 8వ వేతన సంఘం ఏర్పాటుపై ప్రకటన చేస్తారనే ఆశలతో ఎదురుచూపు**



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ (ఫైల్‌ఫోటో)

**గుంతకల్లు రైల్వే, జులై 22 ప్రభాతవార్త** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ నేడు ప్రవేశ పెట్టనున్న 2024-25 ఆర్థిక సంవత్సరపు పూర్తి స్థాయి బడ్జెట్‌పై వేతన జీవులు, ప్రజలు గంపెడు ఆశలతో ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి, పెన్షనర్లకు కోవిడ్-19 మహమ్మారిలో 2020 జనవరి నుంచి 2021 జూన్ వరకు స్తంభింపచేసిన మూడు విడుతల కరువు భత్యం బకాయిలను కేంద్రం ఇంత వరకు చెల్లించలేదు. ప్రస్తుతం మిత్ర పక్షాల సహకారంతో అధికారంలో ఏర్పాటు చేసిన ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, పె న్షనర్లకు స్తంభింపచేసిన ఏడాదిన్నర కరువు భత్యం బకాయిలను చెల్లించే విషయమై ప్రకటన కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. నూతన పెన్సన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దరించే విషయంలో ఎనిమిదవ కేంద్ర వేతన సంఘాన్ని ఏర్పాటు చేయడంతోపాటు, ఆదాయపు పన్ను పరిమితిని సీలింగ్ సైతం ఐదు లక్షల రూపాయలకు పెంచుతారనే ఆశలతో ఎదురు చూస్తున్నారు. అలాగే కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో రద్దు చేసిన విజయవాడ-బెంగుళూరు కంటోన్మెంట్-విజయవాడ, రాయచూరు-కాకినాడ-రాయచూరు, కాచిగూడ-గుంతకల్లు-కాచిగూడ, గుంతకల్లు-కర్నూలు-గుంతకల్లు రైలు సర్వీసులను, పునరుద్దరించాలని కోరుతూ దక్షిణ మధ్య రైల్వే ఇప్పిటికే రైల్వే బోర్డుకు ప్రతిపాదనలు పంపింది. విజయవాడ-హుబ్బీ-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 17225/26 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను నర్సాపూర్ వరకు పొడిగించినందున, రాష్ట్ర రాజధాని అమరావతికి తమతమ అవసరాలకై రాకపోకలు సాగించేందుకు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని గుంతకల్లు-నర్సాపూర్‌ల మధ్య అదనంగా జనరల్, స్లీపర్, 3-ఎసి బోగీలను జతచేసి నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. తద్వారా వినియోగదారులతోపాటు రైల్వే శాఖకు ఆధాయం సమకూరుతుందని జోనల్ అధికారులు తెలిపారు.

# 'జనసేన' ఎమ్మెల్సీ హరిప్రసాద్‌కు అభినందనల వెల్లువ

**-'శాసన మండలి' వరకు భారీ ర్యాలీతో ఘనస్వాగతం పలికిన అభిమానులు**

**అమరావతి, జులై 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర శాసన మండలి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన జనసేన అధ్యక్షుని రాజకీయ కార్యదర్శి పిడుగు హరిప్రసాద్ సోమవారం ఉదయం 'మండలి' సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం పూర్తయిన తర్వాత శాసన మండలి చైర్మన్ మోషెన్‌రాజు హరిప్రసాద్‌తో మండలి చైర్మన్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శాసన మండలి చైర్మన్‌తో పాటు కార్యక్రమంలో పాలొనగన్న జనసేన నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారోతనసవంలో హరిప్రసాద్ కుటుంబ సభ్యులు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివశ్రీనివాస్, పార్టీ నాయకులు చిల్లపల్లి శ్రీనివాస్, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేస్, వై.శ్రీనివాస్, చోడిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా హరిప్రసాద్ ఇంటి వద్ద నుంచి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వరకు, అక్కడి నుంచి శాసన మండలి వరకు భారీ కార్ల ర్యాలీ నిర్వహించారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. దారిపొడవునా పార్టీ శ్రేణుల పూలవర్షం కురిపించారు. ఉదయం 8.30 గంటలకు ఇంటివద్ద నుంచి బయలుదేరిన హరిప్రసాద్ పార్టీ కార్యాలయం వద్ద ఆగి పార్టీ జెండాకు నమస్కరించారు. అనంతరం శాసన మండలికి బయలుదేరివెళ్లారు.ఈసందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు హరిప్రసాద్‌కు అభినందనలు తెలిపారు. పార్టీ నేతలు వేగుళ్ల లీలాకృష్ణ, బండి రామకృష్ణథ, మేడిశెట్టి సూర్యకిరణ్, అతికారి క్రిష్ణ, దాసరి సత్య నారాయణ, తాడశెట్టి నరేష్, బర్మాఫణిబాబు, గరికిపాటి శివశంకర్, బొలియాశెట్టి శ్రీకాంత్, నల్లగోపుల చలపతి, చందు పవన్, రావడ నాగు తదితరులున్నారు.

## మాదకద్రవ్యాలపై ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ 1933

**విజయవాడ, జులై 22, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాలు సరఫరాను నియంత్రించడంలో భాగంగా దీనిపై ఫిర్యాదుల స్వీకరణకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మానస్ పేరిట టోల్‌ఫ్రీ నంబరు, ఈ మెయిల్, వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. మాదకద్రవ్యాల తయారీ, సరఫరా, కొనుగోలు, విక్రయాలు, నిల్వ, స్మగ్లింగ్ తదితర అంశాలపై వీటి ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయొచ్చు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల సాగుపై వివరాలు అందించవచ్చు. బాధితులు కౌన్సెలింగ్, రీహాబిలిటేషన్ కేంద్రాల సమాచారం పొందొచ్చు. ఈ కేంద్రం 24 గంటలూ పనిచేస్తుంది. ఫిర్యాదుదారులు, డ్రగ్స్ బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సాగయ్యే ప్రాంతాలను గుర్తించేందుకు వీలుగా 'మ్యాప్‌డ్రగ్స్' పేరుతో ప్రత్యేక వెబ్‌సైట్, యాప్‌ను కేంద్రం రూపొందించింది.ఫిర్యాదు చేసే మార్గాలు, టోల్‌ఫ్రీ నంబరు:1933 ఉమాంగ్ యాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయొచ్చు.తనిఖీల్లో మాదకద్రవ్యాలను గుర్తించేందుకు రాష్ట్ర పోలీసు విభాగాలకు నార్కొటిక్స్ ప్రైమరీ టెస్టింగ్ కిట్లను తక్కువ ధరకు అందించాలని కేంద్ర హోంశాఖ నిర్ణయించింది. డ్రగ్స్ వాసన పసిగట్టేలా జాగిలాల బృందాలను రాష్ట్రాల ు ఏర్పాటు చేసుకునేందుకు తోడ్పాటు ఇవ్వనుంది. ఇటీవల జరిగిన ఎన్‌సీవోఆర్‌డీ 7వ శిఖరస్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయించింది.

# తెలుగు రాష్ట్రాల్లో షార్ట్ డిస్టెన్స్ రూట్లలో మెమో రైళ్ల నిర్వహణకు రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్

**గుంతకల్లు రైల్వే, జులై 22 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ అధికంగా ఉండే తక్కువ దూరపు మార్గాలలో ప్రత్యేక మెమో రైలు సర్వీసులను నిర్వహించేందుకు రైల్వే బో ర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో యాద్గీర్-గుంతకల్లు-యాద్గీర్‌ల మధ్య తిరుపతి-ధర్మవరం-తిరుపతి(పాకాల మీదుగా), తిరుపతి-గుంతకల్లు-తిరుపతి (కడప మీదుగా) మెమో రైలు సర్వీసులను నడపాలని ఈ మేరకు నిర్ణయించింది. అలాగే హైదరాబాద్ డివిజన్‌లో నాందేడ్-నిజామాబాద్-నాందేడ్‌ల మధ్య , సికింద్రాబాద్ డివిజన్ పరిధజలో వరంగల్లు-సికింద్రాబాద్-వరంగల్లుల మధ్య, సికింద్రాబాద్-బీదర్-సికింద్రాబాద్‌ల మధ్య, గుంటూరు డివిజన్ పరిధజలో గుంటూరు- ద్రోణాచలం- గుంటూరు సికింద్రాబాద్-గుంటూరు- విశాఖ పట్నం-సికింద్రాబాద్‌ల మధ్య విజయవాడ డివిజన్ పరిధిలో కాకినాడ- విశాఖపట్నం- కాకినాడ, రాజమండ్రి-విశాఖపట్నం-రాజమం డ్రిల మధ్య, వీటితోపాటుగా నాందేడ్ డివిజన్‌లో నాందేడ్-నాగర్ సోల్-నాందేడ్, ముద్ఖేడ్-రోటెగాన్- ముద్ఖేడ్‌ల మధ్య కొత్తగా మెమో రైలు సర్వీసులను నడపాలని రైల్వే శాఖ ఈ మేరకు నిర్ణయంచినట్లు అధికార వర్గాల సమాచారం.

# భువనేశ్వర్‌లో ప్రారంభమైన జాతీయ సైన్స్ దినోత్సవం

**శ్రీహరికోట (తడ), జులై 22 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ కేంద్రప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న జాతీయ సైన్సు దినోత్సవం కార్యక్రమాలు సోమవారం ఘనంగా మొదలయ్యాయి. మొదటి రోజు ఒడిస్సాలోని భువనేశ్వర్‌లో ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజిలో మొదలయ్యాయి. రెండురోజుల పాటు అక్కడ ఈ కార్యక్రమాలు జరుపుతున్నారు. ఇస్రో విజయాలకు సంబంధించిన ఎగ్జిబిషన్లు, మొబైల్ వాహనాల్లో రాకెట్ నమూనాలు, శాస్త్రవేత్తల ప్రసంగాలు, సెమినార్లు నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఆగస్టు 23న చంద్రయాన్-3లోని ల్యాండర్, రోవర్‌లు జాబిల్లిపై వాలిన రోజును గుర్తుంచుకొని ఈ జాతీయ సైన్స్ దినోత్సవం అదేరోజు ప్రతి ఏటా ఉంటుందని ప్రధాని ప్రకటించారు. ఆ మేరకు మొదటి సంవత్సరం విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహించడానికి ఇస్రో ప్రణాళిక సిద్ధం చేసింది.

భువనేశ్వర్‌లో జరిగిన కార్యక్రమంలో షార్‌కు సంబంధించి ఎల్‌ఎస్‌ఎస్‌ఎఫ్ జిఎం జె.దామోదరన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

గుంటూరు, చెన్నై, తిరునల్వేలి, పాండిచ్చేరి, తిరుపతి, శ్రీహరికోటలలో కూడా ఈ కార్యక్రమాలు నిర్ణయించిన తేదీలలో జరుపుతారు. చివరి రోజు న్యూఢిల్లీలో భారీ ఎత్తున సంబరాలు నిర్వహించనున్నారు.

# కౌన్సిల్ చైర్మన్ కార్యాలయంలో నూతన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం



శాసన పరిషత్తు నియమ నిబంధనల పుస్తకాలను నూతన ఎమ్మెల్సీలకు అందచేస్తున్న చైర్మన్

**సచివాలయం,జులై 22,ప్రభాతవార్త :** ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీలుగా ఇటీవల ఎన్నికైన ఇద్దరు అభ్యర్థులు సోమవారం ప్రమాణ సీ ్వకారం చేశారు.సి. రామచంద్రయ్య,పిడుగు హరిప్రసాద్ లతో శాసన పరిషత్తు చైర్మన్ కొయ్యే మోషేనురాజు తన కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారికి అభినందనలు తెలుపుతూ,శాసన పరిషత్తు నియమ నిబంధనల పుస్తకాలను నూతన ఎమ్మెల్సీలకు చైర్మన్‌అందజేశారు.సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర కార్యక్రమం నిర్వహించగా శాసనమండలి సభ్యులు పంచుమర్తి అనురాధా, జాయింట్ సెక్రటరీ ఎం.విజయరాజు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిఐఎస్ నేతృత్వంలో నేషనల్ ఫ్లాగ్‌డే సెలబ్రేషన్స్

**విజయవాడ, జులై 22, ప్రభాత'వార్త' :** నేషనల్ ఫ్లాగ్‌డే ను సోమవారం బిఐఎస్ నేతృత్వంలో దేశవ్యాప్తంగ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఐఎస్ డైరెక్టర్ జనరల్ ప్రమోద్ కుమార్ తివారి మాట్లాడుతూ చారిత్రాత్మక జాతీయ జెండా నిర్దేశిత ప్రమాణాలను పాటించాలనా న్నరు. 1951లో జాతీయ జెండా ఆవిష్కరణ తరువాత ఐఎస్ 1-1968 కోసం ఐకానిక్ ఇండియన్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్ దృష్టి సారించిందన్నారు. మన దేశ గౌరవనీయమైన జాతీయ చిహ్నాం యొక్క సమగ్రత మరియు శ్రేష్ఠతనుకాపాడేందుకు బిఐఎస్ కట్టుబడి వుందన్నారు. ఢిల్లీ క్లాత్‌మిల్స్ చైర్మన్ భరత్‌రామ్ చైర్మన్‌గా, ప్రస్తుతం బిఐఎస్ గా వున్న భారతీయ ప్రమాణాల సంస్థ నేషనల్ ఫ్లాగ్ సెక్షనల్ కమిటీ ఈ ప్రమాణాన్ని చాలా సూక్ష్మంగా రూపొందించిందన్నారు. 15:1-1968 ఖచ్చితత్వం మరియు దృష్ట్యాంతాలతో వివిధ ఫ్లాగ్ భాగాల సాధారణ డిజైన్, నిర్మాణ వివరాలు, కొలతలు, మోటారు కార్లకోసం ఒకటి సహా తొమ్మిది పరిమాణాలను ప్రమాణీకరించిందన్నారు.

# ఎఎన్‌యు నూతన రెక్టార్‌గా ప్రొఫెసర్ రత్న షీలా మణి

**- రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ సింహాచలం - దూరవిద్య డైరెక్టర్‌గా ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు - వర్సిటీలో పలు పాలనా పదవులు భర్తీచేసిన విసి ప్రొఫెసర్ గంగాధరరావు**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జులై 22,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయంలో పాలనపరమైన పదవులను ఇన్‌చార్జీ వైస్ చాన ్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు సోమవారం భర్తీచేశారు.ఈ పదవులకు ఇన్‌చార్జ్ హోదాలో తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఆయా పదవుల్లో వీరు కొనసాగుతారని పేర్కొ న్నారు. వీటిల్లో రెక్టార్‌గా ప్రొఫెసర్ కె.రత్న షీలామణి, రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ జి.సింహా చలం, దూరవిద్య కేంద్రం డైరెక్టర్‌గా ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు,ఐక్యూఎసి కో-ఆరి ్డనేటర్ గా డాక్టర్ కృష్ణసత్య,పీజీ పరీక్షల కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ ఎం.సుబ్బారావు, దూరవిద్య కేంద్రం పరీక్షలకు కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్‌గా డి.రామ చంద్రన్, రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్‌గా డాక్టర్ సుధాకర్,సిడిసి డీన్‌గా ప్రొఫెసర్ వి.రవికుమార్, బాబు జగ్జీవన్‌రామ్ చైర్ కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ రత్నాకర్,యుజిసి కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ ఎం.త్రిమూర్తిరావు, దూరవిద్య కేంద్రం స్టడీ సెంటర్ల కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ లింగరాజు లు నియమితులయ్యారు.పదవులు పొందిన అధికారులు తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రొఫెసర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

**SMFG INDIA CREDIT COMPANY LIMITED**
**(Formerly Fullerton India Credit Company Limited)**
కార్పొరేట్ కార్యాలయం : 10వ అంతస్తు, కార్యాలయం నం. 101, 102 & 103, 2 నార్త్ ఎవెన్యూ, మేకర్ మేక్సిటీ, బంద్రా కుర్లా కాంప్లెక్స్, బంద్రా (E), ముంబై-400051.

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**
**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8(1) క్రింద)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (2002 యొక్క 54) క్రింద దిగువ సంతకందారుడు SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్) దాని నమోదిత కార్యాలయం మేఫ్ టవర్స్, 3వ అంతస్తు, ఓల్డ్ నం. 307, న్యూ నం. 165, PH రోడ్, మదురవోయల్, చెన్నై, తమిళనాడు-600095 మరియు కార్పొరేట్ కార్యాలయం, 10వ అంతస్తు, కార్యాలయం నం. 101, 102 & 103, 2 నార్త్ ఎవెన్యూ, మేకర్ మేక్సిటీ, బంద్రా కుర్లా కాంప్లెక్స్, బంద్రా (E), ముంబై 400051 వద్ద కలిగివున్నదాని అధీకృత అధికారి అయినందున సెక్షన్ 13(12) నిబంధన 3తో చదువబడే సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 08.05.2024న డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. రుణగ్రహీత(లు) : 1. శేఖర్ తంగెళ్ళ. 2. రాజేష్ తంగెళ్ళ. 3. తంగెళ్ళ సుబ్బలక్ష్మి. 4. తంగెళ్ళ శివగంగ. 5. తంగెళ్ళ సూర్యనారాయణ ఋణఖాతా నంబర్ 215220911053509 క్రింద నోటీస్‌లో పేర్కొనబడిన సొమ్ము రూ.29,74,467 (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై నాలుగు వేల నాలుగు వందల మరియు అరవై ఏడు మాత్రమే) సదరు నోటీస్ అందిన తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు. రుణగ్రహీత(లు) బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యొక్క నిబంధనలు 2002 నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉపవిభాగం (4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ క్రింద పేర్కొనబడిన ఆస్తిని ఈ 20వ రోజు జులై 2024 సంవత్సరంలో స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది.
రుణగ్రహీతను ప్రత్యేకంగాను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరిపినా SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్) బకాయి మొత్తం రూ. 29,74,467/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై నాలుగు వేల నాలుగు వందల మరియు అరవై ఏడు మాత్రమే) మరియు ఆపైన వడ్డీతో.
చట్టపు విభాగం 13 యొక్క ఉపవిభాగం (8) యొక్క ఏర్పాటు ప్రకారం రుణగ్రహీత తనఖాపెట్టబడిన ఆస్తి తిరిగి పొందే కాలానికి సంబంధించిన ఏర్పాటును రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

స్థిరాస్తి యొక్క వివరణ : AP, తూర్పు, గొల్లప్రోలు మండలం, తాటిపర్తి గ్రామ పంచాయత్ వద్ద వున్న 0.06 సెంట్లు లేదా 288 చ.గజాలు విస్తీర్ణం S.No.404/1B ఇం.నం.7-24 మొత్తం అదంతా, మరియు సరిహద్దులచే : ఉత్తరం : మెయిన్ రోడ్. దక్షిణం : డ్రైనేజ్. తూర్పు : స్వామినీడి సూరిబాబు మరియు స్వామినీడి ఏసు యొక్క ఇంటి స్థలం. పడమర : మండపాటి నాగలక్ష్మి, రమాదేవి యొక్క ఇంటి స్థలం.

ప్రదేశం : తాటిపర్తి తేదీ : 23-07-2024 సం/- అధీకృత అధికారి,
SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)

पंजाब नैशनल बैंक ...भरोसे का प्रतीक! punjab national bank ...the name you can BANK upon!
ZO: 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, హైదరాబాద్-04, టెలి: 040-24475118, ఇ-మెయిల్: zohydsec@pnb.co.in

**దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన**
తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ జోనల్ ఆఫీస్ వద్ద దాని శాఖలు/కార్యాలయాల వద్ద AMC ద్వారా CCTV సిస్టమ్ యొక్క నిర్వహణ మరియు సరఫరా, స్థాపన, టెస్టింగ్, కమిషనింగ్ (SITC) కొరకు SIs యొక్క జాబితా కొరకు టెండర్.
పంజాబ్ నేషనల్ బ్యాంక్, హైదరాబాద్ జోనల్ ఆఫీస్ క్రింద శాఖలు/కార్యాలయాలలో ప్రస్తుతం వున్న మరియు కొత్త CCTV సిస్టమ్‌లు నెలకొల్పడానికి CCTV సిస్టమ్ యొక్క నిర్వహణ మరియు SITC కు SIs యొక్క జాబితాకొరకు అర్హులైన SIs నుండి సీల్డు దరఖాస్తులు కోరబడుతున్నవి. OEMలు మరియు వాటి CCTV ఉపకరణాలు ఇప్పటికే బ్యాంక్‌చే జాబితా చేర్చు అయినది (అనుబంధం VIIగా జతపరచబడినది) పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంచే ఇప్పటికే అధీకృత విక్రేత (SI) ఒరిజినల్ ఉపకరణాల ఉత్పత్తిదారుని యొక్క ఛానల్ భాగస్వాములు (ఇకనుండి OEMలుగా పిలువబడతారు) M/s. సమృద్ధి ఆటోమేషన్ ప్రైవేటు లిమిటెడ్ (Sparsh) మరియు M/s. ఆదిత్య ఇన్ఫోటెక్ లిమిటెడ్ (CP ప్లస్) వంటి సిస్టమ్స్ ఇంటిగ్రేటర్లు (SIs) ఇప్పటికే జాబితాలో చేర్చబడినారు. అర్హతా ప్రమాణం (అనుబంధం-I) నియమాలు మరియు నిబంధనలు (అనుబంధం-III) జాబితాలో చేర్చబడిన CCTV ఉపకరణ ఏరియాలు, ఎంపానెల్‌మెంట్ డాక్యుమెంట్‌లో పేర్కొనబడినవి.
ఆసక్తిగల SIs వారి దరఖాస్తు నిర్దేశిత ఫారంపై, నిర్దేశించబడిన డాక్యుమెంట్‌లతో సహా డిప్యూటీ జోనల్ మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ ఆఫీస్ హైదరాబాద్, 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ -500004 వారికి 05.08.2024న సా.16.00గం. లేదా ముందు అందేటట్లుగా దాఖలు చేయవచ్చును. మా వెబ్‌సైట్ https://www.pnbindia.in నుండి టెండర్ డాక్యుమెంట్‌లు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
తేదీ: 23.07.2024, ప్రదేశం : హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేని స్థితిలో చంద్రబాబు భయపడుతున్నారు - మాజీ సిఎం జగన్

## రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై 24న ఢిల్లీలో నిరసన చేపడుతున్నాం



విజయవాడ,జూలై 22,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ఒక అసమర్థ ప్రభుత్వం అధికారంలో ఉందని వైకాంగ్రెస్‌పార్టీ అధినేత,మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేని స్థితిలో శ్వేతపత్రాల పేరుతో తప్పించుకోవాలని చూస్తున్నారన్నారు.తద్వారా ప్రజల దృష్టి మరలించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.కేవలం 50 రోజుల్లోనే కూటమి ప్రభుత్వం అన్నింటా వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని చెప్పారు. ఈ అరాచకపాలన పట్ల ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని అన్నారు. అందుకే ప్రభుత్వం వేసే ప్రతి అడుగులోనూ భయం కనబడుతోందని చెప్పారు. ఈ ప్రభుత్వం ఎంతగా భయపడుతోంది అంటే ఈ ఏడాది, అంటే 12 నెలల కాలానికి పూర్తిస్థాయి బడ్జెట్ కూడా ప్రవేశపెట్టలేక పోతోందని ఎద్దేవా చేశారు. దేశంలోనే తొలిసారిగా ఒక రాష్ట్రం ఒక ఏడాదిలో 7 నెలల ఓట్ ఆన్ ఎక్కౌంట్ మీద నడుస్తోంది అంటే ప్రభుత్వానికి ఎంత భయం ఉందన్న విషయం అర్థమవుతుందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలను మోసం చేస్తూ, మభ్య పెడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయలేని స్థితి స్పష్టంగా కనిపిస్తోందని జగన్ చెప్పారు. అందుకే చంద్రబాబు ఎంతగా భయపడుతున్నారంటే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడితే, ఈ హామీలు అమలు చేయలేమన్న గుట్టు బయల పడుతుందన్న "భయం" ఎన్నికల్లో చేసిన మోసపూరిత హామీలు, అమలు చేయని పరిస్థితిలో ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారో అన్న "భయం" అని అన్నారు. అందుకే ప్రజల దృష్టిని మళ్లించేందుకు రాష్ట్రంలో అరాచకాలను ప్రోత్సహించడం ద్వారా భయానక పరిస్థితి తీసుకొస్తున్నారని దుయ్యబట్టారు. హత్యలు, దాడులు, దౌర్జన్యాలు,ఆస్తుల విధ్వంసం వీటన్నింటికి ద్వారా ఎవరై ప్రశ్నించే సాహసం చేయకూడదు అన్న పరిస్థితి సృష్టిస్తున్నారని విమర్శించారు.

# సిఎం సీరియస్

>> య్యారు. అగ్నిప్రమాదంలో అసైన్డ్ భూముల దస్త్రాలు దగ్ధమైనట్లు ప్రాథమిక సమాచారం. ఈ నేపథ్యంలో సీసీ ఫుటేజ్ సహా సమస్త వివరాలు బయటకు తీయాలని చంద్రబాబు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్‌తో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. రాత్రి 11.24 గంటలకు ప్రమాదం జరిగినట్లు ఆయనకు జిల్లా అధికారులు వివరించారు. ఘటనపై జిల్లా అధికారుల సత్వర స్పందన లేకపోవడంపూ సిఎం ఆరా తీశారు.ఆదివారం అర్ధరాత్రి వరకు కార్యాలయంలో గౌతమ్ అనే ఉద్యోగి ఉన్నట్లు గుర్తించారు. ఆ సమయం వరకు ఉద్యోగి ఉండటానికి కారణాలు తెలుసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఘటన జరిగిన సమయంలో విధుల్లో గౌతమ్ ఉన్నాడని అధికారులు వివరించారు. ఘటనాస్థలికి పోలీసు జాగిలాలు వెళ్లాయా, ఏం విచారణ చేశారని సిఎం ప్రశ్నించారు. ఫోరెన్సిక్, ఇతర ఆధారాల సేకరణ విషయంలో జాప్యంపై నిలదీశారు. ఘటన సమయంలో విద్యుత్ సరఫరా పరిస్థితిపైనా విచారణ జరపాలన్నారు. సిసి కెమెరా దృశ్యాలు వెంటనే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా అక్కడ సంచరించిన వ్యక్తుల వివరాలు సేకరించాలన్నారు. నేరాలు చేసి సాక్ష్యాల చెరిపేతలో ఆరితేరినోళ్లు మొన్నటి వరకుఅధికారంలో ఉన్నారని ఈ సందర్భంగా సీఎం వ్యాఖ్యానించారు. గతంలో జరిగిన ఈ తరహా ఘటనలను అధికారులు మరిచిపోకూడదన్నారు. సాక్ష్యాల చెరిపివేత కోణంపై లోతుగా దర్యాప్తు జరపాలని ఆదేశించారు. ఘటనపై సమగ్ర వివరాలు తన ముందుంచాలన్నారు.

# భారత్ జిడిపి

>> మకాలు 2024లో తగ్గాయని అన్నారు. అయితే ఇక రానున్న కాలంలో ఎంతమాత్రం తగ్గవని, క్రమేపీ పెరుగుతాయని ఆర్థికసర్వే‌ప్రస్తావించింది.

**12రెట్లు పెరిగిన రక్షణరంగ ఎగుమతులు**

భారత రక్షణరంగంలో ఎగుమతులు రికార్డుస్థాయికి పెరిగాయని ఆర్థికసర్వేలో ప్రస్తావించారు. 2023-24 సంవత్సరంలో 2.5 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అంతకుముందు ఏడాది రెండు బిలియన్ డాలర్లనుంచి మరో 50కోట్ల డాలర్లు పెరిగాయనిఆర్థిక మంత్రి వివరించారు. మిలిటరీ సామగ్రి, వ్యవస్థలు 12 రెట్లు ఎగుమతులు పెరిగాయని 2017లో కేవలం 20 కోట్లు డాలర్లకు మాత్రమే ఉన్న ఎగుమతులు 12 రెట్లు పెరిగాయన్నారు. 2015నుంచి 2019 వరకూ భారత్ ఎక్కువ ఆయుధ దిగుమతులపైనే ఆధారపడిందని, ఈపరిస్థితిలో మార్పు వచ్చింది. ఇపుడు ఆయుధ ఎగుమతులుచేసే 25 దేశాల జాబితాలో ఒకటిగా చేరింది.

భారత్‌లో రక్షణరంగ ఉత్పత్తి 74,054 కోట్లనుంచి 1,08,684 కోట్లకు పెరిగాయి. అంటే 1.09 లక్షలకోట్లుగా ఉన్నట్లు తేలింది.

# మనకు ప్రజలున్నారు..

>> పనులు చేయలేం అని చెప్పలేం. నిధులతో ఇబ్బందులున్నా పనులు చేయాలి. ముందుగా రోడ్లకు పడిన గుంతలు పూడ్చే కార్యక్రమం చేపడదాం." అని ఆయన పేర్కొన్నారు. ఇసుక ధరల విషయంలో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయన్నాయని పలువురు ఎమ్మెల్యేలు సీఎం చంద్రబాబుకు తెలిపారు.ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేద్దామన్నారు.దీనిపై మరిన్ని సూచనలు ఉంటే చెప్పాలన్నారు.డబ్బుల్లేవని పనులు ఆపలేమన్నారు. ఇబ్బందులన్నా ముందెకెళ్ళాలన్నారు.ముందుగా రోడ్లకు పడిన గుంతలు పూడ్చే కార్యక్రమం చేపడదామని చెప్పారు. టిడిపి, జనసేన, బిజెపిలు సమన్వయంతో పరిచేయాలని సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు.ఈ విషయంలో సిఎం చంద్రబాబు తీసుకునే నిర్ణయానికి జనసేన మంత్రులు,ఎంఎల్‌ఏలు కట్టుబడి ఉంటారన్నారు.మేము కూటమి పక్ష నాయకుని చంద్రబాబు మాటకు కట్టుబడి ఉంటామన్నారు.డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఈ విషయాన్ని గట్టిగా సమర్థించారు,.ఎన్నికల్లో జనం బుద్ధి చెప్పినా జగన్‌కు ఇంకా తత్వం బోధపడినట్లు లేదని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు.కూటమి శాసనసభ పక్షసమావేశంలో ఆయన కీలకంగా మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం చేస్తున్న సమయంలో జగన్ తీరును తీవ్రంగా తప్పుపట్టారు.నెల రోజుల్లోనే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆక్షేపించారు.గ్రూపు తగాదాకు రాజకీయరంగు పులిమి అవాస్తవాలు చెప్తూ కుట్రలకు తెరలేపుతున్నారన్నారు.సభలోకి వచ్చే ముందు పోలీసులతో గొడవ పడ్డారన్నారు.గవర్నర్ ప్రసంగానికి అడ్డుపడమని ఎమ్మెల్యేలను రెచ్చగొట్టడం అతని అహంకార ధోరణికి నిదర్శనమన్నారు.ఎప్పటికి తానే అధికారంలో కొనసాగుతామనే భ్రమ నుంచి ప్రజలు బయటపడేసినా ఇంకా తానే సీఎం అని జగన్ అనుకుంటున్నారేమోనని ఎద్దేవా చేసారు.,రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు ఎటువంటి నిర్ణయం తీసుకున్నా,తాను.,జనసేన పార్టీ నూరు శాతం సహకరిస్తోందన్నారు.కేంద్రం సహకారంతో రాష్ట్రానికి అవసరమైన నిధులు తెచ్చుకుందామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.సీఎం నిర్ణయాలకు లోబడే బిజెపి ఎంఎల్‌ఏలు ఉంటారన్నారు.ప్రతి అంశాన్ని మనం ఉమ్మడిగా చర్చించుకుందామన్నారు.

# బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కొత్త పాలక మండలి ఏర్పాటు చేయాలి

## సిఎం రేవంత్‌కు బ్రాహ్మణ, శ్రీవైష్ణవ సేవాసమితి విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త : తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నూతన పాలక మండ లిని వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర బ్రాహ్మణ శ్రీవైష్ణవ సమితి విజ్ఞప్తి చేసింది. దీంతో పాటు రూ.100 కోట్లు విడుదల చేసి నిరుపేద బ్రాహ్మణులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరిం చాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య, అఖిల భారత బ్రాహ్మణ, అర్చక సేవా సమాఖ్య అధ్యక్షుడు రాహుల్ దేశ్‌పాండే తెలంగాణ సచివాలయంలో సీఎం ఓఎస్డీకి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు స్వయం ఉపాధి పథకం కింద ఎంపికైన అర్హులు నిధులు రాక ఆందోళనలో ఉన్నారనీ, నిధులు విడుదల చేస్తే వ్యాపారంలో స్థిరపడి జీవితాలను కొనసాగిస్తారన్నారు. దేవాలయాలలో ఖాళీగా ఉన్న అర్చక, వేద పండితులు పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. అర్చకులపై మేనేజర్లు, సూపరింటెండెంట్ల వేధింపులు ఆపాలని కోరారు.

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఉద్యోగుల కాలపరిమితిని వెంటనే పొడిగించాలనీ, అలాగే, వారికి రావాల్సిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

# ఎప్ సెట్‌లో సీటు పొందిన వారు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు నేడు తుది గడువు

## ఇంజినీరింగ్‌లో 75,200 మందికి సీట్ల కేటాయింపు

## 89 కాలేజీల్లో 100 శాతం సీట్ల భర్తీ

## మొత్తం కన్వీనర్ సీట్లలో 95.6 శాతం సీట్ల అలాట్‌మెంట్

హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త: తెలంగాణ ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా మొదటి విడత సీట్ల కేటాయింపును ఈ నెల 19న చేపట్టారు. అందులో సీటు పొందిన వారు ఆయా కాలేజీల్లో చేరడం కోసం సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి నేడు(మంగళవారం జులై 23) తుది గడువు. ఇప్పటికే సీటు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో సుమారు 80 శాతం సెల్ఫ్ రిపోర్టింగ్ చేసినట్టు తెలుస్తోంది. మిగిలిన వారు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి ఈ రోజు తుది గడువుగా ఎప్ సెట్ అడ్మిషన్ల అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలో మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 95.6 శాతం సీట్లను మొదటి విడతలోనే కేటాయించారు. రాష్ట్రంలోని 7 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు, 82 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో 78,694 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 75,200 సీట్లను మొదటి విడతలో కేటాయించారు. మరో 3494 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 95.6 శాతం సీట్లను మొదటి విడతలోనే కేటాయించారు. రాష్ట్రంలో 96,238 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. వారిలో 95,735 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 75,200 మందికి సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 18 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా వాటిలో 5854 సీట్లున్నాయి. కోస్గిలో కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో 195 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1368 సీట్లు ఉన్నాయి.. రాష్ట్రంలో 154 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 71,277 సీట్లు ఉన్నాయి. మొత్తంగా రాష్ట్రంలో ఉన్న 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 78,694 కన్వీనర్ కోటా సీట్లకు గానూ.. 75,200 సీట్లను కేటాయించారు. సీటు పొందిన విద్యార్థులు ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తయ్యే లోపు ఆగస్టు 1, 2 తేదీల్లోపు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని ఇప్పటికే అధికారులు స్పష్టం చేశారు.

# పెరుగుతున్న వరద.. దంచికొడుతున్న వాన..!

## - గోదావరి జిల్లాలో అస్తవ్యస్తం - ధవళేశ్వరం వద్ద మొదటి,రెండవ ప్రమాద హెచ్చరికలు జారీ



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 22, (ప్రభాతవార్త) : ఎగువ నుంచి వెల్లువలా వచ్చి చేరుతున్న వరద నీటితో గోదారమ్మ పరవళ్లు తొక్కుతోంది. దీనికి తోడు ఏజెన్సీ ప్రాంతాల్లోనూ మూడు రోజులుగా ఎడతెరిపిలేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో భద్రాచలం వద్ద ఆదివారం మధ్యాహ్నం నాటికి 43.10 అడుగుల స్థాయి నీటి మట్టానికి వరద నీరు చేరింది. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు. ఇక ధవళేశ్వరం వద్ద 11.75 అడుగుల స్థాయి నీటిమట్టం చేరడంతో ధవళేశ్వరం వద్ద కూడా మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు. బ్యారేజీ నుంచి సముద్రం లోకి 9,86,894 క్యూసెక్కుల వరద నీరు వదిలారు. దీంతో గౌతమి, వశిష్ట, వైనతేయ, వృద్ధ గౌతమి నదీపాయలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఇక ఎగువన శబరి నది నుంచి కూడా భారీగా వరద నీరు గోదావరిలోకి చేరుతోంది.. దీంతో ధవళేశ్వరం ఆనకట్టకు భారీగా వరద నీరు చేరుతుండటంతో రెండవ ప్రమాద హెచ్చరికను కూడా జారీ చేశారు. మూడవ ప్రమాద హెచ్చరికను జారీ చేసే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు సూచిస్తున్నారు. మరోపక్క ఏజన్సీ ప్రాంతాలైన విలీన మండలాల్లో భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. విలీన మండలాల్లో గ్రామాలను కలిపే పలు రోడ్లు భారీ వర్షాలుతో వాగులు పొంగి రోడ్లుకు గండ్లు పడే పరిస్థితి తలెత్తింది. విఆర్‌పురం, చింతూరు, కూనవరం తదితర ప్రాంతాల్లో రోడ్లుకు గండ్లు పడ్డాయి. సోకిలేరు వాగు పొంగి ఆంధ్రా, ఒడిస్సా సరిహద్దులు గుండా వెళ్లే జాతీయ రహదారి గండి పడింది. దీంతో ఇటువైపుగా రాకపోకలు సాగించే వాహనాలు భారీగా ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

ధవళేశ్వరం వద్ద పెరుగుతోన్న గోదావరి..

ఎగువ ప్రాంతాల నుంచే కాకుండా ఏజన్సీ ప్రాంతాల నుంచి కూడా భారీగా వరద నీరు గోదావరిలోకి చేరుతుండటంతో ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ దొర బ్యారేజీ వద్ద భారీగా వరద నీరు చేరింది. ఇన్‌ఫ్లో సుమారు 10 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరుతుండగా దానిని యదాతథంగా సముద్రంలోకి వదులుతున్నారు అధికారులు. ఇక్కడ సోమవారం సాయంత్రం నాటికి 12 అడుగుల స్థాయి నీటిమట్టంకు చేరుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సోమవారం ఉదయం మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఇదిలా ఉంటే ఇసుక డ్రెడ్జింగ్ కోసం వినియోగించే మత్స్యకారుల ఫైబర్ బోటు ఒకటి వరద నీటిలో కొట్టుకువచ్చి ధవళేశ్వరం బ్యారేజీలో చిక్కుకుంది. దీనిని తొలగించేందుకు అధికారులు భారీ క్రెయిన్ సాయంతో ప్రయత్నం చేశారు.

ముంపు ముప్పులో కోనసీమ ప్రాంతం..

ధవళేశ్వరం దిగువన గౌతమి, వశిష్టా, వైనతేయ వృద్ధ గౌతమి నదీపాయలు వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా వ్యాప్తంగా అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వరద ప్రభావిత మండలాల్లో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 45 ఆవాస ప్రాంతాలు వరద ముంపుకు గురయ్యే అవకాశాలున్నందున ఆ గ్రామాల్లో ప్రత్యేకాధికారులను నియమించారు. ఆ ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు, ఆహార సదుపాయాలతో పాటు మైకనైజ్డ్ బోట్లు సిద్ధం చేశామని తెలిపారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ ముమ్మిడివరం, అయినవిల్లి, మామిడికుదురు మండలాల్లోని వరద ప్రభావిత లంక గ్రామాల్లో పర్యటించి అధికారులను అప్రమత్తం చేశారు.

కాజ్‌వేలపై చేరిన వరదనీరు..

వశిష్ట నదీపాయకు వరద పోటెత్తడంతో పి.గన్నవరం మండలం చాకలిపాలెం వద్ద కనకాయిలంక కాజ్‌వే పైకి వరదనీరు పోటెత్తింది. దీంతో వరద నీటిలోనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. సోమవారం అయినవిల్లి మండల పరిధిలో ఎదురుబిడియం కాజ్‌వే కూడా నీట మునిగింది. మరోపక్క అప్పనపల్లి, శాసనపల్లిలంక, అప్పనరామునిలంక తదితర నదీ పరివాహక ప్రాంతాల్లో కొబ్బరి తోటల్లో ఇప్పటికే వరదనీరు ముంచెత్తింది. గ్రామాల్లో వరద నీరు చేరింది.

భారీ వర్షాలతో అతలాకుతలం..

వరదల పరిస్థితి ఓ పక్క ఆందోళన కల్గిస్తుంటే బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రభావంతో ఏజన్సీ ప్రాంతాల్లో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. గిరిజనుల జన జీవనానికి వారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. మరోపక్క ఉమ్మడి తూర్పుగోదావరిలో భారీ వర్షాలకు 24 వేట హెక్టార్లలో వరి పంటకు సంబంధించి మడులు మంపుకు గురయ్యాయని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు.

# బీహార్‌కు ప్రత్యేక హోదా లేదన్న కేంద్రం



న్యూఢిల్లీ, జులై 22: బీహార్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని తాజాగా కేంద్రం వెల్లడించింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమిలో భాగమైన జనతాదళ్, యునైటెడ్ బీహార్‌కు ప్రత్యేక హోదా లేదా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేసింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం నుంచి స్పందన వచ్చింది. ఆర్థికవృద్ధి, పారిశ్రామికీ కరణను ప్రోత్సహించేందుకు బీహార్‌తో పాటు వెనుకబడిన రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కల్పించే ప్రణాళిక ఏదైనా ఉందా? అని జెడియు ఎంపి రామ్‌ప్రిత్ మండల్ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు. ఇందుకు ఆ శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాతపూర్వక సమాధానం ఇచ్చారు. బీహార్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే ప్రతిపాదన ఏదీ లేదని పార్లమెంట్ వేదికగా వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్డీయే కూటమిలో జెడియూ కీలకంగా మారింది. 12 మంది సభ్యుల బలంతో కూట మిలో మూడో అతిపెద్ద పార్టీగా ఉంది. దాంతో ఇటీవల ప్రత్యేక హోదా ప్రతిపాదనను తెర పైకి తెచ్చింది. అదే తమ పార్టీ ప్రథమ ప్రాధాన్యం అని జెడియు ఎంపి సంజయ్‌కుమార్ ఇటీవల వెల్లడించారు. దానిని ఇవ్వడంలో కేంద్రానికి ఏదైనా సమస్య ఉంటే తాము ప్రత్యేక ప్యాకేజిని కోరతామని తెలిపారు. ఇక కేంద్రం నుంచి వచ్చిన స్పందనపై విపక్ష పార్టీ ఆర్జేడి విమర్శలు గుప్పించింది. కేంద్రంలో అధికారంలో భాగ స్వామి అయిన జెడియు ఆ ఫలితాలను అనుభ వించాలి. ప్రత్యేక హోదాపై వారి నాటకాలను కొనసాగించాలి అని ఎద్దేవా చేసింది.

# పాత జిల్లాల వారీగా సమస్యల పరిష్కారం

## అధికారులు యుద్ధప్రాతిపదికన శాఖలపరంగా సమాచారం ఇవ్వాలి

## జిఓ 317పై కేబినెట్ సబ్ కమిటీ భేటీలో నిర్ణయం

హైదరాబాద్, జులై 22, ప్రభాతవార్త : పాత జిల్లాల వారీగా ఉద్యోగుల సర్వీస్, ప్రమోషన్ అంశాలను పరిగణనలోకి తీసుకుని జీవో 317 సమస్యలను పరిష్కరించాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. వివిధ శాఖల అధికారులు వారి శాఖల పరంగా పూర్తి సమాచారం ఇవ్వనందున యుద్ధ ప్రాతిపదికన పూర్తి సమాచారాన్ని ఇవ్వాల్సిందిగా కమిటీ చైర్మన్ దామోదర రాజనర్సింహ్మ అధికారులను ఆదేశించారు. సోమవారం తెలంగాణ సచివాలయంలో 317 జీవోపై మంత్రి దామోదర రాజనర్సింహ్మ అధ్యక్షతన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ కమిటీ సమావేశంలో9 ప్రభుత్వ శాఖలపై చర్చించారు. కాగా ఈ క్యాబినెట్ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారుల నవీన్ మిట్టల్, మహేశ్ కుమార్‌దత్ ఎక్కా, హోం శాఖ ముఖ్య కార్యదర్శి రవిగుప్తా, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ శ్రీనివాసరావు, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శరత్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్, ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్ష ఎన్నిక బరిలోకి కమలా హ్యారిస్!

వాషింగ్టన్,జులై 22: అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసునుంచి డెమొక్రాట్ అభ్యర్థిగా ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ వైదొలగడంతోపాటు ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ అభ్యర్థిత్వానికి మద్దతు పలకడంతో ఇపుడు డెమోక్రాట్ల కళ్లీన్నీ కమలాపైనే పడ్డాయి. కొత్త అధ్యక్ష నామినీగా అమె పేరు అమెరికా రాజకీయాల్లో ఇపుడు జోరుగా వినిపిస్తోంది. ఎన్నికలకు ఇంకా 109 రోజులున్నప్పటికీ కమలా తన అభ్యర్థిత్వం కోసం చివరి నిమిషం వరకూ కృషి చేస్తానని డెమొక్రాట్ల జాతీయ సదస్సులో తనపేరు ఖరారుచేస్తారన్న ధీమాతో ఉన్నారు. బైడెన్ నిర్ణయం వెలువడిన వెంటనే డెమొక్రాట్‌పార్టీనేతలు అత్యవసరంగా భేటీ అయి ప్రస్తుత కఠిన ఎన్నికల్లో ఎవరైతే గెలుపుసాధిస్తారన్న అంశంపై విస్తృత చర్చలు జరిపారు. అయితే అందరినోటా కమలా హ్యారిస్ పేరే వచ్చింది. ప్రస్తుతం అమెరికన్లలో పునరుత్పాదక స్వేచ్ఛ, తుపాకీ హింస కట్టడి, వాతావరణ పరిరక్షణ, న్యాయవ్యవస్థ ప్రక్షాళన, ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం వంటివి కీలకం అని ప్రభుత్వ డెమొక్రటిక్ కమిటీస్ అధ్యక్షుడు కెన్ మార్టిన్ అన్నారు. ప్రస్తుతం వీటిని గాడిలో పెట్టే సామర్థ్యం ఒక్క కమలా హ్యారిస్‌కే ఉన్నందున ఆమెకే అభ్యర్థిత్వం దక్కే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే మాజీఅధ్యక్షుడు బిల్ క్లింటన్, హిల్లరీ క్లింటన్‌లు ఆమెకు మద్దతుప్రకటించడంతో మరిం తగా డెమొక్రాట్ ప్రతినిధులు ముందుకు వస్తు న్నారు. అయితే రేసులో కమలా కాకుండా మరో ఇద్దరు గవర్నర్ల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. కాగా నవంబరు ఎన్నికల కోసం ఇప్పటికే 107 రోజులున్నందున దేశం మొత్తం పర్యటించి ట్రంప్‌ను ఓడించేందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తానని కమలా హ్యారిస్ ప్రకటించారు. అయితే కొందరు పార్టీలోని శక్తివంతమైన నాయకులు [illegible] ఆమెను వ్యతిరేకిస్తున్నారు. ఇందుకు సం బంధించి ప్రతినిధుల సభలో స్పీకర్ నాన్సీ పెలోసీ ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా మౌనంగానే ఉన్నారు. కాగా వచ్చేనెల 19 నుంచి 22వ తేదీల మధ్య చికాగోలో జరిగే సమావేశంలోనే అభ్యర్థిని ఎన్నుకుంటారు. సుమారు 4700 మంది డెమొ క్రాట్ ప్రతినిధులు అధ్యక్ష అభ్యర్థిని ఎంపిక చేస్తారు. ప్రతినిధులతోపాటు,నూర్ డెలిగేట్లు, మాజీ అధ్యక్షులు, మాజీ ఉపాధ్యక్షులు మద్ద తును హ్యారిస్ కూడగట్టాల్సి ఉంటుంది. జో బైడెన్ ఎన్నికల రేసునుంచి నిష్క్రమించడమే మంచిదని మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా కూడా హితవు పలికిన సంగతి తెలిసిందే. ఈకోణంనుంచి చూస్తే కమలా హ్యారిస్‌కు మాజీ అధ్యక్షుల నుంచి కూడా మద్దతు పెరుగుతున్నట్లు స్పష్టం అవుతోంది. తన వాగ్ధాటి, పాలనాను భవం, విదేశాంగ, రక్షణ విధానాలపై పూర్తి అవగాహన ఉన్న కమలా హ్యారిస్ అయితేనే అమెరికా మరోసారి గొప్పదేశంగా భాసిల్లుతుం దన్న భావన డెమొక్రాట్లలో వ్యక్తం అవుతోంది. ఇందుకోసం వచ్చేనెలలో జరిగే మొత్తం డెలిగేట్ల సభకోసం దేశ పౌరులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. రిపబ్లికన్ ఉపాధ్యక్ష అభ్యర్థి భార్య ఉష చిలకూరి భారతీయ మూలాలున్న మహిళలాగే కమలా హ్యారిస్‌కు సైతం భారతీయ మూలాలున్నాయి. ఆమె కనుక అధ్యక్ష ఎన్నికల్లో గెలిచినట్లయితే అమెరికా మొట్టమొదటి మహిళా అధ్యక్షురాలు కావడంతోపాటు మొదటిసారిగా ఆఫ్రో అమెరికన్ మహిళ అగ్రరాజ్యం అధ్యక్ష పీఠం అధిష్టించినట్లవుతుంది. ఇప్పటికే కమలా హ్యారిస్ డొనాల్డ్‌ట్రంప్‌ప్రాజెక్టు 2025ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ట్రంప్ గెలిస్తే అమె రికాలో మళ్లీ హింసప్రజ్వరిల్లుతుందన్న భావనను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ట్రంప్ వైఫల్యాలను ఎత్తిచూపిస్తూ బైడెన్ హయాంలో సాధించిన విజయాలు, అధిగమిం చినలక్ష్యాలను ఆమె చెపుతూ వస్తున్నారు. వచ్చేనెల 22వ తేదీతో కమలా హ్యారిస్ భవి ష్యత్తు తేలిపోతుందని అంచనా. ఇప్పటివరకూ నాన్సీ పెలోసీకానీ,మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబా మాకానీ కమలా హ్యారిస్ పేరును ప్రస్తావిం చలేదు,మద్దతివ్వలేదు. కమలా హ్యారిస్‌తోపాటు ప్రస్తుతం పోటీలో మిచిగాన్ గవర్నర్ గ్రెట్చెన్ విట్‌మర్, కెంటకీ గవర్నర్ ఆండీ బెషీర్‌లు కూడా ఉపాధ్యక్ష రేసులో నిలిచారు. డెమొక్రాట్ నేషనల్ చైర్ చీఫ్ జైమీ హ్యారిసన్ మాట్లా డుతూ నామినే షన్ ప్రక్రియలో పార్టీ సత్వరమే తన నిర్ణయం ప్రకటిస్తుందన్నారు. కాలిఫోర్నియా అటార్ని జన రల్‌గా పనిచేస్తూ 2020లో డెమొక్రట్ అధ్యక్ష రేసులోకి కూడా వచ్చారు. బైడెన్ నామినేషన్ సాధించి హ్యారిస్‌ను ఉపాధ్యక్షు రాలిగా ఆనాడు ప్రకటించారు. విదేశాంగ విధానాల్లో బైడెన్ విధా నాలకే ఆమె మద్దతిచ్చారు. చైనా, ఇరాన్, ఉక్రెయిన్‌లపట్ల సానుకూలంగా ఉన్న హ్యారిస్ ఇజ్రా యిల్‌పట్ల మాత్రం గాజాయుద్ధంపై కఠినంగా వ్యవహరించారు. ఈనెల 15,16తేదీల్లో ఇప్సాస్ నిర్వహించిన పోల్ సర్వేలో హ్యారిస్, ట్రంప్ ఇద్దరుకూడా 44శాతం మద్దతును కూడగట్టుకు న్నారు. అదే ట్రంప్ బైడన్ల మధ్య అయితే 43 శాతం, 41శాతంగా వచ్చాయి. రెండు పర్సంటేజి పాయింట్లు తేడా కనిపించింది. కమలా హ్యారిస్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంకోసం యాక్ట్‌బ్లూ అనే సంస్థ 46.7 మిలియన్ డాలర్లను సేకరించింది. ఇపుడుబైడెన్‌కు లభించిన 95మిలియన్ డాల ర్లనుకూడా హ్యారిస్‌కేబదలాయిస్తారని ఒక అం చనా. కమలా పేరు ప్రకటించిన కొన్ని గంటల్లోనే చిన్నమొత్తాల్లో వచ్చినవిరాళాలే 27.5 మిలియన్ డాలర్లు ఉన్నట్లు యాక్ట్ బ్లూ ప్రకటించింది.

## బైడెన్ విరమణతో డెమోక్రాట్ల మద్దతు ఆమెకే!



# గిరిప్రదక్షిణ కార్యక్రమంలో ప్రసాద వితరణ

**విశాఖ అఖిల గాండ్ల తెలికులు సంక్షేమ సంఘం కమిటీ**



విశాఖపట్నం, జూలై 21,ప్రభాతవార్త

విశాఖ జిల్లా అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ట్రస్టు బోర్డు చైర్మన్ డా.పెబ్బిలి రవికుమార్ ఆర్థిక సమయంతో జిల్లా అధ్యక్షులు దాడి సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీ వరహా లక్ష్మీనరసింహస్వామి వారి గిరి ప్రదక్షిణ సందర్భంగా ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 3వేల మంది భక్తులకు ప్రసాదం, మంచినీటి బాటిల్స్‌ను జిల్లా సంఘం కమిటీ పంచిపెట్టారు. అదే విధంగా రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన కుల బంధు వులు 30విశ్రాంతి గదులను కూడా తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించారు. ఏజిటిఎస్ఎస్ విశాఖ జిల్లా అధ్యక్షులు డా.దాడి సత్యనారాయణ, కన్వీనర్ యెన్నేటి తాతారావు, కార్యదర్శులు చిత్రడ అప్పారావు, పేరూరి గణేష్, కోశాధికారి యేన్నేటి సన్యాసిరావు, దాడి లక్ష్మణ్‌కుమార్ గండేపల్లి సతీష్ పాల్గొన్నారు.

# కేర్ హాస్పటల్స్‌లో అత్యాధునిక రోబోతో మోకాలు మార్పిడి

ఆరిలోవ, జూలై 22, ప్రభాతవార్త



నగరంలో ఇంత వరకు సాధారణ రోబోటిక్ కీళ్ల మార్పిడి శాస్త్ర చికిత్స అందుబాటులో ఉండగా, ఆరి లోవ కేర్ హాస్పటల్స్‌లో మొదటి సారిగా అధిక ప్రయోజనాలు ఉన్న అత్యాధునిక రోబోతో మోకాలు చికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు ఆసు పత్రి వైద్యులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆరిలోవ కేర్ హాస్పటల్స్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వైద్యులు వివరిస్తూ... యుఎస్ఏ నుండి కొనుగోలు చేసిన ఈ అత్యాధునిక రోబోటిక్ పరికరం వల్ల విశాఖలో మొదటిదని, అతి తక్కువ సమయంలో అతిసమర్ధవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ సర్జరీ వలన మార్పిడి చేసిన మోకాలి జీవితకాలం 15 నుండి 30 ఏళ్ళ వరకు ఉంటుంది, సర్జరీ జరిగిన రెండు మూడు రోజుల్లోనే రోగికి పూర్తి ఉపశమనం పొంది దిన వారి కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చునన్నారు. సాధన సర్జరీ కంటే ఈ అత్యాధునిక రోబోటి సర్జరీ ధర 50వేల రూపాయలు మాత్రమే అదముగా ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో కేర్ సీఓఓ ఎం.చౌదరి, ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్స వైద్యనిపుణులు డా.జి.శ్రీనివాస్, డా.కె.ఎస్.ప్రవీణ్‌కుమార్, డా.రాజ నాయుడు, డా.రాజేష్‌కుమార్‌రెడ్డి, డా.సంతోషరామ్ హాజరయ్యారు.

# ప్రాణాలు ఫణంగా పెట్టి.. పొంగి ప్రవహిస్తున్న గెడ్డదాటి..!

**విధులకు హాజరైన యు.చీడిపాలెం వైద్యాధికారులు, సిబ్బంది**

కొయ్యూరు, జూలై22, ప్రభాతవార్త



ఎట్టిపరిస్థితుల్లోనూ విధులకు హాజరవ్వాలన్న ఆ వైద్యాధికారుల, సిబ్బంది చిత్తశుద్ధి, వారిని ప్రాణాలను ఫణంగా పెట్టిమరీ, పొంగిప్రవహిస్తున్న గెడ్డ దాటేలాచేసింది. వివరాలిలా ఉన్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో గెడ్డలు పొంగిప్రవహిస్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగానే మండలంలోని యు.చీడిపాలెం పంచాయితీ గొట్లుపాడు కాలువ కూడా ఉధృతంగా ప్రవహిస్తోంది. అయితే సోమవారం యు.చీడిపాలెం పిహెచ్‌సిలో విధులకు ఎలాగైనా హాజరవ్వాలని భావించిన వైద్యాధికారులు డా.జయప్రకాష్, డా.హేమంత్, అలాగే వైద్యసిబ్బంది గ్రామస్థుల సాయంతో ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రమాదకర గెడ్డనుదాటి విధులకు హాజరవడం చూపరులను విస్మయానికి గురిచేసింది.

# గ్రామాల్లో పారిశుధ్య నిర్మూలన చర్యలు చేపట్టండి : ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, జూలై 22, ప్రభాతవార్త



తీవ్రంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్య నిర్మూలనా చర్యలను చేపట్టాలని రాజవొమ్మంగి మండల అభివృద్ది అధికారి లోకులయాదగిరేశ్వరరావు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.సోమవారం ఉదయం మండలపరిషత్ కార్యాలయంలో కార్యదర్శులుతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాల్లో గల త్రాగునీటి పథకాలను క్లోరినేషన్ చేయించాలన్నారు. అపారిశుధ్య ప్రాంతాల్లో బ్లీచింగ్ వేయించాలన్నారు. సురక్షిత నీటిని ప్రజలందరూ త్రాగాలని, కలుషిత నీటిని త్రాగటం వలనే వచ్చే అనర్ధాలను అంగన్‌వాడీలు, వైద్యసిబ్బంది ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. పంచాయతీల్లో బ్లీచింగ్, పెనాయిల్ స్టాక్ ఉండాలని, కొరత ఉంటే వివరాలను అందించాలన్నారు. యు.శ్రీనివాస సుబ్రమణ్యం, ఆకుల మల్లేశ్వరరావు, మల్లాడి వంశీకృష్ణారెడ్డి, షేక్ నాగూర్ వల్లీ, పరికిశ సూరిబాబు, దిడ్డి కృష్ణమూర్తి, రొంగల కిషోర్, సోమరౌతు పావని, కోనేటి రాంబాబు పాల్గొన్నారు.



# 11కేవీ లైన్‌పై కూలిన తుమ్మచెట్టు

గొలుగొండ జూలై 22, ప్రభాతవార్త

గొలుగొండ నుండి పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా అందించే 11కేవీ విద్యుత్ లైన్‌పై జాకిరామపురం సమీంలో చెట్టు కూలడంతో సఫరా నిలిచిపోయింది. సోమవారం ఉదయం ఈ సంఘన జరగడంతో సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ రాజేంద్రప్రసాథ్ సిబ్బందిని పంపించి కూలిన చెట్టును తొలగించారు. వర్షాలకు కొంత గాలి తోడవడంతో చెట్టు విద్యుత్ లైన్‌పై కూలిపోయింది. 11కేవి లైన్‌లో స్ధంబాలను పూర్తిగా సరిచేసి సాయంత్రానికి విద్యుత్ సరఫరా పునరుద్దరణ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ దేవార్జున, రాజుబాబు, కత్తి అప్పారావు, గోవింద్, శివ, సహాయక సిబ్బంది.

# చంద్రబాబునాయుడు విజనరీ గల నాయుకుడు అని గవర్నర్ చెప్పడం హర్షనీయం

**తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**

విశాఖపట్నం,జూలై 22 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మెరుగైన పరిపాలన అందించడంతో పాటు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. సోమవారం సిరిపురంలో గల ఒక హోటల్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌చెప్పిన అక్షర సత్యాలు అని చంద్రబాబు విజనరీ గల నాయకుడని పరిపాలన దక్షతపై రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను అభినందించడం పట్ల బి.వి.రామ్ హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు సత్తా ఏమిటో రాష్ట్ర శాసనసభలో గగవర్నర్ ప్రసంగాన్ని బట్టి ప్రతి ఒక్కరు అర్ధం చేసుకోవచ్చునన్నారు. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ పూర్తిగా నష్టపోయిందని రెవెన్యూ లోటును, అర్ధికంగా ఒడిదుడుకులను ఎదుర్కొన్నామని గవర్నర్ పేర్కొన్నారు.రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాన్ని ఎన్నుకున్న రాష్ట్ర ప్రజలను గవర్నర్ అభినందించారని విజయం సాధించిన ప్రజా ప్రతినిధులు అందరినీ అభినందించారన్నారు. ఇదిలా ఉండగా గవర్నర్ ప్రసంగాన్ని నిరసిస్తూ వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయడాన్ని బి.వి.రామ్ తప్పుపట్టారు. సభలో ప్రతి ఒక్కరూ హుందాగా ఉండాలని వైఎస్ జగన్ అండ్‌కో రాష్ట్ర గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు.

# ఏపీ శాసనసభ కార్యదర్శిగా వంశీకృష్ణ శ్రీనివాస్ నియామకం

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యదర్శిగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నియామకం చేయడం పట్ల జనసేన ఆధినాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ విశాఖ దక్షిణ నియోజకవర్గం తరపున శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. వార్డుల్లో కూడా వంశీకృష్ణ శ్రీనివాస్ జనసేన పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడుతున్నారని అదేవిధంగా విశాఖ దక్షిణ నియోజకవర్గాన్ని గ్రీన్ సిటీగా చేయడానికి అనేక ప్రయత్నాలు చేస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నారు అటువంటి వంశీకృష్ణ శ్రీనివాస్ రానున్న కాలంలో మరిన్ని పదవులు అధిరోహించాలని జాతీయ బీసీ ప్రజా సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి జనసేన నాయకులు అయినటువంటి కోసూరి శ్రీనివాసరావు ఆశాభావం వెలిబుచ్చారు.

# కిల్కారి మొబైల్ అకాడమి సేవలపై ఆవగాహన కార్యక్రమం

**జిల్లా వైద్యశాఖాధికారి డా.పి జగదీశ్వరరావు**

మధురవాడ, జూలై 22, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జిల్లాలో పని చేయుచున్న పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రములలో ఉన ఆశా నోడల్ అధికారు లకు కిల్కారి మొబైల్ అకాడమి సేవలపై అవగహన కార్యక్రమం నిర్వహించడమైనది ఈసందర్బంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి.జగదీశ్వ రరావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం జరిగింది. మాత్ర శిశు మరణాల నియంత్రణే లక్ష్యంగా కిల్కారి సేవలు వాయిస్ కాల్స్ సేవలతో మాతా శిశు ఆరోగ్యానికి భద్రత, గర్భిణీలు బాలింతలు శిశువుల ఆరోగ్యం పై భారత ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించింది రాజులంక పల్లి, స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ జి ల్లా పోగ్రామం అధి కారులు, డా ఎస్ జీ వనరాణి డిఐఓ డా. బి ఉమవతి కె ప్రశాంత్, అర్మన్ బిజినెస్ అన లిస్ట్ ఆర్ మోహనరా వు, రీజనల్ ప్రోగ్రాం అదికారి కె ధరేంద్ర, ఐ మనోరమ, డిపిహె చ్ఎ న్ఓ శశి భూషన్ డిపిఓ మణి కుమారి డిజిఎం నాగ భుషణం పాల్గొన్నారు.

# మరో మూడురోజులపాటు వర్షాలు కురిసే అవకాశం

విశాఖపట్నం,జూలై 22 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. గత నాలుగు రోజులుగా ఎడతెరపలేకుండా పడుతున్న వర్షలు తగ్గుమొఖం పడతా యని అనుకున్నారు. అయితే మరో మూడు రోజులు పాటు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలి యజేస్తుంది. ఉత్తరకోస్తా అంతటా ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. దక్షిణ కోస్తాలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం కూడా ఉంది. తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 కి.లో వేగంతో గాలులు వీచే అవకాశం కూడా ఉంది అందువలన మరో 4 రోజులు మత్స్యకారులు వేటకు వెళ్లోద్దని తెలిపారు.

# సెంట్రల్ జైళ్లలో కొత్త క్రిమినల్ చట్టాలపై జాతీయ స్థాయి సమావేశాలు




ఆరిలోవ, జూలై 22, ప్రభాతవార్త

విశాఖ కేంద్ర కారాగారంలో కొత్త క్రిమినల్ చట్టాలపై మూడు రోజుల పాటు ఈ నెల 22 నుండి 24వ తేదీ వరకు జాతీయ స్థాయి సమావేశాలు నిర్వహించను న్నట్లు జైళ్ల శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ ఐ. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయి సమావేశాలు ప్రస్తుతం కొత్త క్రిమినల్ చట్టాలలో తీసుకోవల్సిన నిర్ణయాలు చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని జనరల్ ఆఫ్ అసిస్టెంట్ డైరెక్టర్, బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కెకే మీనా చేతులు మీదుగా ప్రారంభించారు. కొత్త చట్టాలపై ప్రత్యేక ఫ్యాకల్టీ విశాఖలోని డీఎన్ఎల్ఉస్యులా కాలెజీ, ఎన్వీపీలా కాలెజీ, వారిచే జైలు సంబంధిత విషయాలపై కొత్త చట్టాలకు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించారు. కారాగార పర్యవేక్షణాధికారి ఎస్. కిషోర్‌కుమార్, పర్యవేక్షణాధికారి, కేంద్ర కారాగార అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలోని నష్టవివరాలు అందజేయాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హారేంధ్రిర ప్రసాద్**



విశాఖపట్నం,జూలై 22 ప్రభాతవార్త

జిల్లాలో గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలు వలన జరిగిన నష్టం వివరాలను తక్షణమే అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హారేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, ఆర్.డీ.ఓ డి హుస్సేన్ సాహెబ్ భాగస్వాములయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాల నేపథ్యంలో జరిగిన నష్టం నివేదికలను కలెక్టర్ కార్యాలయానికి సోమవారం సాయంత్రంలోగా సమర్పించాలని సంబంధిత శాఖలైన వ్యవసాయ,ఉద్యానవన శాఖలు, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, నీటిపారుదల, జీవీఎంసీ, విద్యుత్, ఫైర్ తదితర శాఖలను కలెక్టర్ ఆదేశించారు. నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపకలెక్టర్లు, జిల్లా అధికారులు, జీవిఎంసీ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జలదగ్భందనంలో విలీన మండలాలు..!

**మూడవ ప్రమాద హెచ్చరికకు చేరువలో గోదావరి వరద ఉధృతి - పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న బాధితులు - వరద ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ పర్యటన**





కూనవరం, జూలై 22, (ప్రభాతవార్త) :

గోదావరి, శబరి నదులు ఉగ్రరూపం దాల్చడంతో విలీన మండలాలు జలదిగ భందంలో ఉన్నాయి. గోదావరి వరద రెండవ ప్రమాద హెచ్చరిక దాటి మూడవ ప్రమాద హెచ్చరిక చేరువలో ఉంది. ఎగువ ప్రాంతమైన భద్రాచలంలో రెండవ ప్రమాద హెచ్చరిక 48 అడుగులు దాటి మూడవ ప్రమాద హెచ్చరికకు చేరువలో ఉంది. వరద ఉధృతి తీవ్రంగా పెరగడంతో ప్రధాన రహదారులన్నీ జలమయమ య్యాయి. గ్రామానికి గ్రామానికి మధ్య రాకపోకలు స్తంభించాయి. అల్లూరి జిల్లా కూనవరం మండలంలో వరద ఉధృతి పెరగడం ఉదయ భాస్కర్ కాలనీ, చేపల బజార్‌లో ఇండ్లలోకి వరదనీరు ప్రవేశించిం ది.దీంతో వారు పునరావాస కేంద్రాల్లో తలదాచుకుం టున్నారు. గత రెండు రోజులుగా వరద భయంతో లోతట్లు ప్రాంతాల వారు విలువైన సామాగ్రితో మెరక ప్రదేశాల గ్రామాల్లో ఇండ్లను అద్దెకు తీసుకుని తరలివెళ్లడం జరిగింది. సోమవారం వరద ఉధృతి పెరగడంతో గ్రామాల వారు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లడం జరిగింది. ఇదిలా ఉండగా కోండ్రాజుపేట, చిన్నార్కూర్ పంచాయతీల్లో గిరిజనులు రోడ్డు ప్రక్కన గుడారాలు వేసుకోవడం జరిగింది. శబరి ఉధృతి తగ్గినా గోదావరి వరద ఉధృతి క్రమక్రమంగానే పెరుగుతుండటంతో వరద ఉధృతిలో ముంపు ప్రాంతాల ప్రజలు భీతిల్లుతున్నారు.

**వరద ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్ - ముంపు మండలాలకు ఐఎఎస్ అధికారులు, ఉప కలెక్టర్లు ఏర్పాటు**

ముంపు విలీన మండలాల్లో వరద సహాయ చర్యలు ప్రజలకు సకాలంలో అందించే విధంగా నాలుగు మండలాలకు ఐఎఎస్ అధికారులు డిప్యూటీ కలెక్టర్లను నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. వరద ప్రాంతాల సందర్శనలో భాగంగా కూనవరంలో సోమవారం పర్యటించా రు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చింతూరు డివిజన్‌లోని నాలుగు మండలాల్లో ఎప్పటికప్పుడు వరద సహాయ చర్యలు చేపట్టే విధంగా లాంచీలను, నాటు పడవలను సిద్ధం చేసినట్లు తెలిపారు. డివిజన్‌లో మొత్తం 47 బోట్లు తీసుకోవడం జరిగిందని అన్నారు. బోట్లు ఎక్కడికక్కడ అవసరమో అక్కడ బోట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట రంపచోడవరం ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య, ఈపిడిసిఎల్ సూపరింటెండెంట్ జెఎస్ఎన్ మూర్తి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎండి యూసఫ్, స్థానిక తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపిడీఓ లక్ష్మారెడ్డి, ఎస్సై శ్రీనివాస్ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# జిమ్‌సర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం

విశాఖపట్నం,జూలై 22 ప్రభాతవార్త



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రిసెర్చి (జిమ్‌సర్) వైద్య కళాశాల, ఆసుపత్రికి చెందిన వైద్య నిపుణులు గత మూడు రోజులుగా నగరంలోని వివిధ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. అప్పుగర్ సింహచలం కొండపై గిరి ప్రదక్షిణ సమయంలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. అలాగే గీతం వైద్య కళాశాల వైద్యులు నేతృత్వంలో వైద్య విద్యార్థులు బృందాలుగా ఏర్పడి నగరంలోని వివిద ప్రాంతాలలో సోమవారం స్ధానిక ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. వైద్య ఆరోగ్య అంశాలపై సూచనలను వివిధ రోగాలకు గల కారణాలకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. వివిద ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ సూచనల మేరకు ప్రజలకు వైద్య సహాయం అందేలా ఈకార్యక్రమాలను నిర్వహించారు. గిరి ప్రదక్షిణ సమయంలో ఫిజియోధెరిపి ఆర్ధోపెడిక్ వైద్య నిపుణులు ఐదు వేల మంది ప్రజలకు సేవలు అందించారు.

# 28వ ఆల్ ఇండియా ఆన్ లైన్ డాన్స్ పోటీలు

**విజేతలకు వికసిత్ భారత్ నృత్య ట్రోఫీ నగదు ప్రోత్సహాకాలు**

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ ఆద్వర్యంలో ఈనెల 28వ తేదీ నుంచి ఆల్ఇండియా ఆన్ లైన్ డాన్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ ఆర్‌జానకి పేర్కొన్నారు. నృత్య కళాకారుల ప్రతిభను మరింత ప్రోత్సహించే ఉద్దేశ్యంతో దేశబక్తి అంశంతో బృంద నృత్యాంశాల్లో డ్యూయెట్ గ్రూప్ విభాగాల్లో పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రథమ బహుమతి 50వేలు, ద్వితీయ బహుమతిగా 25వేలు తృతీయ బహుమతిగా 15వేల రూపాయలను ట్రోఫీలతో పాటు అందించి ప్రోత్సహించనున్నామన్నారు. ద్వితీయ తృతీయ ప్రోత్సాహక ట్రోఫీనలు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. ఈపోటీల్లో 10నుంచి 15ఏళ్లు లోపువారిని జూనియర్స్ 16ఏళ్లు పైడడిన వారిని సీనియర్స్‌గాను పరిగణిస్తా మన్నారు. పోటీలో పాల్గొన్నవారికి ఆకర్షణీమయిన ప్రశంసా పత్రాలు అందజేస్తామన్నారు. నృత్యట్రోఫీ 2024లతో పాటు నగదు ప్రోత్సాహకాలను ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానం చేస్తామన్నారు. ఆసక్తిగలవారు 8522990123ఫోన్‌లో సంప్రదించాలని కోరారు.

# నూతనంగ ఎన్నికైన శాసనభ కార్యదర్శి వంశీకృష్ణ వెల్లువ

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యదర్శిగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నియామకం చేయడం పట్ల జనసేన ఆధినాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.వార్డుల్లో కూడా వంశీకృష్ణ శ్రీనివాస్ జనసేన పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడుతున్నారని అదేవిధంగా విశాఖ దక్షిణ నియోజకవర్గాన్ని గ్రీన్ సిటీగా చేయడానికి అనేక ప్రయత్నాలు చేస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నారు అటువంటి వంశీకృష్ణ శ్రీనివాస్ రానున్న కాలంలో మరిన్ని పదవులు అధిరోహించాలని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపకుడు రాజుగౌడ్ యాత ఆశాభావం వ్యక్తం చేశారు.

# వరద సహాయక చర్యలను పర్యావేక్షించిన జిల్లా కలెక్టర్

**పునరావాసం కల్పించాలని కలెక్టర్‌ను మోరపెట్టుకున్న ప్రజలు - ప్రజలను ఆదుకుంటామని హామి ఇచ్చిన కలెక్టర్**









చింతూరు జూలై 21 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ సోమవారం ముంపు మండలాల్లో వరదసహాయక చర్యలను పర్యావేక్షించారు. చింతూరులోని శబరి ఒడ్డులో ప్రజలతో ఆయన మాట్లాడారు.వరదలు వస్తె నిత్యం నరకం చూడాల్సి వస్తుందని,ప్రతి సంవత్సరం ఈ మూడు నెలలు నరకం చూడాల్సి వస్తుంది,తమ తాతాలు,తండ్రులు ఇలాంటి పరిస్దితిని చూడలేదని,పోలవరం వల్లె తమకు ఈ దుస్దితి వచ్చిందని,మాకు పునరావాసం కల్పించి తక్షణం పంపించి వేస్తె ఈ నరకం నుంచి విముక్తి కల్పించనవారు అవుతారని జిల్లా కలెక్టర్‌ను మహిళలు విన్నవించారు.దాంతో స్పందించిన కలెక్టర్ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఎటువంటి పరిస్దితి ఎదురైనా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించటానికి అధికార యంత్రాంగం సర్వం సన్నద్ధంగా ఉందని ,ఎవరు అధైర్య పడాల్సి న పనిలేదని,వరద వివరాలు అధికారులు సామాజాక మాధ్యమాలు,,సోషల్ మీడియా ద్వారా అందజేస్తారని,శబరి తగ్గుముఖ్యం పడుతుందని,గోదావరి కాస్త పెరిగి తగ్గుతుందని ఎవరు అధైర్య పడవద్దని ఆయన గ్రామస్తులకు హామి ఇచ్చారు.అక్కడ నుండి నేరుగా చట్టి, నిమ్మలగూడెం సమీపంలో నీటమునిగిన రెండు జాతీయ రహదారులను ఆయన పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం ఏర్పాటుచేసిన పునరావాకేంద్రాలను పరిశీలించిన ఆయన ప్రజలకు నిత్యవసర సరుకులు అందుతున్నాయా లేదా, మిగత సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు.అక్కడి నుండి అతి కష్టంమీద కూనవరం మండలం చిన్నార్కూరు వద్ద వరద భాధితులు ఏర్పాటుచేసుకుంటున్న తాత్కలిక గూడారాలను ఆయన పరిశీలించారు.అక్కడ వారి సమస్యలను కలెక్టర్ అడిగితెలుసుకున్నారు.అంగన్‌వాడిల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందేలా చూడాలని,వైద్య ఆరోగ్యసిబ్బందిని అలెర్టు చేయాలని ఆయన అదేశించారు.కూనవరం చేరుకున్న కలెక్టర్ అక్కడి అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించిన తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కూనవరం మండలం కోతులగుట్ట నుండి చింతూరు తిరుగుప్రయాణంలో పండ్రాజుపల్లి వద్ద వంతెనపైకి వరదనీరు రావటంతో ట్రాక్టర్‌పై జిల్లా కలెక్టర్,ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు, మిగత సిబ్బంది ప్రయాణించి తమ వాహనాలవద్దకు చేరుకున్నారు. అక్కడి నుండి అతికష్టం మీద ప్రత్యన్మయ రహదా రిపై చింతూరు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట రంపచోడవరం ఐటిడిఎ పివో సూరజ్‌గనోరియా, చింతూరు ఐటిడిఎ పివో కావూరి చైతన్య,తాశీల్దార్లు, వివిధశాఖల అధికారులు ఉన్నారు.

# భద్రాచలం వద్ద ప్రమాద గంటికలు మోగిస్తున్న గోదావరి

**శబరి నదిలో తగ్గిన వరద ఉధృతి - భద్రాచలంతో నాలుగు మండలాలకు రాకపోకలు బంద్ -నాలుగు రాష్ట్రాల మధ్య నీటమునిగిన రోడ్లు - తీవ్ర ఆందోళనలో ముంపు గ్రామాల ప్రజలు - ఆందోళన చెందవద్దని కలెక్టర్ బరోసా**





చింతూరు జూలై 22 ప్రభాతవార్త

భద్రాచలం వద్ద గోదావరి ప్రమాద గంటికలు మ్రోగిస్తుంది.సోమవారం రెండవ ప్రమాద హెచ్చరికను దాటిన గోదావరి మంగళవారం ఉదయానికి మూడవప్రమాద హెచ్చరికను దాటి ప్రవహించవచ్చని ఇప్పటికే తెలంగాణా అధికారులు ప్రకటించారు.ఎయస్ఆర్ జిల్లా కలెక్టర్ మాత్రం ఆందోళన చెందాల్సి న పనిలేదని ప్రజలకు ధైర్యం నూరిపోస్తున్నారు.గోదావరికి,శబరి ఎగపోటు కారణంగా ముంపు మండలాల్లో ఓక్కో గ్రామం వరదముంపుగు గురవుతుంది.ప్రమాదం పెద్దగా లేకున్నా వరదముంపు తప్పే పరిస్దితి మాత్రం కనిపింటచం లేదు.వరద తగ్గుముఖం పట్టవచ్చని భావిస్తున్న అధికారులు అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసి ఎటువంటి పరిస్దితి ఎదురైనా ప్రజలు సురక్షి ప్రాంతాలకు తరలించటానికి సిద్దంగా ఉన్నారు.నిత్యవసర సురుకులు,లాంచీలు, మరపడవలు,చిన్న పడవలు,ట్రాక్టర్లు,లారీలు,మందులు,మంచినీటి ప్యాకెట్లు,తారబాలుపట్టాలు,కూరగాయాలు, డీసిల్,పెట్రోల్,కమ్యూనికేషన్ వ్యవస్ధలను సిద్ధం చేసుకుకోవటంతో పాటు నాలుగు మండలాలకు నలుగురు ఐఎయస్ అధికారులను నియమిస్తూ ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుంది.ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ఇప్పటికే మీడియాకు వెల్లడించారు.ఒకవైపు యన్‌డిఆర్‌యఫ్,యస్.డి.ఆర్.యఫ్,పోలీస్, అధికారులను రంగంలోకి దింపారు.గతంకు భిన్నంగా వరదల పరిస్దితిని రాష్ట్ర ముఖ్యమంత్రిసైతం సమీక్షిస్తుండటంతో అధికారులు తీసుకుంటున్న చర్యలతో ప్రజలు ఒక వైపు హర్షిస్తూనే మరో వైపు భయపడుతున్నారు.మళ్ళి ఏమైనా 2022 లాంటి ముంపు పొంచి ఉందేమో అనే అనుమానాలతో ప్రజలు భయపడుతున్నారు.ఇంకా ఆగష్టు రానేలేదు.ఎక్కడ చూసిన కుండపోత వర్షాలు,ఇప్పటికే 34శాతం అధిక వర్షపాత నమోదు, చింతూరు వద్ద శబరి నది కాస్త శాంతిస్తుంది అన్న వార్తతో ప్రజల్లో ఏవో ఆశలు రేకెతిస్తె,మళ్ళి భద్రాచలం వద్ద గోదావరి మంగళవారం ఉదయానికి మూడవ ప్రమాద హెచ్చరికదాటుతుంది అన్న వార్త పిడుగులా ప్రజల ఆశలకు గండికొట్టింది.ఏమి చెయ్యాలో అర్థం కాని పరిస్దితి, గోదావరి ఉగ్రరూపంతో భద్రాచలం నుంచి నెల్లిపాక రహదారి,నెల్లిపాక నుండి కూనవరం,వి.ఆర్,పురం రహదారి,కూనవరం నుండి చింతూరు రహదారి,వి.ఆర్. పురం నుండి చింతూరు రహదారి నీటమునిగిపోయా యి.మరో వైపు కుంభ వృష్టి.సీలేరు,డొంకరాయి డ్యాంలు నిండటానికి సిద్దంగా ఉన్నాయి. ఇలా ఉంది ఇక్కడి తాజా పరిస్దితి.గత ప్రభుత్వలు చేసింది పక్కన పెడితె ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అయినా ముంపు మండలాల ప్రజలకు పునరావాసం కల్పించి ఇక్కడి నుంచి తరలించి ముంపు గ్రామాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాడు అన్న చిన్న ఆశమాత్రం ఇక్కడి ప్రజల్లో కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది.రాష్ట్ర ఆర్ధిక పరిస్దితి బాగాలేకపోయినా ఎపి ప్రజల జీవనాడి కోసం సర్వం త్యాగం చేస్తున్న పోలవరం నిర్వాశితుల కోసం ఒక్క అడుగు ముందుకు వేసి మా జీవితాల్లోకి తొంగిచేసి మాకు న్యాయం చేయండి అనేది ఇక్కడి ప్రజల మనసులో ఉన్న భవన,వాస్త పరిస్దితితులు ప్రభతవార్త చింతూరు ద్వారా బాహ్యప్రపంచానికి తెలియాలి అన్న ఆకాంక్షతో వాస్త కధనం.

# గరీబ్రత్ ఎక్స్‌ప్రెస్ ఎల్‌హెబి కోచ్‌లతో నడుస్తుంది

విశాఖపట్నం,జూలై 22 ప్రభాతవార్త

ప్రయాణీకుల సౌకర్యం భద్రతను పెంపొందించే లక్ష్యంతో భారతీయ రైల్వేలు సికింద్రాబాద్ - విశాఖపట్నం-సికింద్రాబాద్ రోజువారీ గరీబ్రత్ ఎక్స్‌ప్రెస్‌ను ఆధునిక లింకేహాఫ్‌మన్ బుష్ (ఎల్‌హెచ్‌బి) కోచ్‌లుగా మార్చాలని నిర్ణయించారు. ఎల్‌హెచ్‌బి కోచ్‌లు వాటి అత్యుత్తమ రైడింగ్ సౌకర్యం, మెరుగైన భద్రతా ఫీచర్‌లు తోపాటు వేగం సామర్థ్యం కూడా ఎక్కువగా ఉంటుంది. దీంతో ప్రయాణకాలం కూడా తగ్గుతుంది. రైలు నెంబరు 1270 సికింద్రాబాద్ -విశాఖపట్నం గరీబ్రద్ ఎక్స్‌ప్రెస్ సోమవారం నుండి అమలులోకి వచ్చేలా ఎల్‌హెచ్‌బి కోచ్‌లతో మార్చబడింది. తిరుగు ప్రయాణంలో 12739 విశాఖపట్నం -సికిం ద్రాబాద్ గరీబ్రద్ ఎక్స్ ప్రెస్ ఈ నెల 23 మంగళవారం నుండి అమలులోకి వచ్చేలా ఎల్‌హెచ్‌బి కోచ్‌లతో నడపనున్నారు. కొత్త రేక్‌లో 183వ ఏసీ ఎకానమీ కోచ్‌లు తోపాటు 2 జనరేటర్ మోటర్ కార్లతోసహా 20 ఎల్‌హెచ్‌బి కోచ్‌లు ఉంటాయి.

# వైద్యసేవలు పొందుతున్న జనసేన వీరమహిళను పరామర్శించిన కూటమి నేతలు

రాజవొమ్మంగి, జూలై 22, ప్రభాతవార్త



టిడిపి జనసేన ఏర్పడినప్పటి నుండి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేసిన అడ్డతీగల మండలం బొడ్లంక గ్రామానికి చెందిన జనసేన వీర మహిళ సీతామహాలక్ష్మి రాజానగరం జియుఎల్ ఆసుపత్రిలో వైద్యసేవలను పొందుతున్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, రాజవొమ్మంగిజెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, జనసేన మండల అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులుతో బాటు కూటమి నేతలు సీతామహాలక్ష్మిని పరామర్శించారు. సీతామహాలక్ష్మి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని రాజేశ్వరి ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వంతల రాజేశ్వరి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, మండల జనసేన అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు, పళ్ళా అప్పారావు, కొచ్చా లోకేష్, అంకం రవికుమార్, పల్లి శ్రీనివాస్, వడుగుల శ్రీను, విఆర్వో సీతారపు నానాజీ, దూసరపాము సర్పంచ్ చీడి శివ పాల్గొన్నారు.

CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, DAADI SOMI NAIDU S/O DADI RAMU R/O 9-140, SUBHADRAYYAMMAPETA, TUNI, KAKINADA, changing my name from DAADI SOMI NAIDU to DADI SOMI NAIDU S/O DADI RAMU henceforth being called as DADI SOMI NAIDU for all purposes. (Ro.No.16363)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## నీటి మునిగిన నారుమడులను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



కసింకోట జూలై, 22, ప్రభాతవార్త

మండలంలోని కసింకోట వెదురుపర్తి ఎన్జీపాలెం జెడ్ తునికశింకోట మండల వ్యవసాయ అధికారిని స్వప్న మండలం లో వర్షాలు కారణంగా నీట మునిగిన వరి నారుమడులును, సోమవారం సందర్శించారు.కశింకోట , వెదురుపర్థి, బయ్యవరం,%చీ+% పాలెం, Z. తుని గ్రామాలలో వివిధ స్థాయిలలో నర్సరీలను గమనించారు మరియు ఇనుము లోపాన్ని గమనించారు. కొంత మేరకు ముంపునకు గురయిన నారుమడులలో ఉన్న అదనపు నీటిని రైతులు తీసివేసి, 5 సెంట్ల నర్సరీకి అన్నబేధీ మరియు నిమ్మ ఉప్పు పిచికారీ చేసి తర్వాత యూరియా 1 కేజీ మరియు ఎంఓపీ 1 కేజీని పిచికారీ చేయాలని సూచించారు.పాము పొడ తెగులు ఆశించిన నారుమడులకు ప్రోపికోనజోల్ -1 ml / నీటికి కలిపి పిచికారి చేయవలసినదిగా సిఫారసు చేశారు.నీరు బయటకు వెళ్ళని నారుమడులను నష్టం కింద పరిగణించి పై అధికారులకు తెలియజేశారు. అధికారులు నుంచి అదేశములు వచ్చిన తరువాత తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని రైతులతో చెప్పారు.ఎవరైతే రైతులు పూర్తిగా నారుమడిని నష్టపోయారో,వారి నుంచి మరల విత్తనములు వేసుకోవడానికి కావలసిన విత్తన రకముల సమాచారం సేకరించడం జరుగుతుంది.%చీ+% పాలెం గ్రామం లో RARS శాస్త్రవేత్త KV రమణమూర్తి గారు, కృషి విజ్ఞాన కేంద్రం కొండెంపూడి శాస్త్రవేత్త రాజ్ కుమార్ , జిల్లా వనరుల కేంద్రం నుంచి విజేత మునిగిన నారుమడులు పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగినది.

## గ్రామాల్లో శానిటేషన్ పనులు ముమ్మరం చేయండి : డిపిఓ శిరీష రాణి





నక్కపల్లి, జూలై, 22, ప్రభాతవార్త

తుఫాను కారణంగా గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి అనారోగ్య పరిస్థితి ఎదురు కాకుండా ఉండేందుకు తక్షణమే శానిటేషన్ పనులను చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి మండల స్థాయి అధికారులకు సచివాలయ సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. సోమవారం మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామంలో బద్దివీధిలో రోడ్డుపై నిలిచిపోయిన మురుగునీరు పరిస్థితి పై నేరుగా ఆమె జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశీలించారు. కార్యదర్శి పివిపి రాజశేఖర్ మురుగునీరు నిల్చు ఉండే పరిస్థితులను ఆమెకు వివరించారు. దీని విషయమే కోర్టులో కేసు నడుస్తుందని చెబుతూ తక్షణ చర్యలో భాగంగా ఇంజన్లు పెట్టి ఈ మురుగునీరుని బయటికి తొలగిస్తున్నామని చెప్పారు. స్పందించిన డిపిఓ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కోర్టులో వివాదం తీరే లోపల చర్యలు చేపట్టాలని ఎండిఓ వి. శ్రీనివాసరావు, యు పి ఆర్ డి సత్యనారాయణ, పంచాయితీ సర్పంచ్ గాలంక చంద్రరావు లతోపాటు అధికారులకు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తక్షణమే గ్రామాల్లో శానిటేషన్ చేసి త్రాగునీటి ట్యాంకులు శుభ్రపరిచి ఫ్లోరినేషన్ చేయాలని ఎక్కడ కూడా మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఏవో దెందుకూరు సీతారామరాజు గతంలో బద్దివీధి సమస్యను ఆమెకు తెలియజేశారు.

## గిరిజన మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలి

**జిల్లా కలెక్టర్‌ను కోరిన టిడిపి డివిజన్ నాయకులు, సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి**

**మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని సూచన**





ముంచంగిపుట్టు, జూలై, 22, ప్రభాతవార్త

గడచిన కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలం దారెల పంచాయితీలో గల గిరిజన మత్స్యకారుల బోట్లు కొట్టుకుపోవడం తో విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకులు సర్పంచ్ పాండురంగ స్వామి సోమవారం పెద్ద పేట గ్రామానికి చేరుకొని గిరిజన మత్స్యకారులతో సమావేశమయ్యారు వర్షం వల్ల మత్స్య గెడ్డలో కొట్టుకుపోయిన బోట్లను పరిశీలించారు. మత్స్యకారులు ఉండగానే జిల్లా కలెక్టర్కు ఫోన్ చేసి మత్స్యకారుల ను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మాచ్ ఖండ్ నది ఒడ్డున నది పరివాహక ప్రాంతంలో వందలాది మంది మత్స్యకార కుటుంబాలు ఉన్నాయని గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయం లోనే వారికి వలలు చేప పిల్లలు బోట్లు ఇవ్వడం జరిగిందని మత్స్య గెడ్డను నమ్ముకుని జీవనం సాగిస్తున్న మత్స్యకార గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ఖచ్చితంగా సాయం అందేటట్టు చేస్తామని తెలుగుదేశం డివిజన్ నాయకులు సర్పంచ్ పాండురంగ స్వామి హామీ ఇచ్చారు, సర్పంచ్ కలెక్టర్ కు సమస్యలు వివరించడంతో హుటా హుటిన మండల తహసిల్దార్ గ్రామానికి చేరుకొని వర్షం వల్ల నష్టపోయిన గిరిజన మత్స్యకారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు నష్టపోయిన వారి పేర్లను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని ఎమ్మార్వో హామీ ఇచ్చారని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆర్ఐ వీఆర్వో సెక్రెటరీ టిడిపి నాయకులు సిహెచ్ గోపాలం రామకృష్ణ సునదోర్ ఎంపిటిసి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలో యువకుడు గల్లంతు?

**ఆచూకీ కై పోలీసులు గాలింపు.**



కొయ్యూరు, జూలై, 22, ప్రభాతవార్త

మండలంలోని శరభన్నపాలెం గ్రామానికి చెందిన యువకుడు రీమేల జయవర్ధన్ (22) ఈ ఆదివారం సాయంత్రం శరభన్నపాలెం కాలువ లో దిగి గల్లంతు అయ్యినట్టు కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీస్, రెవిన్యూ అధికార్లు గాలింపు చర్యలు చేపట్టారు.వివరాలు ఇలా ఉన్నాయి. శరభన్నపాలెం నకు చెందిన రీమల జయవర్ధన్ (22)అనే యువకుడు ఆదివారం సాయింత్రం నుంచి కలిపించలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారమే విశాఖ నుంచి స్వగ్రామం శరభన్నపాలెం వస్తున్నాడని, ఇంటికి వచ్చే క్రమంలో మార్గ మధ్యలో పెదమాకవరం వాగుపై వంతెన కొట్టుకుపోవటంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీనితో ఆ యువకుడు ఇంటికి రాలేని పరిస్థితి తో ఎక్కడ కైనా చేరడా?లేక ఏమయింది? తెలియరాలేదని కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు. జయవర్ధన్ ఆచూకీ కై వెతికినా ఫలితం లేదని పేర్కొన్నారు.దింతో పోలీసులకు పిర్యాదు చేయటం తో ఎస్ ఐ రామకృష్ణ,తహసీల్దార్ రాజేశ్వరావు పర్యవేక్షణ లో గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రం 6.30 గంటల సమయంలో ఆచూకీ గల్లంతైన యువకుడి సెల్ ఫోన్ మాత్రం రాత్రి 10 గంటల వరకు రింగ్ అయ్యి, అటుపై స్విచ్ ఆఫ్ అవడంపై కొయ్యూరు ఎస్ఐ రామకృష్ణ విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## కన్నుల పండువగా స్వామి వారి పవిత్రోత్సవాలు



అనకాపల్లి, జూలై, 22, ప్రభాతవార్త

దేవుని గుమ్మం శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పవిత్ర ఉత్సవాలు సోమవారం కన్నుల పండువగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం విజయబాబు, పులఖండం గిరిబాబు ఆధ్వర్యంలో ఆలయ మండలంలో వేద పండితులు స్వామి వారికి ఉదయం సుప్రభాత సేవ, ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు, హోమాలు, స్వామివారి వేదసేవ ఘనంగా జరిగింది. ఆలయ మండపంలో (1001) లోకోత్తర సహస్ర కలశాలతో,108 అష్టోత్తర కలశములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని, శ్రీ గౌరీ అన్నమాచార్య సంకీర్తనలు పాడిన అన్నమయ్య సంకీర్తనలు శాస్త్రీయ నృత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి రాజు సులోచన, ఆలయ పర్యవేక్షకులు సకల గోవిందరావు, పులఖండం ప్రసాద్ బాబు, పులఖండం రాజేష్ బాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా అమ్మవారి సాకాంబరి ఉత్సవాలు

**అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు**



పాడేరు, జూలై, 22, ప్రభాతవార్త

ఆషాఢ మాసం పురస్కరించుకొని పాడేరులో అతి పురాతన మందిరమైన శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయమునందు లోక కళ్యాణార్ధం అమ్మవారి శాకంబరి ఉత్సవాలు అత్యంత వైభవంగా సోమవారం ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలం ఆధ్వర్యంలో నిర్వహించారు.శ్రీ ఉమా నీలకంఠేశ్వర ఆలయ%శ% నందు ఉన్న వివిధ దేవతామూర్తులకు కాయగూరలు పండ్లతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారి స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. భారీ వర్షం లోను విశేషంగా భక్తులు తరలివచ్చారు. ప్రసాద పంపిణీ మధ్యాహ్నం 12 గంటల నుంచిభక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు ఆలయ ధర్మకర్త కొత్తగుళ్ల సింహాచలం నాయుడు, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, కొట్టగుళ్ల రామారావు, పోతురాజు, పలాస బాలన్న, దేశిది బాబురావు రూబీ మధు , గంగ పూజారి శివ, కోడి రామ నాయుడు, శివరాత్రి శ్రీనివాస్ కుమార్, బొడ్డు ముఖంతరం, యాదగిరి శ్రీను, ధర్మారావు, నాకు దిలీప్, వంతిని బా రాజు బాబు, ప్రభాకర్, రాము, బొంగిని రమణ, కోటి బాబు నాయుడు, బెహరా నాని, కోనే శివ, పాల్గొన్నారు.

## వృత్తిరీత్యా నిబద్ధతకు ఎల్లప్పుడూ ప్రజల మన్ననలు



మాకవరపాలెం, జూలై, 22, ప్రభాతవార్త

వృత్తిరీత్యా నిబద్ధతకు అనుకూలంగా నిజాయితీగా పనిచేసిన అధికారికి ప్రజలు ఎప్పుడు బ్రహ్మరథం పడతారని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామ నాయుడు అన్నారు. ఈ మేరకు సోమవారం బదిలీపై వెళుతున్న తాసిల్దార్ మురళీమోహన్‌రావుకు అధికారులు ప్రజా ప్రతినిధులు ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా తాసిల్దారిగా వచ్చిన మురళీమోహన్‌రావు ఎన్నికల తో పాటు మండలంలోని రెవెన్యూ సంస్థలను తక్షణ సమయంలోనే ప్రణాళికాబద్ధ క్రమంలో పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఎంత కాలం పని చేశావు అన్నది ప్రధాన న్యాయం కాదని ప్రజలకు ఎంత మేరకు ఉపయోగపడిటే దిశగా పనిచేశామన్నది ఉద్యోగ ప్రధాన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ మురళీమోహన్‌రావుకు రెవిన్యూ సిబ్బందితోపాటు మండలంలోని ప్రజాప్రతినిధులు సాలువుతో సత్కరించి ఘనంగా వీడ్కోలు తెలిపారు. నూతన గ్రహీత మురళీమోహన్ మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలో పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శంకర్రావు ఎస్ఐ పి. రామకృష్ణారావు ఎంపీడీవో చంద్రరావు టిడిపి నాయకులు సీరం రెడ్డి వెంకట చినబాబు బబ్బుల రెడ్డి వెంకటరమణ దూలపు వెంకటగిరి పోతల రాంబాబు టిడిపి నాయకులు ఎర్ర తాతబాబు,సిద్దా బత్తుల శ్రీను ఎంఈఓ మూర్తి ఈవోపీఆర్ సీతామహాలక్ష్మి మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులు వీఆర్ఏలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగవైకల్యంతో బాధపడుతున్న యువతికి వీల్ చైర్ అందజేత



భీమునిపట్నం జూలై, 22, ప్రభాతవార్త

స్థానిక మండలం జీవీఎంసీ 1వ వార్డు పరిధిలో పాత 7వ వార్డు గణేష్ థియేటర్ లైన్లో అంగవైకల్యంతో బాధపడుతున్న సుశీల అనే యువతి కి జీవీఎంసీ 1వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి పరిమి భువనేశ్వరి ,తాతా రవి వీల్ చైర్ అందజేశారు.. ఈ కార్యక్రమంలో అక్కడ నివసిస్తున్న స్థానికులు జనసేన పార్టీ నాయకులు , వీర మహిళలు, కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ గ్రామాల పరిధిలో ఏర్పాటు చేయాలి కాంగ్రెస్ డిమాండ్ (నక్కపల్లి ప్రభాతవార్త) ప్రభుత్వం సి ఆర్ జెడ్ పరిధి పెంచుతూ ఏర్పాటు చేయనున్న ప్రజాభిప్రాయ సేకరణ ఎంపిక చేసిన ఆయా గ్రామాల పరిధిలోనే ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ స్థానిక విలేకరులకు తెలిపారు . ప్రభుత్వం ప్రజలకు సరైన సమాచారం లేకుండా జిల్లా పరిధిలోని తీర ప్రాంత మండలాల్లో అనేక గ్రామాలను దీని పరిధిలోకి తీసుకువస్తూ మంగళవారం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సక్రమమైనది కాదని. దీనివలన కొందరికి మాత్రమే సమాచారం ఉంటుంది తప్ప ఉపయోగం ఉండదని గ్రామాల్లో పెడితే ప్రజలు తమ అభిప్రాయాలను తెలిపే అవకాశం ఉంటుందని అన్నారు.

## నేలకొరుగుతున్న చెట్లు - విద్యుత్ శాఖ అధికారులకు తప్పని పాట్లు

**33 కేవీ లైన్లో వృక్షాన్ని తొలగించి విద్యుత్ పునరుద్ధరించిన విద్యుత్ శాఖ సిబ్బంది**



గూడెం కొత్తవీధి, జూలై, 22, ప్రభాతవార్త

వాతావరణం లో మార్పులు కారణంగా గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు విద్యుత్ శాఖ సిబ్బందికి తిప్పలు తప్పడం లేదు.పలుచోట్ల పెద్ద పెద్ద వృక్షాలు నేలకొరుగుతుండడంతో ప్రజలకు విద్యుత్ అంతరాయం ఉండరాదనే భావనతో తక్షణమే స్పందిస్తూ వృక్షాలను తొలగిస్తూ విద్యుత్ పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నారు. ఆదివారం రాత్రి 12 గంటలకు జీకేవీది మండల పరిధిలో 33 కేవీ విద్యుత్ సరఫరా లైన్లో భారీ వృక్షం పడిపోవడంతో జీకేవీది,దారకొండ,దుప్పుల వాడ పంచాయితీ పరిధిలో గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పరిస్థితిని గమనించిన విద్యుత్ శాఖ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. వర్షాకాలం కావడంతో ప్రతిరోజు ఇదే తరహాలో వృక్షాలు కులుతున్నప్పటికీ ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా పునరుద్ధరించే కార్యక్రమాలు చేపడుతున్న విద్యుత్ శాఖకు పలువురు అభినందనల వెలువ కురిపిస్తున్నారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఎక్కడ ఎదురైనా తమకు సమాచారం అందించాలని మండల విద్యుత్ శాఖ అధికారి ప్రభాకరరావు,జీకేవీది విద్యుత్ శాఖ సిబ్బంది తెలిపారు.

## ఉక్కునగరం సెక్టర్-6లో భారీ కొండచిలువ

**భయాందోళనలో నివాసితులు - చాకచక్యంగా పట్టుకున్న స్నేక్ సేవర్ కిరణ్**



గాజువాక, జూలై, 22,ప్రభాతవార్త

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో పాముల బెడద కూడా చాలా చోట్ల ప్రజల్ని భయాందోళనకు గురిచేస్తోంది. విశాఖ ఉక్కునగరం సెక్టర్-6,క్వార్టర్ నంబర్-106 %ూ% లో డిజిఎం మిశ్రా కుటుంబం నివసిస్తోంది. సోమవారం సాయంత్రం ఇంటి పెరట్లో భారీ కొండచిలువన చూసిన కుటుంబ సభ్యులు భయంతో ఇంట్లో దాగున్నారు. వెంటనే స్నేక్ సేవర్ రొక్కం కిరణ్ కు సమాచారం అందించారు. అతను అక్కడికి చేరుకొని బోరున వర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా పెరట్లోకి వెళ్లి ఓ పాదులో చిక్కుకొని ఉన్న కొండచిలువను అతి సాహసంతో పైకి తీశారు. ఆ సమయంలో కొండచిలువ అతన్ని కూడా చుట్టుకుంది. అతి కష్టంపై దాన్ని బయటకు తేవడంతో ఇరుగుపొరుగు వాళ్ళంతా ఊపిరి పీల్చుకున్నారు. కిరణ్ సహసాన్ని డిజిఎం ఈ సందర్భంగా అభినందించారు.

## మంత్రి గుమ్మడి సంధ్యారాణి దృష్టికి గిరిజన సమస్యలు

**పరిష్కరించాలని సివేరి దొన్ను దొర వినతి**



అరకులోయ, జూలై, 22, ప్రభాతవార్త

రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సివేరి దొన్ను దొర వినతి పత్రం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ని కోరారు. సోమవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి టిడిపి నాయకులతో కలిసి గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సివేరి దొన్ను దొర గిరిజన సమస్యలను పరిష్కరించాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ని కోరారు. గత 20 ఏళ్లగా ఏజెన్సీలో జిసిసి డ్రైవర్లుగా పని చేస్తున్న వారికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా గిరిజన గ్రామాల్లో నెలకొన్న ఇతర సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రం ద్వారా సివేరి దొన్ను దొర కోరారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యా రాణి తో పాటు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## వి.ఆర్.పురంలో జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ పర్యటన



వి.ఆర్.పురం, జూలై, 22, ప్రభాతవార్త

గోదావరి వరద మంపులో చిక్కుకున్న వి.ఆర్.పురం మండలంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ పర్యటించారు. జలమార్గం ద్వారా వి.ఆర్.పురం చేరుకున్న కలెక్టర్, స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సంభందిత శాఖల అధికారులతో సమావేశం అయ్యారు. వరద ముంప్పు పొంచి ఉన్న గ్రామాల్లోని ప్రజలను, ఖాళీ చేపించి పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లోని వరద బాధితులకు బియ్యం, పప్పులు, కూరగాయలు, టార్పాలిన్ కవర్లు, మంచి నీరు సరఫరా చేయాలన్నారు. వరద విపత్తు ఏస్థాయిలో వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, ఎక్కడ ఆస్తి, ప్రాణ నష్టం జరగ కుండ పగడ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా వరద బాధితుల కోసం కేటాయించిన మినీ గురుకులం, కస్తూరిభా గాంధీ గురుకుల పాఠశాలను సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి నుండి అన్నవరం చప్టను సందర్శించి,చప్ట పటిష్ఠంగా లేని దృష్ట్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా చూడాలేని చెప్పారు. పర్యటనలో కలెక్టర్ వెంట చింతూరు ఐటిడిఎ పిఒ కావూరి చైతన్య, రంపచోడవం ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే, రంపచోడవం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్, పోలవరం ప్రాజక్ట్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ అంబేద్కర్, స్థానిక జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, మాజీ బాలల హక్కుల కమీషన్ సభ్యులు, ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టర్ కు శ్రీరామగిరి వరద బాధితుల సమస్యలను వివరించిన సర్పంచ్..**

శ్రీరామగిరి గ్రామ సర్పంచ్ పులి సంతోష్ కుమార్, శ్రీరామగిరి, చొక్కనపల్లి ఎస్.టి (కోయ) గుంపు వరద బాధితుల సమస్యలను కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ కు వివరించారు. గడిచిన మూడు రోజులుగా ఆ గ్రామాల ప్రజలు గుట్టల పై తలదాచుకుని పడుతున్న బాధలను చెప్పారు. వరదల్లో చిక్కుకున్న కన్నాయిగూడెం, కల్తునూరు, గ్రామాలకు బోట్లు ఏర్పాటు చేసి, ప్రజలకు బియ్యం, పప్పులు, నూనెలు, దోమతెరలు, టార్పాలిన్ కవర్లు అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన కలెక్టర్ ప్రజలకు ఎక్కడ, ఎలాంటి కష్టం, లోటు రానివ్వమని హామి ఇచ్చారు. కలెక్టర్ ని కలిసిన వారిలోసి.పి.ఎం నాయకులు పూనెం సత్యనారాయణ, సోయం చినబాబు, పూసం రవివర్మ తదితరులు ఉన్నారు.

## వరద ప్రాంతాల్లో పర్యటించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు



పాడేరు, జూలై, 22, ప్రభాతవార్త

గత 10 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మన్యంలో వాగులు,వంకలు,గెడ్డలు పొంగి ప్రహహిస్తు ప్రమాదంగా మారడమే కాకుండా పలు లోతట్టు గిరిజన గ్రామాలకు రవాణా తో పాటు గిరిజనుల రాకపోకలు స్తంభించుకు పోయాయి.సోమవారం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు పాడేరు మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్బంగా రాయిగెడ్డ,మత్యగెడ్డ పై ప్రమాధకరంగా ప్రవహిస్తున్న వరద నీటిని పరిశీలించారు.అలాగే నీట మునిగిన నాట్లు వేసే వారి పంట పొలాలను పరిశీలించారు.అలాగే గెడ్డలు ఉదృతంగా ప్రవహించడంతో పలు గ్రామాలకు స్తంభించిన రవాణా రాకపోకలపై అయాగ్రామాల గిరిజనులతో బొర్రా నాగరాజు మాట్లాడుతూ వరద ఉదృతి తగ్గిన తర్వాత రాకపోకలు సాగించాలని వరదలపై అప్రమత్తంగా ఉండాలని నాగరాజు సూచించారు.భారీ వర్షాలకు నష్టపోయిన గిరిజనులకు అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని అయన హామీ ఇచ్చారు.ఈయన వెంట బిజెపి నాయకులు కుడుముల వెంకటరమణ,తెలుగు యువత నాయకులు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు అందని రేషన్ బియ్యం-పట్టించుకోని అధికార యంత్రాంగం

**పంచాయితీ ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నానంటూ సీలేరు సర్పంచ్ ఆవేదన**

**తక్షణమే అల్లూరి జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలి**



గూడెం కొత్తవీధి, జూలై, 22, ప్రభాతవార్త

ఓట్లు వేసి గెలిపించిన పంచాయితీ ప్రజలకు తాను న్యాయం చేయలేకపోతునంటూ ఓ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.సీలేరు పంచాయితీ పరిధిలో 1002 రేషన్ కార్డుల లబ్ధిదారులు ఉండగా సుమారు 336 కుటుంబాలకు గత రెండు నెలలుగా రేషన్ పంపిణీ జరగడం లేదని తాను పంచాయితీ సర్పంచ్ గా ప్రజలకు ఎలా సమాధానం చెప్పాలో అర్ధం కావడం లేదని వాపోయాడు.రేషన్ పంపిణీ చేసే అధికారులు సిబి ఉండిపోయిందంటూ సాకులు చెబుతున్నారని సిబి ఉంటే రేషన్ దుకాణాలలో బియ్యం ఎలా మాయమవుతుందో సమాధానం చెప్పాలన్నారు. పంచాయితీ పరిధిలో రేషన్ పంపిణీకి సంబంధించిన అవకతవకల విషయమై సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని పేదవారి కడుపు కొట్టి రేషన్ బియ్యం పక్కదారి పట్టించడం సమంజసం కాదన్నారు. రేషన్ పంపిణీలో అవకతవకలపై అల్లూరి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు విచారణ చేపట్టాలని లేకుంటే పంచాయితీ ప్రజలకు తీరని నష్టం వాటిల్లుతుందని అధికారులకు విన్నవించుకున్నారు.

## గిరిజన ప్రాంతంలో పాఠశాల వసతీగృహాల్లో హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలను

# తక్షణమే నియమించాలి

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి ఇచ్చిన హామీ అమలు చేయాలి**

**ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు కొర్ర, త్రినాథ్, ఎంఎం. శ్రీనుల డిమాండ్**



ముంచంగిపుట్టు, జూలై, 22, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ అసిస్టెంట్ నియమించాలనీ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు కొర్ర.త్రినాథ్,ఎంఎం శ్రీను డిమాండ్ చేశారు, సోమవారం వివిధ పాఠశాలల నుండి ముంచంగిపుట్టు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన విద్యార్థులతో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు కొర్ర త్రినాథ్ ఎంఎం శ్రీను కలిసి మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల వసతి గృహాల్లో పని చేస్తున్న హెల్త్ అసిస్టెంట్లను, ఏఎన్ఎం లను వైసీపీ ప్రభుత్వం తొలగించిందని,పాఠశాలలో విద్యార్థులకు అనారోగ్య సమస్యలు వస్తె చూసే నాధుడే లేకుండపోయారని,దానితో ప్రతి ఏడాది పదుల సంఖ్యలో విద్యార్దులు మరణించారని, ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం స్పందించి పాఠశాల వసతీ గృహాల్లో హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎం లను వెంటనే నియమించాలని వారు కోరారు. ఇటీవల గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి. సంధ్యారాణి త్వరలోనే నియామకాలు చేపడతామని ప్రకటించా రన్నారు. గిరిజన మంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకుని వెంటనే నియమకాలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు.ఈ మధ్య కాలంలో భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయని ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని తక్షణమే నియామకాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.,లేదంటే విద్యార్దులు,విద్యార్థుల తల్లి తండ్రులతో ఉద్యమం చేయక తప్పదనీ వారన్నారు.

## వరద ప్రాంతాలలో జామాల్ ఖాన్ పర్యటన



ఎటపాక, జూలై, 22, ప్రభాతవార్త

వరద ముంపుప్రాంతాలైనా చింతూరు, వీ ఆర్ పురం, కూనవరం, ఎటపాక మండలంలోని లోని నేల్లిపాక లోగోదావరీ వరద ను టీడీపీ మండల అద్యక్షులు పుట్టి రమేష్ , టీడీపి నాయకులు , ఆయుర్వేద వైద్యులు జామా ల్ ఖాన్ పరిశీలించారు. వరదల పై అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని సూచించారు. వరద ముప్పు పొంచివున్నందున, ఎప్పటికప్పుడు అదికారులు ఇచ్చే సమాచారాన్ని దృష్టిలో పెట్టుకొని అప్రమత్తం గా ఉండాలన్నార ముంపు వాసులని ఆదుకునేందుకు మన నియోజ వర్గ ఎమ్మెల్యే శిరీష దేవి అందుబాటులో ఉంటారని, ప్రభుత్వం గోదావరి ముంపు వాసూలని ఆదుకుంటుందని , గోదావరీ వరదలకు భయభ్రాంతులకు గురికావద్దని పేర్కొన్నారు.

## వరద బాధితులకు అధికారులు అండగా నిలవండి

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**



పాడేరు, జూలై, 22, ప్రభాతవార్త

వరదలతో బాధపడుతున్న ప్రజలకు అధికారులు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. జిల్లా అధికారులతో వరద సహాయక చర్యలపై సోమవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసినందున ముంపుకు గురవతున్న గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. 13 వేల టార్పాలిన్లు పంపిణీ వేస్తున్నామని వరద సమస్య తీరాక టార్పాలిన్లు తిరిగి తీసుకోవాలని పేర్కొన్నారు. 10 బోర్ వెల్స్ మంజూరు చేయగా నాలుగు బోరువెల్స్ పేసారని మిగిలినవి వేగంగా నిర్మించాలని తెలియ జేసారు. రేపు సామాయిల్ వస్తోందని ప్రణాళికా బద్ధంగా పంపిణీ చేయాలని అన్నారు. 45 బోట్లు సేకరిస్తున్నామని, అవసరమైన చోటుకు వెంటనే పంపించాలని చెప్పారు. పునరావాస కేంద్రాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కూనవరం నోడల్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ మండలంలో ఐదు జనరేటర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు జిల్లా కలెక్టర్కు వివరించారు. భద్రాచలం నీటి స్థాయిలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పునరావాస కేంద్రాల ఏర్పాటు పై సంతృప్తి వ్యక్తం చేసారు. కమ్యూనికేషన్ వ్యవస్థపై తగిన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో చింతూరు ,ఎటపాక తాహశీల్దారులు, ఎంపిడి ఓలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకోండి

**ప్రభుత్వాన్ని కోరిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర**



ముంచంగిపుట్టు, జూలై, 22, ప్రభాతవార్త

భారీ వర్షాల కారణంగా ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజలు భారీగా నష్టపోయారని వారిని వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి జల్లిపల్లి సుభద్ర సోమవారం ఒక ప్రకటనలో కోరారు. భారీ వర్షాలు కారణంగా మూడు జిల్లాలలోనూ చాలా పంటలు నీటమునిగాయని అనేక ఇల్లు నేలమట్టమయ్యాయని అల్లూరి సీతారామరాజు జిల్లాలో గ్రామాలకు గ్రామాలే సంబంధాలు తెగిపోయే పరిస్థితిలో ఏర్పడ్డాయని తెలిపారు. నీటమునిగిన పంటలను రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి త్వరితగతిన పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ముఖ్యంగా వరి, చెరకు పంటలు అనకాపల్లి జిల్లాలోనూ, అల్లూరి సీతారామరాజు జిల్లాలో వరి, పసుపు, వేరుశనగ వంట పంటలకు తీవ్ర నష్టం ఏర్పడిందని తెలిపారు. గిరిజన ప్రాంతంలో భారీ వర్షాల వల్ల, వర్షాల సమయంలో సంభవించిన పిడుగుపాటు వలన అనేక మేకలు, గేదెలు, ఆవులు మృతి చెందాయని ఇన్సూరెన్స్ తో సంబంధం లేకుండా పశుసంపదను నష్టపోయిన ప్రతి ఒక్కరినీ పరిహారం ఇచ్చే ఆదుకోవాలని కోరారు. గేదెకు రూ.లక్ష, ఆవుకు రూ.80 మేకకు ఒక్కొక్క దానికి రూ.20వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి పంటకు ఎకరానికి రూ.50 వేలకు తగ్గకుండా పరిహారం అందించాలని కోరారు.

**అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు**

అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సుభద్ర ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. మరో రెండు రోజులు పాటు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ హెచ్చరిక నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో ఏమైనా సమస్యల తలెత్తితే సమీపంలో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులకు సంప్రదించాలని తెలిపారు.

## పలు రహదారులు జల దిగ్బంధం....



ఎటపాక, జూలై, 22, ప్రభాతవార్త

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి వరదలు వచ్చి మండల పరిధిలోని పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. కన్నాయి గూడెం గట్టు గూడెం, రాయన పేట, వీరాయి గూడెం,నెల్లి పాక, నందిగామ మురుమూరు, పొలిపాక తదితర గ్రామాల్లో రహదారుల పైకి వరద నీరు చేరి రాకపోకలు స్తంభించిపోయాయి.దీనితో వాహనాలు రోడ్డు పై ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. స్థానిక అధికారులు లోతట్టు ప్రాంత వాసులను అప్రమత్తం చేసి పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ప్రభుత్వం వరద బాధితుల ను అన్ని విధాల ఆదుకోవాలి అని మండల వాసులు కోరుతున్నారు.

# అర్జీలు సత్వరమే పరిష్కారం కావాలి


9లో

పీజీఆర్ఎస్‌కు 189 వినతులు : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

# విద్యుత్ ప్రమాదాలను అరికడదాం..

**ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ ఎల్.మహేంద్రనాథ్ వెల్లడి**



విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

విద్యుత్ భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ప్రమాదాలను నివారిద్దామిని విద్యుత్ వినియోగదారులకు ఏపీఈపీ డీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎల్.మహేంద్రనాథ్ పిలుపునిచ్చారు. భారీ వర్షాలు గాలులు ఉన్నప్పుడు ప్రజలు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తుఫాన్ సమయంలో మీ ఇంటి గృహోపకరణాల స్విచ్‌లను ఆఫ్ మోడ్లో ఉంచాలని ఇంటి లోపల కరెంటు స్వీచ్ బోర్డులో స్విచ్‌లను మిగతా 9లో



సోమవారం నుంచి ప్రారంభమైన శాసనసభ సమావేశాలలో భాగంగా ముందు రోజు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ శాసనసభ స్పీకర్, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడును తన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లిన దృశ్యం (నక్కపల్లి- ప్రభాతవార్త)

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు

# జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలి

**జిల్లా అధికారులకు దిశా నిర్దేశం -ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 175 వినతులు**


9లో

# హెల్మెట్ ధరించకపోతే ఉపేక్షించం..

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలే -శిరస్త్రాణంతో ప్రాణాలకు రక్షణ -నెక్స్ట్ జెన్ఎం పరివహన్ యాప్ ద్వారా చలానాలు తెలుసుకోవచ్చు -ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు**


9లో

# ఇన్‌స్పైర్ మనక్ గోడపత్రిక ఆవిష్కరణ



9లో

మూడు జిల్లాల న్యాయమూర్తులకు

# మధ్యవర్తిత్వంపై శిక్షణ కార్యక్రమం



విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల న్యాయమూర్తులకు మద్యవర్తిత్వంపై 40గంటల శిక్షణా కార్యక్రమం స్దానిక నూతన శిక్షణా కార్యక్రమం స్దానిక నూతన కోర్టుల సముదాయ భవనంలో సోమ వారం ఉదయం ప్రారంభమయ్యింది. ఈకార్యక్రమంలో ఆలపాటి గిరిధర్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట అండ్ సెషన్స్ జడ్జి, విశాఖ, జునైత్ అహ్మద్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీకాకుళం, బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట అండ్ సెషన్స్ జడ్జి విజయనగరం మిగతా 9లో

తుఫాను వీడిందా..

# విశాఖ తెప్పరిల్లిందా..

**కొన్ని స్కూళ్లు సెలవు మిగిలినవి యధావిధే -4వ రోజు 28 మి.మీ. వర్షపాతం నమోదు -కూరగాయల ధరలు నింగిలోనే..**


9లో

ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌ని

# మర్యాదపూర్వకంగా కలిసిన సుందరపు విజయ్‌కుమార్



విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజకవర్గం పరిధిలో సిహెచ్ సిపిహెచ్‌సి హాస్పిటల్ పనితీరు సంబంధిత బెడ్స్ పెంచే విధంగా అన్ని సదుపాయాలు కలి గించే విధంగా ఎలమంచిలి సిహెచ్‌సి పై నిధులు మంజూరు చేయవలసిందిగా ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ని ఎలమంచలి శాషన సభ్యులు సందరపు విజయకుమార్ సెక్రటేరి యట్ చాంబర్ నందు కలసి సమస్యలపై వివ రించారు. మంత్రి సత్యకుమార్ సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరగా వచ్చి చూసి ఏర్పాటు చేసే విధంగా సానుకూలంగా స్పందించారు.

# మా బలం మాకుంది..

**మేమెలా గెలుస్తామో మీరే చూడండి -స్థాయి సంఘం ఎన్నికలు, కౌన్సిల్ సమావేశం విషయమై ఇన్‌చార్జ్ కమిషనర్‌ని కలిశాము.. -వినతి పత్రం కూడా ఇచ్చాము -వైఎస్పీ డిఎంలు జియ్యని కట్టమూరి ఫ్లోర్‌లీడర్ బాణాల**


9లో

గిరిప్రదక్షణలో భక్తులకు

# ప్రమాదం జరగకూడదనే విద్యుత్ నిలిపివేత

**జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు వెల్లడి**

మధురవాడ/సింహాచలం, జూలై 22, ప్రభాతవార్త

సింహాచలం గిరిప్రదక్షిణలో భాగంగా కమాండ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ ఈఈ పెందుర్తికి అడవివరం కూడలిలోనే రామాలయం సమీపంలో విద్యుత్ వైర్లు తెగిపోయినట్లు పోలీస్ శాఖ నుంచి సుమారు 18.42గంటలకు సమాచారం అందింది ప్రమాదం జరగకుండా ఉండడానికి ఆ ప్రాం తానికి విద్యుత్ సరఫరా చేసే 11కెవి సింహాచలం, 11కెవి పుష్కరిణీ ఫీడర్‌లను ట్రిప్ చేయడం జరిగిం దని జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు ఈసందర్భం గా ఆయన వివరిస్తు తమ డిపార్టుమెంట్ సిబ్బంది ఆ ప్రాంతమంతా తనిఖీ చేసి కంప్లెంట్ చేసిన పోలీస్ శాఖ వారిని సంప్రదించగా వారు డిఆర్‌టిఎస్ రోడ్డులో వున్నా జివిఎంసీకి చెందిన వీధి లైట్ హోల్ షాక్ కొడుతుందని తెలియజేశారు. అక్కడ ఏ విధమైన కండక్టర్ కట్ అవ్వలేదు అని తమ సిబ్బంది గుర్తించామని తెలిపారు. జీవీఎంసీకి చెందిన బిఆర్‌టిఎస్ సెంట్రల్ లైటింగ్ జిఐ హోల్ ఇన్సూలేషన్ సరిగా చేయకపోవడంతో షాక్ మిగతా 9లో

# జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి 37 ఫిర్యాదులు



9లో

రుణాల మంజూరులో

# బ్యాంకర్లు నియమ నిబంధనలు పాటించాలి



డీఆర్‌డీఏ పీడీ శచీదేవి

అనకాపల్లి, జూలై 22, ప్రభాతవార్త

డ్వాక్రా రుణాల మంజూరు విషయంలో బ్యాంకర్లు నియమ నిబంధనలు పాటించాలని డీఆర్‌డీఏ పీడీ శచీదేవి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో వివిధ బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల డ్వాక్రా రుణాల విషయంలో జరిగిన అవకతవకలపై తాము దృష్టి సారించామని దీనిలో భాగంగా బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మహిళలను మిగతా 9లో

ప్రజాభిప్రాయ సేకరణ

# ఎంపికైన గ్రామాల్లోనే ఏర్పాటు చేయాలి : వీసం డిమాండ్


9లో

జీవీఎంసీ స్థాయీ సంఘం

# ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ


9లో

**జీవీఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

విశాఖ సిటీ పోలీస్

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 81 ఫిర్యాదులు



9లో

# జీవీఎంసీ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 56 వినతులు

**నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి**


9లో

# కన్న కూతురిపై లైంగిక దాడి

**నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష**


9లో

**అదాని గంగవరం పోర్టులో భారీ అగ్ని ప్రమాదం** 8లో

కమిషనర్ శంఖబ్రత పర్యవేక్షణలో

# గిరిప్రదక్షిణ విజయవంతం

**సిబ్బందిని అభినందించిన సీపీ**




9లో

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన టిడిపి నేత మల్లికార్జున్ రావు



వి.ఆర్.పురం, జూలై, 22, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు జంగాల మల్లికార్జున్ రావు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అమరావతిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పోలవరం ప్రాజెక్ట్ ముంపు మండలమైన వి.ఆర్.పురం మండలంలో నెలకొని ఉన్న సమస్యలను ముఖ్యమంత్రికి వివరించారు. పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ కారణంగా, ప్రతీ ఏట ముంపు మండలాల్లో ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారని, అందరికి పరిహారం, ప్యాకేజీలు చెల్లించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని మల్లికార్జున్ ముఖ్యమంత్రికి వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే శిరీష దేవి సహకారంతో వరద బాధితులకు వాహనాలు ఏర్పాటు



వి.ఆర్.పురం, జూలై, 22, ప్రభాతవార్త

గోదావరి వరద బాధితులకు తమ సామాగ్రిని సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవడం కోసం,నియోజక వర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి విజయభాస్కర్లు తమ సొంత ఖర్చులతో 2.లారీలు, 4.ట్రాక్టర్లను ఏర్పాటు చేశారు. సోమవారం జడ్.పి.టి.సి సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాళ్ళ రంగారెడ్డి వాహన సేవలను ప్రారంభించారు. సామాన్లను తొలుకోవాల్సిన వారు తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, స్థానిక టిడిపి నాయకులు బొర్రా నరేష్ చరువాణి నెంబర్ 9603409464కు సంప్రదించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ రావు, మండల నాయకులు బొర్రా నరసింహారావు, ముత్యాల సిద్దు (సిద్ధార్థ), జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సుద్దగూడెంలో వరద బాధితులకు పునరావాస పాకలు ఏర్పాటు




వి.ఆర్.పురం, జూలై, 22, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లిలోని తహసీల్దార్ కార్యాలయం వెనుక భాగాన, సుద్దగూడెంలో వరద బాధితులకు పునరావాస పాకలు ఏర్పాటు చేస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయం ఉన్న ప్రాంతం 1986.లో భద్రాచలం వద్ద గోదావరికి 75.60, 2022 లో భద్రాచలం వద్ద 71.30 అడుగుల మేర వరద వచ్చినప్పటికీ, వరద ఆ ప్రదేశాన్ని తాకలేదు. సంభవిత ప్రదేశం వరద బాధితులకు సురక్షితమైనది కావటంతో, ప్రతీ ఏట ఒడ్డిగూడెం, ధర్మతాళ్ళగూడెం, పాతరాజుపేట, వి.ఆర్.పురం, రాజుపేట కాలని వాసులు అక్కడే అధికారులు ఆశ్రయం కల్పిస్తున్నారు.సోమవారం స్థానిక ఎంపిడిఓ ఫణీంద్ర వరద బాధితుల పాకలు నిర్మించుకుంటున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఎంపిడిఓ వెంట ఎస్.ఆర్.ఇ.జి.ఎస్ జెఇ కత్తాల నాగేశ్వరావు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ నిర్మాణ పనులు నాణ్యతపై విచారణకు అధికారులు సన్నద్ధం

### బిచాణ ఎత్తేసిన కాంట్రాక్టర్లు మెటీరియల్ మాయం



ఆనందపురం, జూలై, 22, ప్రభాతవార్త

నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా నిర్మిస్తున్న కాలనీ ఇల్లు నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో అధికారులు సన్నద్ధమవుతున్నారు. లబ్దిదారులకు కాకుండా నిర్మాణ పనులను కాంట్రాక్టర్లకు అప్పగించడంతో పథకం ప్రారంభం దశలోనే పనులు నాసిరకంగా జరుగుతున్నాయని ఆరోపణలు వచ్చాయి. ఆనందపురం మండలంలోని తంగుడుబిల్లిలో కాలని నిర్మాణం కోసం సుమారు రూ.500 కోట్లు విలువ చేసే 519.70 ఎకరాలను కేటాయించారు. అక్కడ 16,690 మందికి సెంటు స్థలంలో ఇంటిని నిర్మించడానికి, కాలనీలో ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించడానికి రూ.263.37 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేసి నిధులు విడుదల చేశారు. స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చగా, ఒక్కొక్క ఇంటి నిర్మాణం కోసం కేంద్రం రూ.1.80 లక్షలు చొప్పున మంజూరు చేసింది. అయితే లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవడానికి ముందుకు రాకపోవడంతో ప్రభుత్వం ఆ బాధ్యతలను కాంట్రాక్టర్లకు అప్పగించింది. ప్రభుత్వం ఇచ్చిన మొత్తమే కాకుండా లబ్ధిదారులు మరో రూ.35 వేలు కాంట్రాక్టర్లకు చెల్లించేలాగ ఒప్పందం కుదిరింది. ఆ మేరకు 2022 సెప్టెంబర్ లో పనులు ప్రారంభమయ్యాయి. కాంట్రాక్టర్లకు ప్రభుత్వం చాలావరకు బిల్లులు చెల్లించినట్లు తెలుస్తోంది. పనులు ప్రారంభమైన దగ్గరనుంచి కురిసిన వర్షాలకు చాలా పోర్ట్ పునాదులలో మట్టి కొట్టుకు పోవడంతో పునాదులు తేలిపోయాయి. ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా నిర్మాణ పనులు పూర్తి చేసు కోలేదు. అయితే ప్రభుత్వం మారడంతో కాంట్రాక్టర్లు ఆ వెంటనే బిచాణా ఎత్తేశారు. నిర్మాణం కోసం తెచ్చిన సామాగ్రిని చాలావరకు తరలించుకు పోయారు. యంత్ర సామగ్రి మాత్రం ఎక్కడి దక్కడే ఉంది. దీంతో ప్రభుత్వం ఇక్ల నిర్మాణం ఎంతవరకు వచ్చింది, వాటి నాణ్యత, నిధుల మంజూరు తదితర విషయాలపై పూర్తి స్థాయిలో నివేదిక అందించాలని కోరడంతో అధికారులు సన్నద్ధమవుతున్నారు.

## వరద బాధితుల సహాయక చర్యల కోసం పడవలు ఏర్పాటు చేయాలి : మూడే సతీష్ కుమార్..



ఎటపాక, జూలై, 22, ప్రభాతవార్త

వరదల సహాయక చర్యల్లో భాగంగా ఎటపాక మండలంలో మురుమూరు, నందిగామ, కృష్ణవరం, నెల్లిపాక, తోటపల్లి, గోదావరం, రాయినిపేట, గుండాల, పురుషోత్తపట్నం, ఎటపాక, చెన్నంపేట, కన్నాయి గూడెం, గ్రామాలలో పడవలు ఏర్పాటు చేయాలని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్ అధికారులను కోరారు. ముంపు గ్రామస్తులకు, పునరావాసంలో ఉన్నవారికి దుప్పట్లు దోమల కోసం ఆల్అవుట్ సమకూర్చేల చర్యలు తీసుకోవాలని వరద బాధితులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం పై ఉంది అని సరైన సమయంలో వారికి అవసరమయ్యేవన్ని సమకూర్చి వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆయన కోరారు.

## స్పీకర్‌ను కలిసిన లాలం కాసినాయుడు



నక్కపల్లి, జూలై, 22, ప్రభాతవార్త

రాష్ట్ర శాసనసభ స్పీకర్ ,మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ను టిడిపి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు మర్యాదపూర్వకంగా సోమవారం అమరావతిలో కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ తో కొన్ని విషయాలు మాట్లాడారు.

## క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఆనందపురం, జూలై, 22, ప్రభాతవార్త

క్షయఅంటు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గంగానాయుడు చెప్పారు. మండలంలో అమలు జరుగుతున్న క్షయ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన సోమవారం పరిశీలించారు. నీరసంగా ఉన్న 18 ఏళ్లలోపు గల 4526 మందిని గుర్తించామని అందులో ఇప్పటికి 3201 మందికి టీకాలు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్యాధికారి సాంబమూర్తి, పర్యవేక్షకులు కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## అధిక వర్షాలకు పంటల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులు

### ఎలమంచిలి వ్యవసాయ డివిజన్లో వ్యవసాయ శాఖ , శాస్త్రవేత్తల బృందం పర్యటన...



ఎలమంచిలి,జూలై, 22, ప్రభాతవార్త

ఎలమంచిలి వ్యవసాయ పరిశోధనా స్థానం, కొక్కిరాపల్లి సేద్య విభాగ ప్రధాన శాస్త్రవేత్త అధిపతి డాక్టర్, M.B.G.S.కుమారి ఆధ్వర్యంలో, వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఏడీఎం (ప్రజనన శాస్త్రం), వ్యవసాయ ఉప సంచాలకులు ఎలమంచిలి, ప్రభాకర్ ఏ.. ఎలమంచిలి, మోహన్ రావు ఎలమంచిలి మండలంలో వరి, నారుమడులను సందర్శించారు. కార్యక్రమంలో ఎలమంచిలి మండల వ్యవసాయ అధికారి మోహన్‌రావు శాస్త్రవేత్తలు అభ్యుదయ రైతులతోపాటుగా వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు

## ఇదేమి విచిత్రమో... నేడు నిండు గోదావరిలో ప్రయాణం ఇలా

### అప్పుడు అడుగంటిన గోదావరిలో ప్రయాణం ఇలా




వి.ఆర్.పురం, జూలై, 22, ప్రభాతవార్త

అధికారులు కొన్ని కొన్ని సందర్భాల్లో తీసుకునే నిర్ణయాలు ఆలోచిస్తే, ఆశ్చర్యానికి గురిచేస్తాయి. పై రెండు ఫోటోలను మీరే క్షుణ్ణంగా పరిశీలించండి. ఒక ఫోటోలో నిండు గోదావరిలో మర పడవపై అధికారులు కనీసం లైఫ్ జాకెట్లు సైతం లేకుండా 'ఫ్లెడ్ డ్యూటీ (వరద సమీక్ష విధులు) నిర్వహిస్తున్నారు. మరో ఫోటోలో మండు వేసవిలో అడుగంటిన గోదావరి లో అంటే, నీటి మట్టం 5.అడుగుల నుండి 10.అడుగుల మేర ఉన్న సమయంలో ఆధునిక పడవలో లైఫ్ జాకెట్లు ధరించి, పాపికొండల పర్యటన చేస్తున్న పర్యాటకులు. ప్రస్తుతం వరద గోదావరి 46.4 అడుగుల మేర బుసలు కొడుతు ప్రవహిస్తుంది. అప్పుడు గోదావరిలో లంగరువేసి లోతు చూడాలంటే ఎక్కడ చూసినా, 40.అడుగుల నుండి 50.అడుగుల మేర గోదావరి నీటి మట్టం ఉంటుంది. ఇటు వంటి వరద ప్రవాహంలో కనీసం లైఫ్ జాకెట్లు సైతం లేని ప్రయాణం ఎంత ప్రమాదమో మీరే ఆలోచించండి. అదే జరగరానిది జరిగి మరపడవ తిరగబడితే, పరిస్థితి ఏమిటో మీరే ఊహించండి. ప్రస్తుతం గోదావరి ప్రవహిస్తున్న నేపథ్యంలో వరద విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఫైర్, వైద్య ఆరోగ్య శాఖ, స్థానిక ప్రజా ప్రతినిధులు, వరద బాధితులు అందరు ఇలానే ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా మరపడవల పై ప్రయాణం చేస్తున్నారు.

### వరద విధుల్లో ఉన్న ప్రతీ మర పడవకు 20.చొప్పున లైఫ్ జాకెట్లు ఏర్పాటు చేయాలి...

గోదావరి వరద విధుల్లో ఉన్న ప్రతీ మర పడవకు కనీసం 20.చొప్పున లైఫ్ జాకెట్లు ఏర్పాటు చేయాలని, గోదావరి వరద పరిణామాలు తెలిసిన అనుభవజ్ఞులు అంటున్నారు. ఈ విషయంలో అధికారులు తక్షణం స్పందించకుంటే, జరగరాని ప్రమాదం జరిగి,ఊహకందని నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఆదాని గంగవరం పోర్ట్‌లో భారీ అగ్నిప్రమాదం



గాజువాక,జూలై 22,ప్రభాతవార్త

ఆదాని గంగవరం పోర్టులో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఆదివారం జరిగిన ఈ సంఘటనతో కార్మికులు భయాందోళనకు లోనయ్యారు. ఈ ప్రమాదంలో కోట్ల రూపాయలు ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిసింది. అయితే కార్మికులకు,ఉద్యోగులకు ప్రమాదంగాని,ప్రాణనష్టంగాని జరిగిందా అనే విషయం తెలియాల్సివుంది. కాగా ఈ ప్రమాదం పై అదానీ గంగవరం పోర్ట్ యాజమాన్యం ఎటువంటి ప్రకటన జారీ చేయలేదు. అయితే ప్రమాదం జరిగిన 30 నిమిషాలలో పరిస్థితిని యదా స్థితికి తీసుకొచ్చినట్లు సమాచారం.

## జెసిగా పదవీ భాద్యతలు స్వీకరించిన డా. అభిషేక్



పాడేరు, జూలై, 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ కర్నాటక రాష్ట్రానికి చెందిన ఎంబిబిఎస్ గ్రాడ్యుయేట్ డా.ఎం.జే. అభిషేక్ గౌడ్ సోమవారం పదవీ భాద్యతలు చేపట్టారు. గిరిజనులకు ఎంత చేయగలనో అంతా చేస్తానని, గిరిజనుల అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని వెల్లడించారు. వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత జిల్లా కలెక్టర్ సూచనాదేశాల మేరకు జిల్లా అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని వివరించారు.

## జన్యుశాస్త్ర పితామహుని జయంతి వేడుకలు , నేషనల్ వెబినార్



ఎలమంచిలి,జూలై, 22, ప్రభాతవార్త

పట్టణంలో గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జన్యుశాస్త్ర పితామహుడు గ్రెగర్ జోహాన్ మెండల్ యొక్క జయంతి ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. చంద్రశేఖర్ అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించు . జన్యుశాస్త్ర ఆవిర్భావానికి మెండల్ చేసిన కృషి ని ఆయన ఘనంగా శ్లాఘించారు. ఈ సందర్భంగా కళాశాల జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యం లో నేషనల్ వెబినార్ నిర్వహించారు. ఈ వెబినార్ లో ముఖ్య వక్త అయిన గుజరాత్ లోని బార్డోలీ లో ఉన్న ఉకా టర్సాడియా విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.నాగరత్న సుప్రియ మానసిక ప్రవర్తన పైన జన్యువుల ప్రభావం, ఆహారం, అలవాట్లు మానవ ప్రవర్తన పై ప్రభావితం చేసి విధానం అను అంశాలపై బార్డోలీ నుంచి ఆన్ లైన్ ద్వారా వెబినార్ లో పాల్గొని, వివరించారు. కార్యక్రమం లో జంతుశాస్త్ర ఉపన్యాసకులు డాక్టర్ ఆడారి అర్జున అప్పారావు, డాక్టర్ కే. సుజాత , డాక్టర్ విజయలక్ష్మి, కుమారి తేజస్విని విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు అడిగిన జన్యుశాస్త్రానికి సంబందించిన వివిధ సందేహాలను రిసోర్స్ పర్సన్ డాక్టర్ జి. నాగరత్న సుప్రియ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

## జిల్లాస్థాయి టైక్వాండో పోటీల్లో 8 బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు..



ఎలమంచిలి,జూలై, 22, ప్రభాతవార్త

జిల్లాస్థాయి టైక్వాండో పోటీల్లో ఎలమంచిలి క్రీడాకారులు 8 బంగారు పతకాలు సాధించారని టైక్వాండో కోచ్ నాగిరెడ్డి సత్యనారాయణ సోమవారం తెలిపారు. ఆదివారం గాజువాక నడుపూరు ఉక్కు కళా వేదికలో జరిగిన 43వ జూనియర్ మరియు సీనియర్ జిల్లా స్థాయి టైక్వాండో పోటీల్లో ఎలమంచిలి సత్య స్పోర్ట్స్ అకాడమీ నుంచి పది మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో భవ్య శ్రీ, ఎం .హర్షిత, జయ శ్రీ, వి .సౌజన్య, గాయత్రి, టి. శ్వేత ఎన్. మోహిత్, అరుణ్ కుమార్ బంగారు పథకాలు సాధించగా వుడా నంద కృష్ణ, విష్ణువర్ధన్ రజిత పథకాలు సాధించారు. విజేతలను టైక్వాండో సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు అచ్యుత రెడ్డి, అచ్చం నాయుడు అభినందించారు.

### పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు టు వీలర్ డ్రైవ్ చేసినప్పుడు

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి: ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి



పాడేరు, జూలై, 22, ప్రభాతవార్త

ఉన్నత విద్య కమిషనర్ వారి ఆదేశాల మేరకు ఈరోజు కళాశాలలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు నడిపేవారు వెనుకన కూర్చున్న వారు కూడా శిరస్త్రానము (హెల్మెట్‌ను) ధరించలము ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చునని తెలియజేశారు. అలాగే 18 సంవత్సరాలు దాటిన వారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీరు ట్రాఫిక్ నిబంధనలు మరియు హెల్మెట్ వాడకంపై ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థిని టు వీలర్ డ్రైవ్ చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మరియు వాలంటీర్లు తరచూ ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జి.గౌరీ శంకర్ , జీ.దామోదర్, గణేష్ ,భాస్కర్, వి.శంకర్రావు, జి. గోవిందరాజు సౌజన్య నిర్మల సుమిత్ర జానకిరామ్ అచ్యుత్ ఇతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ గేటు వద్ద పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు నిరసన



పాడేరు, జూలై, 22, ప్రభాతవార్త

రాష్ట్రం లో ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుంచి జరుగుతున్న దాడులకు నిరసనగా వైసిపి అధ్యక్షుడు, మాజీ సిఎం, వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆద్వర్యంలో ఆపార్టీ ఎమ్మెల్యేలతో .సోమవారం అసెంబ్లీ గేటు వద్ద' సేవ్ డెమోక్రసీ' అంటు నల్ల కండువాలు ధరించి నిరసన కార్యక్రమం మాజీ ముఖ్యమంత్రి .వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో పాటు పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పాల్గొని మాజీ సిఎం తో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వ్యాస వాంగ్మయమే సనాతన ధర్మానికి మూలం

### శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు... రేజేటి చక్రవర్తి



అనకాపల్లి, జూలై, 22, ప్రభాతవార్త

వ్యాస వాంగ్మయమే సనాతన ధర్మానికి మూలమని వేదమును నాలుగింటిగా విభజించి చతుర్వేదములుగా జగతికి అందించిన బ్రహ్మ రూపమే వ్యాసమహర్షి అని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు రేజేటి గోపా అప్పలాచార్యులు (చక్రవర్తి) తన శిష్యులను ఉద్దేశించి గురుపౌర్ణిమ విశిష్టతను తెలిపారు. స్థానిక గాంధీనగరం అంజయ్య కాలనీలో శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం , ప్రధానార్చకులు రేజేటి గోప అప్పలాచార్యులు (చక్రవర్తి) ప్రవచనాలను శిష్య బృందం, భక్తులు శ్రద్ధగా విన్నారు. శిష్య బృందమంతా వ్యాస పౌర్ణమి సందర్భంగా వ్యాస మహర్షిని స్మరించుకొని తమ గురువు చక్రవర్తిని పాదపూజతో గౌరవించి ఆరాధించారు. ఈ సందర్భంగా శిష్య బృందంలో ఓబుల్ రెడ్డి, కోరుకొండ బుచ్చిరాజు, తిమ్మాపాత్రుని వాసు, కడింశెట్టి సత్యనారాయణ, అనంత తదితరులు మాట్లాడుతూ గురుపూజకు అర్హులు సనాతన వైదిక పరబ్రహ్మ కొనసాగిస్తూ వెళ్తున్న వారికి మాత్రమే అందాలని వారిని పూజించు గౌరవించుకోవాలని, సత్ వైష్ణవ వైదిక పరంపరలో ముందుకు వెళుతూ మమ్మల్ని నడిపించిన మార్గదర్శకులు మా గురుదేవులకు గురు పౌర్ణమి సందర్భంగా గురు పూజ చేస్తున్నామన్నారు. ఆయనకు గజమాలవేసి, పుష్ప కిరీటం పెట్టి సత్కరించారు. గురుపూజ అనంతరం చక్రవర్తి మాట్లాడుతూ వ్యాస మహర్షి గురువు అన్న పదానికి ఆద్యుడని, ఆయనే బ్రహ్మ రూపమని అందుకే "వ్యాసాయ విష్ణు రూపాయ.. వ్యాస రూపాయ విష్ణవే" అని పెద్దలు అన్నారని చెప్పారు. పురాణ ఇతిహాసాలను, చతుర్వేదాలు మనకు అందించి "గురుబ్రహ్మ గురువిష్ణు, గురుదేవో మహేశ్వరః" అన్న దివ్య మంత్రాన్ని విశ్వానికి ప్రబోధించిన దైవ స్వరూపం వ్యాసుడు అన్నారు. గురువు గొప్పతనాన్ని తెలియజేస్తూ కబీర్ దాస్ అన్న మాటలను మనకు అందించారు. నా ముందుకు గోవిందుడు, గురువు ఇద్దరు వస్తే నా తొలి నమస్కారం గురువుకే అందిస్తానని ఎందుకంటే గురువు వలనే గోవిందుని తెలుసుకున్నాను కాబట్టి అన్నారు. అది గురువు యొక్క గొప్పతనం అని తెలిపారు. శిష్యులకు తమ ఆశీర్వచనాన్ని అందించారు. ఈ గురుపూజోత్సవ కార్యక్రమంలో ఓబుల రెడ్డి లక్ష్మి , యల్లపు శ్రీవాణి , యల్లపు మాలతి, కోడూరు పాపాయి, గొర్లి సత్యవతి, రాళ్లపల్లి మంగావతి, జానా విజయలక్ష్మి, అప్పలరాజు దంపతులు, యల్లపు దుర్గ, రమణమ్మ, బద్దె భవాని అధిక సంఖ్యలో శిష్యులు పాల్గొన్నారు.

## చీడిగుమ్మలలో మోటార్ పంపు చోరీ

గొలుగొండ జూలై, 22, ప్రభాతవార్త

చీడిగుమ్మల పంచాయతీ బి సి కోలనీలో తాగునీరు మోటార్ పంపు చోరీ.. శనివారం అర్ధరాత్రి చోరీ జరిగినట్లుగా తెలిసింది. పంచాయతీ నుండి తాగునీరు అందించే మోటార్ తో సహా 150 అడుగులు పైపు, ఇందుకు సంబంధించిన సామాన్లు కూడా చోరి గురయ్యాయి. దీంతో బీసీ కాలనీలో తాగునీరు అందక అవస్థలు పడుతున్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి ఆరు అర్జీలు



భీమునిపట్నం జూలై, 22, ప్రభాతవార్త

జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం కు ఆరు అర్జీలు వచ్చినట్లు జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి తెలిపారు పట్టణ ప్రణాళిక విభాగానికి 2, ఇంజనీరింగ్ విభాగానికి 4 , వచ్చినట్లు చెప్పారు తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని చెప్పారు.

## ఉపాధి హామీ నిధులు ఖాతాలలో జమ చేయండి

### అధికారులకు వేడుకుంటున్నా అమ్మవారి దారకొండ ప్రజలు



గూడెం కొత్తవీధి, జూలై, 22, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులకు సంబంధించిన ఆరువారాల నగదును తక్షణమే తమ ఖాతాలలో జమ చేయాలని అమ్మవారి దారకొండ పంచాయితీ ప్రజలు అధికారులను కోరారు. వ్యవసాయ పనులను సైతం చేపట్టకుండా జాతీయ ఉపాధి హామీ పనులలో నిమగ్నమై సుమారు 6 వారాలు పనిచేశామని సుమారు రెండు నెలలు కావస్తున్న నేటికీ నగదు జమ కాకపోవడం వల్ల తాము చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. తాము రోజువారి కూలీలమని వ్యవసాయ పనులు చేసుకుంటే తప్ప వేరే గత్యంతరం లేదని రెండు వారాలలో నగదు జమ కాబడుతుందని అధికారులు చెప్పడంతోనే ఉపాధి హామీ పనులు చేపట్టామని నేటికీ తమ ఖాతాలలో నగదు కాలేదన్నారు. ఉపాధి హామీ కూలి నగదు ఆపివేయడంతో పాఠశాలలలో చదువుతున్న తమ పిల్లలకు యూనిఫామ్ కుట్టించలేని పరిస్థితిలో ఉన్నామని ప్రతిరోజు ఉపాధ్యాయుల నుండి ఫోన్లు రావడంతో సమాధానం చెప్పలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఉపాధి హామీ నిధులను మంజూరు చేసి తమ ఖాతాలలో జమ చేయాలని కోరారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలను కాపాడేందుకు, సహాయ సహకారాలు

### ముంపు గ్రామాల నిర్వాసితులకు పునరావాస కేంద్రాలు:

### సహాయక చర్యలు నిమిత్తం డ్రాగన్ లైట్స్, రోప్స్, లైఫ్ జాకెట్స్ సిద్ధం:

### అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్:



పాడేరు, జూలై, 22, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో అల్పపీడనం ద్రోని ప్రభావం వల్ల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలను కాపాడేందుకు, సహాయ సహకారాలు నిమిత్తం పోలీసు శాఖ తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ, ఇతర డిపార్ట్మెంట్లతో అనుసంధానం చేసుకుంటూ, అల్లూరి సీతారామ రాజు జిల్లా లో ముంపు ప్రాంతాల నుండి ప్రజలను కాపాడేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని అల్లూరి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. సోమవారం ఎస్పీ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నీటి మట్టం పోలవరం నీటిమట్టం 43 అడుగుల ఎత్తుకు చేరునందువలన మొదటి ప్రమాదకర హెచ్చరికను భద్రాచలం ఆర్డీవో జారీ చేసి ఉన్నారని కావున ముంపు గ్రామాల వారు మీకు ప్రభుత్వం వారిచే కల్పించిన రిహాబిటేషన్ సెంటర్ లకు తరలి వెళ్లా లని ఎస్పీ సూచించారు. ముంపు గ్రామాల నిర్వాసితులకు పునరావాస కేంద్రాలు నందిగామ, ఏటపాక మండలానికి గాను నందిగామపాడు గ్రామాలకు గాను ఎంపీపీ ఎస్ స్కూల్ చల్లంపాలెం, మురుమూరు గ్రామానికి గాను ఎంపీపీ స్కూల్ మురుమూరు, నందిగామ గ్రామానికి గాను క్రీస్తు సిలువ చర్చ్ చల్లంపాలెం, వీరయ్య గూడెం నెల్లిపాక గ్రామాలకు గాను జిపిహెచ్ఎస్ స్కూల్ నల్లకుంట, కూనవరం మండలానికి గాను కోతులు గుట్ట ఏపీఆర్ స్కూల్ మరియు కేజీబీవీ స్కూల్, V. R .పురంకి గాను రేఖపల్లి మినీ గురుకులం మరియు KGBV School, చింతూరు గాని ఏపీఆర్ స్కూల్ గర్ల్స్ మరియు ఏపీఆర్ స్కూల్ బాయ్స్ నందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతీ పోలీస్ స్టేషన్ నందు స్పెషల్ పోలీస్ బృందాన్ని రెస్క్యూ టీం గా ఏర్పాటు చేసామన్నారు. సహాయక చర్యలు నిమిత్తం డ్రాగన్ లైట్స్, రోప్స్, లైఫ్ జాకెట్స్ మొదలగు వాటిని సిద్ధం ఉన్నాయన్నారు. ముంపు గ్రామ ప్రజలు రక్షించుటకు గాను 06 టూరిజం వారి బోట్లను మరియు 20 నాటు పడవలను సిద్ధం ఉన్నాయన్నారు. ప్రజల భద్రత దృశ్య అరకు,పాడేరు చింతపల్లి, మారేడుమిల్లి, చింతూరు ఘాట్ రోడ్లను సాయంత్రం ఏడు గంటల నుండి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు ప్రయాణికులను నిషేధిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు వాహనములు నిలుపుదల చేఇస్తున్నామన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గజ ఈతగాల్లను, జెసిబిలను, ట్రీ కటింగ్ మిషన్స్ తో ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రజాజీవనానికి అసౌకర్యం కలగకుండా చూచుటకు మరియు ప్రమాదంలో ఉన్న వాళ్ళని రక్షించటం కొరకు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామాన్నారు. వాహన రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలుగకుండా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రోడ్లపై పడిన వృక్షాలను తొలగించుటకు చైన్ ట్రీ కటింగ్ మిషన్స్ తో తొలగించి ప్రయాణ రాకపోకలకు అంతరాయం లేకుండా చూస్తున్నామాన్నారు. చింతూరు నుండి మోటూ వెళ్ళు రహదారి వరదల కారణంగా తెగిపోవడం వలన అటువైపుగా వెళ్లే వాహనాలను మళ్లించడం కొరకు పోలీసు పికెట్ ఏర్పాటు చేసామన్నారు. కూనవరం కోతుల గుట్ట గ్రామం తుఫాను కారణంగా ముంపుకు గురవుతాదని ముందు జాగ్రత్త చర్యగా ప్రజలను తరలించుట కొరకు పోలీస్ పికెట్ ఏర్పాటు చేసామన్నారు. ప్రతీ పోలీస్ స్టేషన్ నందు స్పెషల్ పోలీస్ బృందాన్ని రెస్క్యూ టీం గా ఏర్పాటు చేసామని ఎస్పీ తెలిపారు. సహాయక చర్యలు నిమిత్తం డ్రాగన్ లైట్స్, రోప్స్, లైఫ్ జాకెట్స్ మొదలగు వాటిని సిద్ధం ఉన్నాయన్నారు.ముంపు గ్రామాలలో కూడా ముందస్తు తుఫాను ప్రభావం హెచ్చరికలను జారీ చేయడం జరిగిందన్నారు.

## అప్రమత్తంగా ఉండండి ..



నక్కపల్లి, జూలై, 22, ప్రభాతవార్త

తుఫాను పరిస్థితులపై గ్రామస్థాయి మండల స్థాయి అధికారులు అందరూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అప్రమత్తంగా వ్యవహరించాలని మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకర్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ వి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బందితో తుఫాను పరిస్థితి పై సమీక్ష నిర్వహించారు. తాసిల్దార్ శ్రీకాంత్ మండలంలోని పరిస్థితులను వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నష్టపోయిన పంటలు ఇతర పరిస్థితులను నివేదిక రూపంలో అందజేయాలని సూచించారు ఎక్కడైనా గృహాలు దెబ్బతిన్న ప్రభుత్వ ఆస్తులు దెబ్బతిన్న వాటి వివరాలు కూడా తెలియజేయాలని కోరారు, గ్రామాల్లో శానిటేషన్ పనులు విషయంలో దృష్టి పెట్టాలని ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరూ నిర్లక్ష్యంగా ఉండకుండా బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు . అనంతరం చిన్నదొడ్డిగళ్ళు గ్రామం లో బద్దీవీధిలో నిలిచి ఉన్న వర్షపు నీరును పరిశీలించినాయన ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణమే తొలగించే విషయంలో తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా సర్పంచ్ చంద్రరావు ,కార్యదర్శి పివిపి రాజశేఖర్ లకు ఆదేశించారు. ఆయనతోపాటు తాసిల్దార్ శ్రీకాంత్, ఉప తాసిల్దార్ సత్యనారాయణ, ఈవో పి ఆర్ డి సత్యనారాయణ ,ఏవో దేందుకూరు సీతారామరాజు తదితరులు ఉన్నారు.

## పాఠశాల పరిస్థితిని మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళాం : "కొప్పిశెట్టి"



నక్కపల్లి, జూలై, 22, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద బోదిగలం ఉన్నత పాఠశాల శిధిలావస్థకు చేరిన విషయం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సోమవారం తెలిపారు. ఇప్పటికే ఈ పాఠశాల పరిస్థితిని పలుదపాలుగా అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని నాడు- నేడు ద్వారా ఏ మాత్రం దృష్టి పెట్టలేదని దాని వలన పూర్తిస్థాయిలో పాఠశాల కూలి పోయే పరిస్థితి ఉందని అన్నారు. తక్షణమే నూతన భవనం నిర్మాణానికి సంబంధించిన నిధులు మంజూరు చేసేటట్లు మంత్రితో చర్చించడం జరిగిందని స్పందించిన మంత్రి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి నిధులు మంజూరు కృషి చేస్తానని హామీ ఇచ్చారని వెంకటేష్ అన్నారు. ఆయనతో పాటు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, జిల్లా పార్టీ నాయకులు దార్ల కృష్ణ, మాజీ సర్పంచ్ పొడగట్ల వెంకటరమణ తదితరులు ఉన్నారు.


## రికవరీ చేసిన 176 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ దీపిక



అనకాపల్లి, జూలై, 22, ప్రభాతవార్త

జిల్లా పోలీసులు 6వ విడత రికవరీ లో భాగంగా సుమారు 25 లక్షలు విలువ గల 176 మొబైల్ ఫోన్లను సోమవారం బాధితులకు అందచేసినట్లు జిల్లా ఎస్పీ ఎం. దీపిక చెప్పారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో మొబైల్ ఫోన్ల రికవరీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు మొత్తం సుమారు 3500 ఫిర్యాదులు నమోదు కాగా, మొత్తం 6 విడతల్లో 1,756 మొబైల్ ఫోన్లు సుమారు రూ.2 కోట్ల, 45 లక్షల విలువ గలవి, ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ మిస్సింగ్ పోర్టల్ CEIR (https://www.ceir.gov.in%/) లో మీ యొక్క పోయిన మొబైల్ ఫోన్ వివరాలు అందించవచ్చు అన్నారు. ఆపై వెంటనే ఐటీ కోర్ బృందం ట్రేస్ చేస్తూ బాధితులకు మొబైల్స్ అందజేసేందుకు కృషి చేస్తుందన్నారు. అలాగే మొబైల్ ఫోన్ పోతే జిల్లా పోలీసు వాట్సాప్ నెంబర్:95052 00100 కు Hi అని టైప్ చేయడం ద్వారా (akpmobiletracker.in ) లింక్ నొక్కడం ద్వారా పోయిన మొబైల్స్ ఫిర్యాదుల స్వీకరణకు ఎఫ్.ఐ.ఆర్ కట్టకుండా, పోలీసు స్టేషన్ కు వెళ్లకుండా సులభతరం చేసిన జిల్లా పోలీసులు, మొబైల్ వివరాలను తెలియజేస్తే బాధితులకు త్వరితగతిన అందజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. 6 వ విడతలో భాగంగా ఈ రోజు 176 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మంచి సేవలందించేందుకు ఐటీ కోర్ టీమ్, పోలీసులు మొబైల్ ట్రాకింగ్ పై బాగా పని చేస్తున్నారన్నారు. పోయిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నామన్నారు. మొబైల్ మిస్సింగ్ గురించి ప్రజలు పోలీసు స్టేషన్ లకు వెళ్ళడం పై అసౌకర్యంగా ఉందని ఫీడ్ బ్యాక్ రావడంతో సులభతరమైన పద్ధతిలో మొబైల్ ట్రాకింగ్ సర్వీస్ వెబ్ సైట్ ను ఏర్పాటు చేశామన్నారు. మొబైల్ మిస్సింగ్ కేసులలో త్వరితగతిన రికవరీ అవుతున్నందువలన ప్రజలు మొబైల్ మిస్సింగ్ పై ఫిర్యాదులు చేయుటకు ముందుకు వస్తున్నారన్నారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న, చోరి అయిన వాటి పరిష్కారం పై అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. సెల్ ఫోన్లు రికవరీ చేసి ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు . కాగా జిల్లా ఎస్పీకి, అనకాపల్లి జిల్లా పోలీసులకు సెల్ పోన్లు పొందిన వ్యక్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మొబైల్ రికవరీ మేళా కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, ఇన్స్పెక్టర్లు:చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి, గణేష్, ఎస్సై రఘు వర్మ, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలను అప్రమత్తం చేసిన వైస్ ఎంపీపీ.. దొంతు..



ఎటపాక, జూలై, 22, ప్రభాతవార్త


మండల పరిధిలోని గౌరిదేవీపేట గ్రామంలో వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వర గోదావరి వరదల ను దృష్టి లో ఉంచుకొని లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి, గ్రామాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను సందర్శించి పారిశుద్ధ్యం పనులు చేసి బ్లీచింగ్ చ ల్లించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...లోతట్టు ప్రాంత ప్రజలు అధైర్య పడవద్దు అని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది అని అన్నారు.

## నేడు పాఠశాలలకు సెలవు : జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరు, జూలై, 22, ప్రభాతవార్త

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ఈనెల 23వ తేదీన అన్ని యాజమాన్య పాఠశాలలకు సెలవు ప్రకటించామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ .దినేష్ కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు సెలవు అమలు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులను తల్లి దండ్రులు బయటకు పంపించకూడదని చెప్పారు. అదేవిధంగా ప్రజలు గెడ్డలు, వాగులు దాటి ప్రయాణించ కూడదని సూచించారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని పేర్కొన్నారు.

## ఎం హట్టగుడలో హెచ్ ఆర్ ఏసిఏ నిత్యావసర సరుకులు పంపిణీ



అరకులోయ, జూలై, 22, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని ఎం హట్టగూడ గ్రామంలో సోమవారం మానవ హక్కుల నేర నిరోధక సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షురాలు కె కృష్ణకుమారి నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. అల్పపీడన ప్రభావంతో అరకులోయ మండలంలో గత కొద్దిరోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు గ్రామాల ప్రజలు మండల కేంద్రాలకు రాలేకపోవడంతో మానవ హక్కుల నేర నిరోధక సంఘం విశాఖ ఉమ్మడి జిల్లాల అధ్యక్షురాలు కృష్ణకుమారి పలు గిరిజన గ్రామాలకు చేరుకుని నిత్యవసర సరుకులను పంపిణీ చేసి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. కాగా గత కొన్ని నెలలుగా మానవ హక్కుల నేర నిరోధక సంఘం తరపున కృష్ణకుమారి విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

# నిర్మాణంలో లేదు నిర్లక్ష్యం.. వర్షంవల్లే జాప్యం!

## 4కల్వర్టులతో 3కి.మీ.లమేర నిర్మాణమైన 'జాజులబంద' రోడ్డు



కొయ్యూరు, జూలై22, ప్రభాతవార్త

శరవేగంగా నిర్మాణపనులు సాగుతున్నప్పటికీ, గత కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలకారణంగానే మండలంలోని మూలపేట పంచాయితీ, మారుమూల జాజులబంద గ్రావెల్‌రోడ్డు నిర్మాణపనులకు అంతరాయం ఏర్పడింది. జాజులబంద గ్రామానికి సుమారు 6కి.మీ. మేర 200మీటర్ల పొడవుగల గ్రావెల్‌రోడ్డు నిర్మాణానికి రూ.1కోటి జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథక నిధులు మంజూరవడంతో ఇంజనీరింగు అధికారులు ప్రత్యేక శ్రద్ధవహించి నిర్మాణపనులను వేగ వంతంచేసి 4కల్వర్టులతో కూడిన 3కి.మీ.పొడవుగల రూ.29లక్షల విలువగల గ్రావెల్‌రోడ్డును నిర్మించారు. అయితే ఈలోగా తుఫాన్‌ప్రభావంతో గతకొన్నిరోజులుగా భారీవర్షాలు కురుస్తుండటంతో రోడ్డునిర్మాణపనులకు ఆటంకం, అంతరాయం కలిగాయి. రేపో,మాపో వర్షాలు తగ్గితే మరలా పనులను కాంట్రాక్టరుతో పునప్రారంభిం ప చేయడానికి ఇంజనీరింగు, ఎన్ఆర్ఇజిఎస్ అధికారులు సమాయత్తమవుతున్నారు. అయితే రెండుచోట్ల పెద్దపెద్ద రాయిపనుకులు ఉండటంతో వాటిని బ్లాస్టింగ్ చేసేందు కుగాను శాఖా పరమైన అనుమతికై స్థానిక పోలీసులను కోరనున్నట్టు మండల ఇంజనీరింగుఅధికారి రామకృష్ణ తెలిపారు. రోడ్డునిర్మాణంలో ఎటువంటి ఉద్దేశ్యపూర్వక జాప్యంగాని, నిర్లక్ష్యంగాని ఉండబోవని ఆయన ఒకప్రశ్నకు సమాధానంగా వివరించారు.

# వర్షం కారణంగా ప్రత్యేక ఆధార్ క్యాంపెయిన్ రద్దు

## ఆ ఐదుసెంటర్లలో యధావిధి-ఎంపిడిఒ లాలంసీతయ్య

కొయ్యూరు, జూలై22, ప్రభాతవార్త

ఈనెల23నుండి మండలంలోని 23గ్రామ సచివాలయాల పరిధిలోని, 33పం చాయితీల్లో షెడ్యూలుప్రకారం నిర్వహించదలిచిన ప్రత్యేక ఆధార్ క్యాంపెయిన్‌ను బారీ వర్షాల కారణంగా రద్దుచేసినట్టు కొయ్యూరు ఎంపిడిఒ లాలంసీతయ్య ఒకప్రకటనలో తెలిపారు. మండలంలోని బంగారంపేట-1, ఆడాకుల, డౌనూరులో గతకొంత కాలంగా నిర్వహిస్తున్న ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్లు యధావిధిగా కొనసాగుతాయని, అలాగే ఐటిడిఎకు చెందిన స్కూల్ అండ్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఎన్‌రోల్‌మెంట్ ఏజన్సీవారి రెండు మొబైల్ ఆధార్‌సెంటర్లు మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలో యధావిధిగా కొనసాగుతాయని ఎంపిడిఒ లాలంసీతయ్య వివరించారు.

# కొనసాగుతున్న జనసేన సభ్యత్వ నమోదు ప్రక్రియ

కొయ్యూరు, జూలై22, ప్రభాతవార్త

జనసైనికులకు, వీరమహిళల కుటుంబాలకు పార్టీపరంగా అండగా ఉండాలన్న సదుద్దేశ్యంతో పార్టీ అధ్యక్షుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియ భారీ వర్షాల్లో కూడా మండలంలో కొనసాగుతున్నట్టు మండలపార్టీనేతలు గూడెంలక్ష్మణ్, సాగిన బుజ్జిబాబు ఒకప్రకటనలో తెలిపారు. ఈమేరకు మండలజన సైనికులు గూడెపుశేషు, పీటా సుధీర్ ఆధ్వర్యంలో సోమవారం ఆడాకుల పంచాయితీ గ్రామాల్లోనూ. చుట్టుప్రక్కల గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్టు వివరించారు. ఈనెల 28 వరకు మాత్రమే గడువు ఉన్నందున గతంలో క్రియాశీల సభ్యత్వం పొందినవారు రెన్యువల్ చేయించుకోవాలని, కొత్తవారు విధిగా పొందాలని, మరిన్ని వివరాలకు 8500799424, 9492455768 సెల్‌నెంబర్లను సంప్రదించాలని మండల జనసైనికులు కోరారు.

# వాగు పొంగటంతో వైద్యసేవలు పొందకుండా గిరిజన మహిళ మృతి

రాజవొమ్మంగి, జూలై 22, ప్రభాతవార్త

గుండెపోటుకు గురైన గిరిజన మహిళను వైద్యసేవలకు తరలిస్తుండగా మార్గ మద్యలో వాగు పొంగటంతో ఆమె మరణించినట్లు తంటికొండ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి తెలిపారు. సర్పంచ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గింజర్తి గ్రామానికి చెందిన కుంజం రాజులమ్మ (65)సం. ఆదివారం రాత్రి 11 గంటలు సమ యంలో గుండెపోటు రావడంతో రాజవొమ్మంగి పిహెచ్‌సికి తీసుకుని వెళ్తుండగా ఎర్రంపాడు గ్రామం వద్ద కాలువ పొంగి ప్రవహించడంతో వైద్యం సకాలంలో అందక పోవడంతో మరణించడం జరిగిందన్నారు. మృతురాలుకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కలరు. గత ఏడాది వర్షాకాలంలో ఇదే వాగు పొంగటంతో అనారోగ్యానికి గురై గింజర్తి గ్రామానికి చెందిన కొంగర అప్పారావు అనే గిరిజనుడు మరణించినట్లు తెలిపారు. వట్టిగడ్డ వాగుపై వంతెనను నిర్మించాలని జిల్లాకలెక్టర్‌కు అర్జీని ఇచ్చారు. కాలువపై వంతెన నిర్మించి రహదారిని ఏర్పాటు చేయడం వలన ఎర్రంపాడు, గింజర్తి గ్రామా లకు చెందినగిరిజన ప్రజలకు అత్యవసర సమస్య తీరుతుందని సర్పంచ్ అన్నారు.

# ప్రమాదకర వాగులు వద్ద పోలీసులు హెచ్చరికల బోర్డులు ఏర్పాటు : నిఘా

రాజవొమ్మంగి, జూలై 22, ప్రభాతవార్త

తీవ్రంగా కురుస్తున్న వర్షాల వలన పొంగుతున్న వాగులు వద్ద ప్రమా ద హెచ్చరికల బోర్డులను రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలోఏర్పాటు చేయడం జరిగిందని రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య తెలిపారు. నెల్లిమెట్ల, ఎర్రం పాడు గ్రామాల వద్ద రెండు వాగు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్‌బర్దర్ ఆదేశాలతో వాగులు వద్ద ఇప్పటికే పోలీస్ పికెట్లను ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ సన్యాసినాయుడు అన్నారు. సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ వెంకయ్య, దూసర పాము యంపిటిసి నల్లా సత్యనారాయణ, కానిస్టేబులలు చందు,బాలాజీ, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణ ఎంపికైన గ్రామాల్లోనే ఏర్పాటుచేయాలి: వీసం డిమాండ్

నక్కపల్లి ,జూలై 22 ప్రభాతవార్త

సిఆర్‌డి పరిధిని పెంచుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన మేనేజ్మెంట్‌ప్లాన్ ఆమెదం కొరకు మంగళవారం నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకిస్తామని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేయాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన నక్కపల్లిలో విలేకర్లుతో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా సముద్రానికి ఐదు కిలోమీటర్లు దూరంలో ఉన్న నెల్లిపూడి, సిహెచ్‌ఎల్ పురం గ్రామాలను సిఆర్డ్ ఎంపిక లో చేర్చడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈప్లాన్ అమలు జరిగితే ఈ గ్రామాల్లో సొంతళ్లు కట్టుకోవాలన్నారు. బోరు నిర్మించుకోవాలన్నా కేంద్రప్రభుత్వం అనుమతి తీసుకోవాలన్నారు. తమ స్థలాలపై రైతులకు హక్కు ఉండదన్నారు. ప్రభావిత గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించకుండా గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం ... ఈ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తే ప్రజలు నుండి తీవ్ర వ్యతిరేకత వస్తున్నారు. మత్స్యకారులకు ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించడం సమంజసం కాదన్నారు. ... మత్స్యకారులు ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేయాలని ... ఈ ప్లాన్ వల్ల ఉపాధి అవకాశాలు ఉండవన్నారు. ... ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో వైయస్సార్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ కొప్పిశెట్టి హరిబాబు సర్పంచ్ వీసం రమణ తదితరులు ఉన్నారు.

# విశాఖ సిటీ పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కు 81 ఫిర్యాదులు

విశాఖ క్రైమ్, జూలై, 22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 81 ఫిర్యాదులు వచ్చాయని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. సోమవారం పోలీస్ కమిషనరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సీపీ ఆధ్వర్యంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఫక్కీరప్ప, నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు , పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదులను స్వీకరించారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి , సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# కన్న కూతురిపై లైంగిక దాడి

## నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

విశాఖ క్రైమ్, జూలై, 22, ప్రభాతవార్త

కన్న కూతురిపై లైంగిక దాడికి పాల్పడిన తండ్రికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.12 వేల జరిమానాతో పాటుగా బాధితురాలికి రూ.4 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని స్పెషల్ పోక్సో కోర్టు తీర్పు వెలువరించింది.. బాధితురాలు అమ్మమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు 376-ఎ ,506 ఐపీసీ సెక్షన్ 6 రెడ్ విత్ 5(l)(ఎ)(ఎన్ ) ఆఫ్ పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏడేళ్ల కుమార్తె పై తండ్రి లైంగిక దాడికి పాల్పడ్డాడు . దీంతో బాధితురాలు ఏడుస్తూ వాళ్ళ అమ్మమ్మకు ఫోన్ చేసి బాధను వ్యక్తం చేసింది. దీంతో ఆమె మల్కాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. బాధితురాలిని భరోసా సెంటర్ కు తరలించిన పోలీసులు ఆమె స్టేట్మెంట్ రికార్డ్ చేసి ఆధారాలు సేకరించారు. నిందితుడు చోడిపల్లి మురళీకృష్ణ పై నేరం రుజువు కావడంతో స్పెషల్ పోక్సో కోర్టు సోమవారం తీర్పు వెలువరించింది .

# కమిషనర్ శంఖబ్రత బాగ్చి పర్యవేక్షణలో "గిరి ప్రదక్షిణ" విజయవంతం

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి "గిరి ప్రదక్షిణ" సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు విజయవంతం అయింది. సుమారు 3,000 మంది పోలీసులు ఈ బందోబస్తులో పాల్గొన్నారు. గిరి ప్రదక్షిణ జరిగిన నగరంలోని అన్ని ప్రదేశాలను జాయింట్ సీపీ ఫకీరప్ప, జోన్-2 డీసీపీ తుహిన్ సిన్హా బందోబస్తును పర్యవేక్షించారు. సుమారు 10 లక్షల మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం చేయడంలో పోలీసులు చురుకైన పాత్ర వహించారు. గిరి ప్రదక్షిణ కోసం భక్తులు 32 కిలోమీటర్లు నడవవలసి రావడంతో ప్రయాణించే దారి పొడవునా పోలీసులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఎక్కువ దూరం భక్తులు నడవడం వలన ప్రతి సంవత్సరం చాలా మంది భక్తులు కాళ్ళ నొప్పులు అలసటతో నీరస పడుతున్నారు. అయితే ఈ ఏడాది పోలీసు శాఖ, ఆరోగ్య దేవాదాయ శాఖల సమన్వయంతో భక్తులందరికి వైద్య అవసరాలను పోలీసుల అందించారు. అంతేకాకుండా ఎటువంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే హనుమంతవాక జంక్షన్ సమీపంలోని బీఆర్టీఎస్ రోడ్లో చిన్నపాటి సంఘటన తప్ప ప్రశాంతంగా జరగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనలో ఎస్. హరిని, పి. వైష్ణవి ప్రమాదానికి గురయ్యి, వారి కాళ్లకు గాయాలయ్యాయి. వీరు భక్తులకు వైద్య సహాయం అందించి పోలీసులు వైద్యులచే చికిత్స అందించగలిగారు. గిరి ప్రదక్షిణ విజయవంతం కావడంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని ఈ సందర్భంగా సిపి అభినందించారు.

# రావణాపల్లి రిజర్వాయర్ కుడికాల్వ వద్ద గండి..



## గుర్తించిన రెండు గంటల్లోనే పూడ్చివేత -నర్సీపట్నం ఆర్‌డిఓ హెచ్‌డి జయరాం -పోర్లు గట్టు వద్ద ఏర్పాటు చేసిన కంచే గండికి కారణమా?

గొలుగొండ జూలై 22, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం రావణాపల్లి రిజర్వాయర్ కుడికాల్వకు గండి ఏర్పడింది. సోమవారం ఉదయం గుర్తించిన స్థానికులు గుర్తించి సర్పంచ్ భర్త కోల్లు సత్యనారాయణకు సమాచారం చేరడంతో వెంటనే ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి పూడిక పనులు చేపట్టారు. వెంటనే నర్సీపట్నం అర్‌డిఓ హెచ్‌డి జయరాం రావణాపల్లి చేరుకోని గండిని పరిశీలించాచు. తక్షణం ఇరిగేషన్,రెవన్యూ,పంచాయితీ,పోలీస్ అధికారులను అప్రమత్తం చేసి యుద్ధ ప్రాధిప్రతికిన రెండు గంటలో గండిని పూడ్పించారు. తుఫాన్ ప్రభావంతో గత ఐదురోజలుగా కురుతస్తున్న వర్షాలకు రిజర్వాయర్ కు భారీగా నీరు వచ్చి చేరడంతో నీటీనిల్వ పెరిగింది. దీంతో వత్తిడి పెరిగిపోవడంతో గట్లుకు నీటి తాకిడి చేరడంతో కుడికాల్వ మదుము వద్ద చిన్నపాటి రంధ్రం ఏర్పాడి నీరు ప్రవహించడం ప్రారంభమైయ్యిందని తెలిపారు. ఉదయమే అటుగా వెళ్ళిన కొంతమంది గుర్తించి గ్రామంలో తెలియజేయడంలో భారీ ప్రమాదం తప్పింది. గ్రామ ప్రజలు తీవ్ర అందోళనకులో గురయ్యారు. ఇరిగేష్ ఎఇ సూర్య, డిప్యూటీ తహశీల్దార్ భరత్,అర్ఐ కొండ బాబు, కార్యదర్శి అప్పారావు, ఇరిగేషన్ సహయక సిబ్బంది,స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మూడు జిల్లాల న్యాయమూర్తులకు..

7వ పేజీ తరువాయి..

యుయు ప్రసాద్, 3అడిషినల్ డిస్ట్రిక్ట్ జిల్లా, సెషన్స్ జడ్జి కమ్ సెప్షాషల్ ఏసిబి కేసుల కమ్ న్యాయమూర్తి ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి, విశాఖ, సీహెచ్ సురేంద్రసింగ్, సుప్రీం కోర్టు మధ్యవర్తిత్వం సంధి ప్రాజెక్ట్ కమిటీ యొక్క ప్రాజెక్ట్ కమిటీ సీనియర్ శిక్షకుడు ఎంసిపిసి, న్యూఢిల్లీ శిక్షకుడు ఎం.వెంకట శేషమ్మ, కార్యదర్శి జిల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీ కమ్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) విశాఖపట్నం పాల్గొన్నారు.

# ఇన్‌స్పైర్ మనక్ గోడపత్రిక ఆవిష్కరణ

విశాఖపట్నం, జూలై 22, ప్రభాతవార్త

ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ పర్స్యూట్ ఫర్ ఇన్‌స్పైర్డ్ రీసెర్చ్ మిలియన్ మైండ్స్ ఆగ్మెంటింగ్ నేషనల్ ఆస్పిరేషన్స్ అండ్ నాలెడ్జ్ (మనక్) కార్యక్రమం గోడపత్రికను జిల్లా కలెక్టర్ సోమవారం కార్యాలయంలో ఆవిష్కరించారు విద్యాశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, జిల్లా విద్యాశాఖా అధికారి ఎల్.చంద్రకళ, జిల్లా సైన్స్ అదికారి కె.ప్రసాద్ ఇతర జిల్లా అధికారులు భాగస్వామ్యమై గోడపత్రికను ఆవిష్కరించారు ఈకార్యక్రమంలో ప్రత్యేక ఉపకలెక్టర్లు వివిధ శాఖల జిల్లా అధికారులు జీవీఎంసీ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి 37 ఫిర్యాదులు

అనకాపల్లి, జూలై 22, ప్రభాతవార్త

ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబందిత పోలీసు అధకారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ ఎం దీపిక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకార్యక్రమానికి 37ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. వీటిలో ఆస్తి తగాదాలు కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయని అన్నారు నేరుగా ఫిర్యాదుదారులు నుంచి ఆర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యలను క్షుణంగా పరిశీలి స్తున్నామని అన్నారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాదితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదనపు ఎస్పీ విజయభాస్కర్ ఎస్సై సావిత్రి పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు..

అనకాపల్లి, జూలై 22, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే ఆర్జీదారుల సమస్యలపై జవాబు దారీతనంతో స్పందించి అర్జీలు పునరావృత్తం కాకుండా పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ జిల్లా అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ప్రతి ఫిర్యాదుపై అధికారులు తీసుకున్న చర్యలతో అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండలాని సూచించారు పీజీఆర్ఎస్ అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని దీనికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధ్యక్షతన జరిగింది ఈకార్యక్రమంలో వివిద గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను స్వయంగా అలకించి స్వీకరించారు వెంటనే సంబందిత శాఖాధికారులకు సిఫార్సు చేసి అర్జీదారుల సమస్యలను క్షుణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదికారులను ఆదేశించారు.. జిల్లా స్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడాలని సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నీర్ణిత సమయంలోగా అర్జీదారుడని సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. గ్రామ మండల స్థాయిలో అధికారులు ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారించాలని తద్వారా జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీదారుల సంఖ్య తగ్గుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. డిప్యూటీ కలెక్టర్లు ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి రమామణి భాగస్వాములై అర్జీదారుల నుంచి పలు వినతులను స్వీకరించారు. అన్ని విభాగాల జిల్లా స్థాయి అధికారులు ఇతర అధికారులు హాజరయ్యారు. కాగా సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 175వినతులు అందాయి వాటిలో రెవెన్యూశాఖకు చెందినవి 102, ఉండగా పోలీసు శాఖ సంబందించి 13 సర్వేసెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్సు సంబందించి 14, పంచాయితీరాజ్ శాఖకు సంబంధించి 9, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి 5ఉన్నాయి అలాగే ఇతరవిభాగాలకు సంబందించి 32 వినతులు వచ్చాయి.

# విద్యుత్ ప్రమాదాలను అరికడదాం..

7వ పేజీ తరువాయి..

తడి చేతులతో ఆన్ ఆఫ్ చేయరా దన్నారు. చిన్న పిల్లలను కరెంటు వస్తువులను తాక నీయరాదని ఇంటి సర్వీసు వైరు తెగినా జాయింట్‌స కట్ అయిన వాటిని ఎట్టి పరిస్థితులలోనూ తాకకూడదన్నారు వర్షం పడుతున్నప్పుడు విద్యుత్ స్తంబాలు స్టేవైర్లను ముట్టుకొనరాదని ఇంటి పరిసరాలలో చెట్లు కరెంటు పోల్స్ పడినా వాలినా, కరెంటు వైర్లు తెగినా వెంటనే విద్యుత్ కార్యాలయం లేదా కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఇంటి ఆవరణలో వున్న నీళ్ళు మోటర్, నీటి పంపులను వాటికి వున్నకరెంటు వైర్లను, జాయింట్స్‌ను తాకకూడదని గాలి వాన సమయంలో కరెంటు లైన్ క్రింద నిలబడటం కానీ కూర్చోవడం కానీ చేయరాదని ఏ ప్రదేశములోనైనా విద్యుత్ ప్రసాదరం జరిగే తీగలు (కండక్టర్) తెగి పడి వుంటే దానిని విద్యుత్ ప్రసారం ఉన్నదిగా పరిగణించి సరియైన రక్షణ కల్పించే వరకు వాటిని నేరుగా తాకకుండా వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1912కి తెలియచేయాలన్నారు మోటర్ల స్టార్టర్లు, మోటార్లు వర్షం వల్ల నీటిలో మునగడం, పూర్తిగా తడవడం వల్ల సార్ట్ సర్క్యూట్ జరిగే ప్రమాదం ఉంద కాబట్టి రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏదైనా విద్యుత్ ప్రమాదం జరిగినట్లు గమనించిన యెడల ఆ వ్యక్తిని గాని విద్యుత్ పరికరాన్ని గాని నేరుగా తాకరాదని వెంటనే దగ్గరలోని విద్యుత్ అధికారి సిబ్బందికి తెలి యపరచాలని ఎస్ఈ తెలిపారు. ఇళ్ల భవన నిర్మాణాల సమయంలో నిర్మాణదారులు తగిన రక్షణ చర్యలు చేపట్టకుండా అజాగ్రత్తగా ఉండడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నివారించేందుకు కొన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించాలని వినియోగదారులకు ఎస్ఈ మహేంద్రనాధ్ విజ్ఞప్తి చేశారు. వినియోగదారులు వారి భవనాల ఆవరణలోని అంతర్గత వైరింగ్‌కు ఉపయోగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఇళ్లలోని స్విచ్ బోర్డులను పిల్లలకు అందనత ఎత్తులో అమర్చుకోవాలని ప్రతి ఇంటి విద్యుత్ సర్వీస్‌కు ఇంట్లో ఉపయోగించే పరికరాలకు ఎర్త్‌పైప్ ద్వారా ఎర్తింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాల్ని అరికట్టవచ్చన్నారు. ఇళ్ల డాబాల పైన దుస్తులు ఆరవేసేటప్పుడు ఇళ్ల నిర్మాణ ప్రాంతాల్లో ఇళ్లపైన, సమీపాన విద్యుత్ సరఫరా ఉంటే నిభంధనల ప్రకారం తగినంత దూరం పాటించాలన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 1912కు తెలియజేయాలన్నారు.

# రుణాల మంజూరులో..

7వ పేజీ తరువాయి..

పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం రుణాల మంజూరు చేయవలసిందిగా బ్యాంకర్లను అదేశించిందని అందులో భాగంగా మహిళలకు వివిధ పథకాలపై రుణాలు మంజూరు చేయాలని అన్నారు మహిళల అభ్యున్నతి ఆర్థికంగా అబివృద్ధి చెందేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రుణ పథకాలను ఏర్పాటు చేశాయని అన్నారు. వాటి ద్వారా ఈ ఏడాది జిల్లా లో సుమారు 6వేల మంది మహిళల చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్నవారికి వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. స్వయంగా వ్యాపారాలు వివిధ చిన్నతరహా పరిశ్రమలు తదితర వ్యాపార వ్యవహారాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేస్తారని అన్నారు. రూ.లక్ష నుంచి 10లక్షల వరకు రుణాలు వాటి అర్హత సామర్థ్యం వంటి వాటిని ఆధారంగా చేసుకొని పొందవచ్చునని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే బ్యాంకర్లు వివిద డ్వాక్రా సంఘాల రుణాలు మంజూరు చేసే విషయంలో ఖచ్చితంగా ఏపీఎం, డ్వాక్రా సీసీల ఆథరైజషన్ తో రుణాలు మంజూరు చేయాలని అర్హత లేని డ్వాక్రా గ్రుపు మహిళలకు రుణాలు చేస్తే డీఆర్‌డిఎ పరిధిలోకి తీసుకొమని హెచ్చరించారు. వివిద బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# అర్జీలు సత్వరమే పరిష్కారం కావాలి

విశాఖపట్నం,జూలై 22 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలు సత్వరమే పరిష్కారం కావాలని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లాఅధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం అందే అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని నిర్జీత గడువు లోగా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, ఆర్.డీ.ఓ.డి హుస్సేన్ సాహెచ్ భాగస్వాములై అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ఎక్కువగా వినతులు వచ్చాయి. మొత్తం అందిన అర్జీలలో 67 రెవిన్యూశాఖ, 55 జీవీఎం, 21 పోలీస్‌శాఖ, 46 ఇతర శాఖలకు చెందిన అర్జీలు ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలని అన్నారు. పరితీరులో జవాబుదారీతనం, పారదర్శకత ఉండాలని, అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు, జిల్లా అధికారులు, జీవిఎంసీ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిప్రదక్షణలో భక్తులకు..

7వ పేజీ తరువాయి..

కొడుతుందని గుర్తించామన్నారు. అది కూడా తమ సిబ్బంది ప్రజాశ్రేయస్సు దృష్ట్యా పరిష్కరించామని తెలిపారు. భారీ గుంపుల కారణంగా మొబైల్ ఫోన్లు కనెక్ట్ రాలేదని, ఫీల్డ్ నుంచి సరైన సమాచారం పొందిన తర్వాత 19.22 గంటలకు రెండు ఫీడర్లు సేవలో తీసుకొని వచ్చామని తెలిపారు. అంతరాయ వ్యవధి 40 నిమిషాలు మాత్రమేనని 2గంటలు కాదని అది కూడా ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ప్రమాదం జరగకుండా వుండడానికి ముందుస్తు చర్యగా విద్యుత్ నిలిపివేయడం జరిగింది కానీ సాంకేతిక పరమైన ఏ విధమైన కారణాల వలన అందరాయ ఏర్పడలేదు అని వివరించారు.

# జివిఎంసి స్థాయీ సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

## జివిఎంసి ఇన్ చార్జ్ కమిషనర్ , విశాఖపట్నం జిల్లా కలెక్టరు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.

విశాఖపట్నం, జూలై, 22, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయీ సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయడమైనదని జివిఎంసి ఇన్ చార్జ్ కమిషనర్ మరియు విశాఖపట్నం జిల్లా కలెక్టరు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జివిఎంసి నందు ప్రస్తుత స్థాయీ సంఘం కాలపరిమితి ముగిసినందున, తదుపరి స్థాయీ సంఘ సభ్యులను ఎన్ను కొనుటకు సోమవారం ఎన్నికల నోటీసు జారీ చేయడమైనదని తెలిపారు. ఈ స్థాయి సంఘం ఎన్నికలకు సంబంధించి నామినేషన్ పత్రములు కార్యాలయం పని వేళలలో జివిఎంసి కార్యదర్శి విభాగం నుండి పొందవచ్చని తెలిపారు.స్థాయీ సంఘం సభ్యుల ఎన్నిక ప్రక్రియ నియమావాళికి సంబంధించి తేది 22.07.2024 నుండి తేది 30.07.2024 వరకు ప్రతి రోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని అదనపు కమీషనర్ (జనరల్) కార్యాలయం నందు నామినేషన్లు స్వీకరించబడునని, తేది 30.07.2024 సాయంత్రం 5 గంటలకు మొత్తం అందిన నామినేషన్లు జాబితాను ప్రచురించబడునని, తేది 31.07.2024 ఉదయం 11 గంటల నుండి నామినేషన్ల స్క్రూటినీ జరుగునని, అదే రోజున అర్హత గల ప్రామాణికమైన అర్హత కలిగియున్న నామినేషన్ల జాబితాను ప్రచురించబడునని తెలిపారు, తేది 03.08.2024 మద్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణకు తుది గడువని. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రచురించబడునన్నారు. తేది 7.08.2024 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జివిఎంసి ప్రధాన కార్యాలయం నందు గల సమావేశ మందిరం ఎన్నికల ప్రక్రియ , ఓట్ల లెక్కింపు జరిపి తుది ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు.

# మా బలం మాకుంది

## మేమేలా గెలుస్తామో మీరే చూడండి

## స్థాయి సంఘం ఎన్నికలు, కౌన్సిల్ సమావేశం విషయమై ఇన్చార్జ్ కమిషనర్ ని కలిసాము

## వినతి పత్రం కూడా ఇచ్చాము

## వైసీపీ డి.ఎం లు జియ్యని కట్టమూరి ఫ్లోర్ లీడర్ బాణాల

విశాఖపట్నం, జూలై, 22, ప్రభాతవార్త

ఆగస్టు 7వ తేదీన సాయి సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఇంచార్జి కమిషనర్ చెప్పారని వైసీపీ డిపూటి మేయర్లు జియ్యని శ్రీధర్, కట్టమూరి ప్రసాద్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొలగాని శ్రీనివాసరావులు తెలిపారు. సోమవారం జీవీఎంసీ వైసీపీ ఫ్లోర్ లీడర్ ఛాంబర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీరు మాట్లాడుతూ ఆగష్టు నెల 2వ వారంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించేందుకు ఇంచార్జి కమిషనర్ ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారన్నారు. వైఎస్సార్ సీపీకి చెందిన పలువురు కార్పొరేటర్లు కూటమిలో చేరిన విషయమై వీరు ప్రస్తావించారు. పార్టీ మారిన వాళ్ళు పదవులకు కూడ రాజీనామా చేసి వెళ్లి ఉంటే సరిగా ఉండేదన్నారు. వీరిని కూటిమి ఆహ్వానించడం సిగ్గుచేటు అన్న వీరు ప్రలోభాలకు గురి చేసి కొందరు కార్పొరేటర్లు ను కూటమిలో చేర్చుకోవడం విష సంస్కృతి కాదా అని నిలదీశారు. అయినా సరే తమ ప్రాబల్యం తగ్గదని వెళ్లిన వారు స్థాయి సంఘం ఎన్నికల సమయానికి చేసిన తప్పు సరిదిద్దుకుని వెనక్కి వచ్చేస్తారని అన్నారు. తమ అధినేత జగన్ మోహన్ రెడ్డి పై తమకు ఉన్న అపారమైన నమ్మకం అది అని చెప్పారు. కూటమి లోకి వెళ్ళిన కార్పొరేటర్లు ను నేరస్తుల్ని చూస్తున్నట్లుగా వారు చూస్తున్నారని, ఎందుకు కూటమిలోని కి వెళ్ళామా? అని ఇప్పటికే వెళ్లిన వాళ్ళు పశ్చాత్తాపం పడుతున్నారని చెప్పారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో శత శాతం గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేసిన వీరు వైసీపీ భీ-ఫారం పొంది ఎన్నికల్లో విజయం సాధించిన మా కార్పొరేటర్లు ను కూటమి సిగ్గు లేకుండా ఎలా తీసుకుందని, వీరు ఎలా వెళ్లిపోయారని అన్నారు. ఒకవేళ నిజంగా వెళ్లాల్సి వస్తే పదవులకు రాజీనామా చేసి ఏ పార్టీలో చేరుతున్నారో ఆ పార్టీ నుంచి పోటీ చేసి గెలవాలని హితవు పలికారు. ఇదిలా ఉండగా మేయర్ పీఠం కోసం తెలుగుదేశం. జనసేన పార్టీలు అడదారులు తొక్కడం విడ్డూరంగా ఉందన్నారు. అందుకు వైఎస్సార్ సీపీకి చెందిన పలువురు కార్పొరేటర్లకు ఎర వేయడం. లేదా ప్రలోభాలకు గురి చేయడం లేదా వ్యాపారరీత్యా మీ పనులు సాగనివ్వమని హెచ్చరికలు చేసి బెదిరించడం ఎంతవరకు సమంజసం అన్నారు. మరీ ముఖ్యంగా వెళ్లిన వారిలో సగ శాతం మంది వైఎస్సార్ సీపీలో పలు పదవులు అనుభవించినవారేనని, మరి ఏమి ఆశించి కూటమిలో చేరారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఉన్నది 19 నెలలేనని మీలాగే కూటమిలో కూడా పనిచేసిన కార్యకర్తలు, నాయకులు ఉన్నారని, ఈ సాంప్రదాయం ఏ పార్టీకీ మంచిది కాదని హితవు పలికారు. తమకు వచ్చినవి 40 శాతం ఓట్లునీ, తగ్గింది కేవలం 10 శాతం మాత్రమే నని పేర్కొన్న వీరు దేశ రాజధాని ఢిల్లీ వేదికగా మా పార్టీ అదినేత జగన్మోహన్రెడ్డి చేపట్టనున్న నిరసనకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి పయనమవుతున్నామని చెప్పారు. వచ్చే నెల 7వ తేదీన నిర్వహించనున్న స్థాయి సంఘం ఎన్నికల్లో శత శాతం గెలిచి తీరుతామని చెప్పుకొచ్చారు. కౌన్సిల్ సమావేశంలో మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన పలు అభివృద్ధి పనులు, వార్డుల్లో మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించడం జరుగుతుండన్నారు.

# హెల్మెట్ ధరించకపోతే ఉపేక్షించం

## నిభందనలు ఉల్లంఘిస్తే చర్యలే - శిరస్త్రాణం తో ప్రాణాలకు రక్షణ

## నెక్స్ట్ జెన్ ఎమ్ పరిహాహన్ యాప్ ద్వారా చలానాలు తెలుసుకోవచ్చు

## ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావు

విశాఖ క్రైమ్, జూలై, 22, ప్రభాతవార్త

ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించకపోతే ఉపేక్షించవద్దని హైకోర్టు స్పష్టం చేయడంతో ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించారు. హెల్మెట్ ధరించాల్సిన అవసరం, ధరించకుండా సంభవించే దుష్ప్రభావాలపై వాహన చోదకులలోఅవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసులను, న్యాయ సేవాధికార సంస్థను ధర్మాసనం ఆదేశించడంతో ఆ దిశగా ట్రాఫిక్ పోలీసులు కృషి చేస్తున్నారు.. ఈ మేరకు సోమవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ట్రాఫిక్ ఏడిసిపి శ్రీనివాసరావు హెల్మెట్ ఆవశ్యకత అలాగే చలానాలు కట్టే విధానాన్ని తెలియజేసారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకంతో తమ ప్రాణాలు కాపాడుకోవచ్చని అన్నారు. రోడ్డుపై ప్రయాణించేటపుడుద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, వెనుక కూర్చున్న వారుకూడా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోతే మోటార్ వెహికల్ చట్టం ప్రకారం జరిమానా విధిస్తామని హెచ్చరించారు.సిటీ పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సిటీ పరిధిలో 44 ముఖ్య మైన కూడల్లలో పబ్లిక్ అడ్డస్సింగ్ సిస్టం ల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. బైక్ నడిపే వ్యక్తిగానీ , వెనుక కూర్చున్న వ్యక్తిగానీ, ఇద్దరిలో ఏ ఒక్కరు హెల్మెట్ ధరించకపోయినా రూ. 1035 చలానా విధించబడునని అన్నారు. హెల్మెట్ ధరించకుండా బైక్ నడిపి, ప్రమాదానికి కారణమైనట్లయితే డ్రైవింగ్ లైసెన్స్ , మూడు నెలల పాటు సస్పెండ్ చేయబడునని అన్నారు. ట్రాఫిక్ పోలీసులు విధించిన చలానాలు గురించి తెలుసుకోవాలంటే మొబైల్ ఫోన్లో ప్లే స్టోర్ నుండి నెక్స్ట్ జెన్ ఎమ్ పరిహాహన్ అనే అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఆ తర్వాత అప్లికేషన్ లో డీటెయిల్స్ నింపిన తర్వాత ఎమ్ పిన్ జనరేట్ చేసుకోవాలన్నారు. అప్లికేషన్లో ట్రాన్స్పోర్ట్ సర్వీసెస్ అనే ఐకాన్ క్లిక్ చేసిన తర్వాత పేమెంట్ చలానా అనే ఆప్షన్ ఎంచుకొని, వాహనం రిజిస్ట్రేషన్ నెంబర్, చివరి 5 అంకెల చాసీ నెంబర్ , చివరి ఐదు అంకెల ఇంజన్ నెంబర్ ఎంటర్ చేసి వాహనం పై ఉన్న చలానాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఆ తర్వాత వాహనచోదకులకు నచ్చిన పేమెంట్ గెట్ వే ఎంచుకొని పేమెంట్ చేసుకోవచ్చని అన్నారు.

# తుఫాను వీడిందా

## విశాఖ తెప్పరిల్లిందా - కొన్ని స్కూల్లు సెలవు మిగిలినవి యధావిధే

## 4వ రోజు 28 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు - గాయాల పాలైనట్లు కూరగాయలు ధరలు నింగిలోనే

విశాఖపట్నం, జూలై, 22, ప్రభాతవార్త

తుఫాను వచ్చి వెళ్లి నాలుగు రోజులు అయ్యింది అయినా వర్షం మాత్రం విశాఖను వీడలేదు. తేరిపివ్వని వాన అటు ముసురూ కాదు ఇటు తెప్పిరిల్లనూ లేదు. మధ్యస్థంగా కురుస్తూనే ఉన్న విడవని వాన మధ్యతరగతి, పేద వర్గాల వారికి ఆదాయం లేకుండా మాత్రం చేసింది. చిరు వ్యాపారులు, దినసరి కూలీలు మాత్రం పనుల్లేక ఆదాయం రాక విల విల లాడిపోయేలా చేసింది. తుఫాను కరుణించి దారి మళ్లిపోయినా పేద మధ్యతరగతి వర్గీయుల బ్రతుకులు మాత్రం చీదేసినట్లు అయిపోయాయి. 28 డిగ్రీల సెల్సియస్ దాటి వర్షపాతం నగరంలోనూ, పౌర విమాన కేంద్రంలోనూ నమోదు అధికారిక సమాచారం. చాల చోట్ల చెట్లు కూలిపోయి రాక పోకలకు అంతరాయం కలిగించింది. అధికారికంగా పాఠశాలలకు సెలవు ఇవ్వక పోయినా కొన్ని పాఠశాలలు సెలవు ఇవ్వగా, మరికొన్ని యధావిధిగా నడిచాయి. సాయంత్రానికి వాల్తేరు లో 3.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. పౌర విమానయాన కేంద్రంలో 2.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. రాత్రి వర్షపాతం కూడా ఇంచుమించుగా ఇలాగే ఉంది. తుఫాను తీవ్రత నుండి వర్షం గాను, అది కాస్తా జల్లుగాను మారిన పరిస్థితి ఆశాజనకంగానే ఉంది. మరో పక్క జిల్లా కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షపాతం నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాలూ ఇబ్బందుల పాలైన జిల్లాలోని పంటలు, కొట్టుకు పోయినా వాగులు వంకలు రోడ్లు, కూలిపోయిన ఇల్లు, పాక్షికంగా దెబ్బ తిన్న ఇల్లు, కార్యాలయాలు వంటి వాటి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చే పనిలో బిజీ అయ్యారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాలు వర్షం మాటున ఇంకా తెరిపివ్వనట్లె ఉండగా సిటి లో మాత్రం కాస్త ఊరడిల్లినట్లె కనిపిస్తోంది.

# జివిఎంసి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 56 వినతులు

## నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

విశాఖపట్నం, జూలై, 22, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పీజీఆర్ఎస్) కు 56 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అదనపు కమిషనర్ (జనరల్) డా.వై.శ్రీనివాసరావు తో కలిసి ఆమె నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం లో జివిఎంసికి సంబంధించి 56 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగినదని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 10, 3వ జోన్ కు 09, 4వ జోన్ కు 16, 5వ జోన్ కు 01, 6వ జోనుకు 09, 7వ జోన్ కు 01, 8వ జోన్ కు 05, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 04 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి పరిపాలన విభాగమునకు 01, రెవెన్యూ విభాగమునకు 04, ప్రజారోగ్య విభాగమునకు 03, పట్టణ ప్రణాళిక విభాగమునకు 29, ఇంజినీరింగు విభాగమునకు 08, ఉద్యాన వనం విభాగమునకు 01, యు సి డి విభాగానికి 10 కలిపి మొత్తంగా 56 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ (జనరల్) డా.వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానరు బి.సురేష్ కుమార్, ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ. వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, అందరు పర్యవేక్షక ఇంజినీర్లు, కార్యానిర్వాహక ఇంజినీరు సుబ్బారావు, డిపిఓ చంద్రిక, సివిఒ డా.ఎన్.కిషోర్, బయోలజిస్ట్ సాంబమూర్తి, ఎసిపి లు, యుసిడి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లిభద్ర సమీపంలో జంఝావతి కాలువకు గండి



గరుగుబిల్లి, జూలై 22 ప్రభాతవార్త :

మండలంలోని ఉల్లిభద్ర సమీపంలో జంఝావతి కాలువకు ఆదివారం రాత్రి గండి పడింది. రైతులు అప్రమత్తమై సోమవారం ఉదయం గండిని ఒర్బుటతో కాలువకు ఆనుకుని ఉన్న తామర చెరువుకు వద్ద ప్రమాదం తప్పింది. జంఝావతి ప్రాజెక్టు నుంచి ఈ నెల 4వ తేదీన 200 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. ప్రస్తుతం ప్రధాన కాలువ నుంచి వంద క్యూసెక్కుల పిల్లకాలువ నుంచి వంద క్యూఎక్కు నీరు సరఫరా అవుతుంది. ఈ నీరు పులిభద్ర వద్ద కాలువలోకి ఆదివారం రాత్రి ప్రవేశించిన సమయంలోనే గండి పడింది. గత మూడు రోజులుగా కురుస్తునన వర్షాలతో వరద ఉధృత పెరిగి కాలువకు గండి పడేటట్లు తెలుస్తోంది. గత కొన్నాళ్ళుగా కాలువకు అవసరమైన మరమ్మతులు నిర్వహించకపోవడంతో గండ్లు పడుతున్నాయి. వీటిని ఉద్చేందుకు అవసరమైన నిధులు మంజూరు కావడం లేదు. దీంతో రైతులే స్వయంగా గండ్లను ఊడ్చుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. దీనిపై ప్రాజెక్టు అధికారి శ్రావణి వివరణ కోరగా ప్రదాన కాలు పరిధిలో కొమరాడ మండలం విక్రంపురం నుంచి నిడగల్ల వరకు పనులు నిర్వహించాల్సి ఉంది. నాలుగు పనులు నిర్వహణకు 17.30 లక్షలతో ప్రతిపాదన చేశాము నిధులు మంజూరు కాగానే పూడిక తీతలు కాలువలు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కాలువకు గండ్లు పడకుండా సిబ్బందితో పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధిపై అసెంబ్లీలో గలమెత్తిన కోళ్ల



శృంగవరపుకోట, జూలై 22 ప్రభాతవార్త :

ఎస్.కోట నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అసెంబ్లీలో గళ మెత్తాల్సిన అవసరం అసన్నమైంది. ప్రస్తుతం మొట్టమొదట అసెంబ్లీ సమావేశాలు ప్రారంభ మైన నేపేథ్యంలో నియోజకవర్గంలోని అభి వృద్ధి పనులపై కోళ్ళ అసెంబ్లీలో ప్రస్తావించాలి ఇప్పటికే నియోజకవర్గంలో అనేక సమస్యలు పేరుకుపోయాయి. గత ప్రభుత్వంలోని అయిదేళ్ళలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని వాదను ప్రజల నుంచి గట్టిగానే వినవస్తున్నాయి. ఇక ఎమ్మెల్యే కోళ్ళ ముందునన సమస్యలను ఆమె అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కరించాల్సి ఉంది. కొత్తవలస మండల రెల్లిలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపై కోళ్ళ గట్టిగానే గళమెత్తాలి. నియోజక వర్గ ప్రజలు జరిగిన ఎన్నికల్లో అత్యధిక మోజారిటీతో ఆమెను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధి చేస్తారని గంపెడాశలు పెట్టుకున్నారు. మరి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో కోళ్ళ అసెంబ్లీలో ఏ మేరకు గళమెత్తుతారో నియోజకవర్గ ప్రజలు ఆశలు ఏ మేరకు నెరవేరుస్తారో వేచి చూడాల్సిందే.

# తక్కువ ఖర్చుతో చేసిన బోధనోపకరణాల ప్రదర్శన



రామభద్రపురం, జూలై 22 ప్రభాతవార్త :

స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం కార్యక్రమంలో భాగగా మొదటి రోజు తక్కువ ఖర్చుతో కూడిన బోదన ఉపకరణాలు తయారీ ప్రదర్శన జరిగింది. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కె.దాలినాయుడు విద్యార్థులకు యుక్తమైన చార్జులను ఎంపిక చేసి తక్కువ ఖర్చుకు అట్టలపై అనేక రకాల చిత్రాలను అమర్చి పిల్లల చేత కూడా తయారు చేయించి అరోతరగతి విద్యార్థులతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి ఆర్.పెంటయ్య, ప్రదనపాధ్యాయుడు సి.కె కామేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో బలమైన బోదనోపకరణలు తయారు చేయండం లో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సాంఘిక శాస్త్ర పాఠాలను బోదించడానికి తక్కువ ఖర్చుతో కూడిన బోదనోపకరణలను కె.దాలినాయుడు మాస్టర్ చక్కగా తయారు చేసి ఉపాధ్యాయులకు స్ఫూర్తినిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీదేవి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పత్తి పంటను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్త



దత్తిరాజేరు, జూలై 22 ప్రభాతవార్త :

మండలంలోని మరడాం, వి.కృష్ణాపురం గ్రామాలో వరి పత్తి పంటలను వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎం.వి.శ్రీనివాస్ వ్యవసాయ ఉపసంచాలకులు మహరాజన్ సోమవారం పరిశీలించారు. ప్రతి పంటపై రైతులకు సలహా సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఒక ఎకరా పత్తి మడికి 25 కేజీలు యూరియా 50 కేజీల డిఏపి ఈ పదునులో వేసుకోవాలి. పత్తిలో ప్రస్తుతం ఉన్న కలుపు నివారణకు ఒక్క ఎకరానికి పైదుథయో బ్యాక్ సోడియం 250 ఎంఎల్ దాంతో పాటు క్విజ్లాల్లో పాస్ ఇథైల 400 ఎంఎల్ కలిపి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. వరి నారుమాడిలో ఐదు సెంట్లు నారుమడికి 800 గ్రాములు కార్బొషియం త్రీజీ గురుకల వేసుకోవాలని రెండు కేజీల యూరియా మూడు కేజీలు డిఏపి వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు నీలాకృష్ణ, వి.ఎ.ఎ కృష్ణవేణి రైతులు పాల్గొన్నారు.

# 22 నుంచి అన్ని పాఠశాలల్లో శిక్ష సప్తాహ్ : ఎంఇఓ



లక్కవరపుకోట, జూలై 22 ప్రభాతవార్త :

ఈ నెల 22 నుంచి మండలంలోని కేంద్ర ప్రభుత్వ విద్యావిధానం ఎన్ఇపి 2020 నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా అన్ని పాఠశాలలో జూలై 22 నుంచి 28 వరకు శిక్షా సప్తాహ్ కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని ఎంఇఒ హెచ్ కూర్మ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎల.కోట కెజిబివి ఎల్.కోట నందు బోదన అభ్యాసన సామాగ్రి దినోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. సమగ్ర శిక్షా రాష్ట్ర పదకం సంచాలకులు ఆదేవాలు మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వాబాష్ అబియాన్, ఈ కార్యక్రమంలో ఎంఇఒ 2 సి.హెచ్.కూర్మారావు, ఎంఇఒ 2 జి.శ్రీనివాసరావు, కెజిబివి ప్రిన్సిపాల్ బి.ప్రవీణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# తోండ్రంగి ఉన్నత పాఠశాలలో ఘనంగా శిక్షా సప్తాహ్



గరివిడి, జూలై 22 ప్రభాతవార్త :

మండలంలోని తోండ్రంగి ఉన్నత పాఠశా లలో సోమవారం జాతీయ విద్యావిధానం నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా శిక్షా సప్తాహ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాధానోపాధ్యాయులు కె.రమేష్ కుమార్ నేతృత్వంలో జరిగే కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి పి.రామారావు జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించారు. తక్కువ ఖర్చు లేకుండా ఉండే బోదనాభ్యాసన సామగ్ర స్థిర పరచి ఏర్పాటు చేసి ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు బాషలు, బాసేతర విషయాలలో పలు అంశాలను బోధనాభ్యాసన సామాగ్రి ప్రదర్శించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిల్లా బంగారు లక్ష్మి, అప్పలనాయుడు, మాజీ వైస్ ఎంపిపి బలగం వెంకటరావు, బలగం శ్రీనుతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ విద్యావిధానం విధి విధానాలు ప్రాముఖ్యత, శిక్షా సప్తాహ్ కార్యక్రమం ప్రాధాన్యతను హెచ్.ఎం రమేష్ కుమార్ సందర్భంగా వివరించారు.

# బ్రిడ్జి నిర్మాణానికి నిధులు విడుదల చేయాలి



బొబ్బిలి, జూలై 22 ప్రభాతవార్త :

రెండు రాష్ట్రాలకు, రెండు జిల్లాలకు అనుసంధానం చేసే వేగావతి నది మీద పారాది బ్రిడ్డి త్వరితగతిన పూర్తి చేయడానికి నిధులు విడుదల చేయాలని కోరుతూ నివేదికను సోమవారం అమరావతి సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే బేబినాయన వినతిని అందజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన కలెక్టర్



సాలూరు, జూలై 22 ప్రభాతవార్త :

పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిని సోమ వారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. వర్షకాలంలో సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండా లని అలాగే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. గర్భిణీ లలో రక్తహీనత రాకుండా చూడాలని అలాగే హైరిస్క్ గల గర్భిణీలను ప్రసవ నిమిత్తం వసతి గృహాలకు ముందుగానే తీసుకురావాలని ఆదేశించారు. అంతేకాకుండా బ్లడ్ స్టోరేజ్‌పై మెడికల్ ఆఫీసర్‌తో మాట్లాడుతూ రక్త కొరతను వివరించుటకు బ్లడ్ క్యాంపులు నిర్వహించాలని చెప్పారు. కలెక్టర్‌తో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ శివకుమార్, రత్నకుమారి, డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం : ఎస్పీ



గజపతినగరం, జూలై 22 ప్రభాతవార్త :

జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన గజపతినగరం సర్కిల్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేకంగా విభాగాలను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే గంజాయి మూలాలను అన్వేషించి వాటి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకుంఉటామన్నారు మత్తు పద్ధార్థులకు బానిసైన యువత తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని అన్నారు. గజపతినగరం సర్కిల్ పరిధిలో ఎన్.హెచ్ 26 జాతీయ రహదారిపై తరుచూ ప్రమాదం జరిగి స్థలాలను గుర్తించి అందుకు అవసరమైన నివారణ చర్యలు తీసుకుంటామనానరు. అంతకుముందు ఆన పోలీస్టేషన్ ప్రాంగణాలను, పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణంలో గల వాహనాలు ఏ కేసుల్లో సీజ్ చేసినవి, ఎందుకు స్టేషన్ ప్రాంగణంలో ఉన్నవి అన్న వషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీజ్ చేసిన వాహనాలను ఆయా కేసుల వివరాలను ట్యాగ్ చేఆలన్నారు. అనంతరం స్టేషన్ రికార్డులను, సిడిఫైల్స్ తనిఖీ చేసి, గ్రీవెన్స్ కేసుల్లో దర్యాప్తును పరిశీలించారు. సైబర్ మోసానికి గురైతే 1930 కు కాల చేయాలన్నారు. ఈయన వెంట డిఎస్పీ శ్రీనివాసరావు, గజపతినగరం సిఐ ఎస్.వి.ప్రభాకర్, స్పెషల్ బ్రాంచ్ సిఐ కె.కె.వి.విజయనాద్, గజపతినగరం ఎస్.ఐ యు.మహేష్, బూర్జవలస ఎస్ఐ లక్ష్మిప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

# నాగావళి కుడి కాలువలో పూడికల తీత



గరుగుబిల్లి, జూలై 22 ప్రభాతవార్త :

మండల పరిధిలో ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో సాగునీరు లేక నారమడులు ఎండిపోయిన పరిస్థితి ఏర్పడింది. గత మూడు రోజులు వర్షాలు కురవడం నారుమడులు కొంత తేరు కావడంతో రైతులు పొలాల్లో దమ్ములు పడటానికి అవకాశం ఉంది. అదికాకుండా కుడి కాలువలో పూర్తిగా తుప్పలతో పూడికలు కప్పి ఉండటం వల్ల సాగునీరు పొలాలకు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అందుకు సంబందిత కాలువ ఆయకట్టు రైతులు తమ సొంత నిధులతో కుడి కాలువ 2/5 నుంచి 5/0 వరకు మొత్తం 24 పర్లాంగుల దూరంలో రెండు మిషన్లతో కాలువలో ఉన్న పూడికలను వారం రోజులు నుంచి తొలగించడం జరుగుతుంది. సాగునీరు గురించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు వివరణ కోరగా ఒకటి రెండు రోజుల్లో కాలువల ద్వారా సాగునీరు విడిచి పెడతామని తెలిపారు.

# నాదెండ్లను కలిసిన విసినిగిరి శ్రీనివాసరావు



చీపురుపల్లి, జూలై 22 ప్రభాతవార్త :

రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను జనసేన పార్టీ చీపురు పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు సోమవారం నాడు మంగళగిరి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చందక బాలకృష్ణ, జనసేన శంకర్, దీపక్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు శాకాంబరిగా దర్శనమివ్వనున్న పోలమాంబ



మక్కువ, జూలై 22 ప్రభాతవార్త :

శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన అరాధ్య దేవత పోలమాంబ అమ్మవారి దేవాలయంలో పెద్దమ్మ వారికి, చదురుగుడి పోలమాంబ అమ్మవారికి, వనంగుడి పోలమాంబ అమ్మవార్తకు ఆషాడ మాసం సందర్భంగా మంగళవారం ఉదయం 9 గంటలకు శాకాంబరి ఉత్సవం వివిధ రకాల కూరగాయలు పండ్లు అలంకరిచి వైభవంగా జరుగుతుంది. కాబట్టి భక్తులందరూ శాకాంబరిదేవిగా పూజలందుకుంటున్న అమ్మవారిని దర్శించి ప్రసాదం స్వీకరించి అనుగ్రహం పొందాల్సిందిగా ఆలయ కార్యనిర్వహణ అధికారి వి.వి.సూర్యనారాయణ కోరారు.

# నెల్లిమర్ల ఎమ్మెల్యేకు మిరాకిల్ కళాశాలలో సన్మానం




భోగాపురం, జూలై 22 ప్రభాతవార్త :

మిరాకిల్ కళాశాలకు అటానమస్ స్థాయి గుర్తింపు లభించినందుకు మిరాకిల్ కళాశాల అద్యాపకులు కళాశాలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవిని గౌరవ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాలకు అవసరమైన మౌళిక సదుపాయాలన్నీ కల్పిస్తానని ఈ స్థాయికి కళాశాల తీసుకొచ్చిన అద్యాపకులందరినీ కూడా అభినందించారు. అలాగే ఈ నియోజకవర్గంలో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తున్నానని మీ దృష్టికి ఏ విధమైన సమస్యలున్న తక్షణమే అవి నాకు అందేలా తెలియజేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశా డీన్ బెహరా శ్రీనివాసరావు, తదతరులు పాల్గొన్నారు.

# అనాధ మహిళమూర్తికి అంతిమయాత్ర



చీపురుపల్లి, జూలై 22 ప్రభాతవార్త :

అనాధ మహిళ శవానికి అంతిమ యాత్రలు నిర్వహించి తమ మానవ త్వానిన చాటున్నారు. పట్టణంలోని హైస్కూల్ దగ్గర కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న చీపురుపల్లి వాసి గుర్తు తెలియని మహిళ చనిపోయింది. గత కొద్ది రోజులుగా ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ, అతని స్నేహితుడు పైడిరాజు సహకారంతో ఆమెకు వైద్య సేవలు కూడా అందించారు. సోమవారం శ్రీ కనకమహాలక్ష్మి ఆలయం దగ్గర వెళ్ళే దారిలో ఆమె చనిపోయింది. ఈ సమాచారాన్ని చీపురుపల్లి జడ్పీటీసీ వలిరెడి శ్రీనివాసులనాయుడుకి ఆశయ సంస్థ రమణ తెలిపారు. ఆయన చీపురుపలి ఎస్.ఐ కిరణ్‌కుమార్‌నాయుడుకి సమాచారం అందజేశారు. దీంతో ఎస్.ఐ కిరణ్ గుర్తు తెలియని మృతేదహానికి అంత్యక్రియలు చేయమని ఆశయ సంస్థ ప్రతినిధి రమణకు తెలిపారు. ఈ అంతిమయాత్రలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ, కోట్ల పైడిరాజు, తాడ్డి సీతాలక్ష్మి, మానవీయ స్వచ్ఛంద సంస్థ అద్యక్షుడు బి.వి గోవిందరాజు, కనకరత్నం, నారాయణరావు, సత్యం సంస్థ సభ్యులు పాల్గొని అంత్యక్రియలు నిర్వహించారు. అనాధ శవానికి అంతిమయాత్ర నిర్వహించిన మానవతావాదులకు పలువురు అభినందించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

# ఆశాల నియామకాలపై ఆర్డీఓ విచారణ



పాచిపెంట, జూలై 22 ప్రభాతవార్త :

కమ్యూనిటీ హెల్‌వర్కర్లు, ఆశ వర్కర్ల నియామకాల్లో అక్రమాలు జరిగాయని గత రెండు వారాల క్రితం పాచిపెంట సర్పంచ్ పి.సంతోషి పార్వతీపురంలో నిర్వహించిన గ్రీవెన్స్‌కు ఫిర్యాదు చేసిన విషయం అందరికీ విదితమే. అదేవిధంగా ఇటీవల జరిగిన మండ సమావేశంలో శిశు సంక్షేమ గిరిజనశాఖమంత్రి సంధ్యారాణికి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకి ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు సోమవారం పార్వతీపురం ఆర్డీవో కె.హేమలత పాచిపెంట తహశీల్దార్ కార్యాలయంలో సమగ్ర విచారణ నిర్వహించారు. వివరాల్లోకి వెళితే గతంలో పాచిపెంట మండలానికి 60 కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, ఆశ వర్కర్లును స్థానిక వైద్యాధికారి గంటా వెంకటరమణ నియమకాలు జరిపారు.నిబంధనలు అతిక్రమించి, నిబంధనలకు విరుద్ధంగా ఆశా వర్కర్లు నియామకాల్లో అక్రమాలు జరిగాయని సర్పంచ్ చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. వాస్తవంగా స్థానిక సర్పంచ్, వార్డ్‌సభ్యులు తీర్మానం మేరకు నియామకాలు జరగాల్సి ఉన్నప్పటికీ నిబంధలకు విరుద్ధంగా ఈ నియమాకాలు జరిగాయని సర్పంచ్ చేసిన ఫిర్యాదు ప్రతిలో ఉంది. తన సంతకం పోర్జరీ చేసి పంచాయతీ తీర్మానం చేసినట్లు జిల్లా వైద్యాధికారిని నిమ్మించి నియామకాలు జరపారని ఆరోపణలు చేశారు. ఒక్కొక్క పోస్టుకు లక్షల రూపాయలు తీసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వైద్యాధికారి ప్రాథమిక వైద్య కేంద్రం సమీపంలో ఉన్న పాత బిల్డింగ్‌లు కూలదోసిన తరువాత పాత ఐరన్ వేలం వేయంకుడా జిల్లా అధికారులకు తెలియజేయకుండా ప్రైవేటు వ్యక్తులకు విక్రయించినట్లు ఫిర్యాదు చేశారు. వచ్చిన డబ్బులు ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని ఆమె ఆరోపించారు. సర్పంచ్ అయినప్పటికీ ఆసుపత్రి కమిటీలో సభ్యరాలుగా నియమించకపోవడం నిబంధనలకు విరుద్ధమని సర్పంచ్ సంతోషి చేసిన ఫిర్యాదు తొలుత ఆర్డీఓ స్థానిక వైద్యాధికారిని జి.విరమణని పిలిచి దర్యాప్తు నిర్వహించారు. అదేవిధంగా సిబ్బంది సిబ్బంది రమాదేవి, రాములమ్మ, ఎ.ఎన్.ఎం రూప, సాయి ఆశవర్కర్లను దర్యాప్తునకు పిలిపించి ఒక్కొక్కరిని పిలిచి తహశీల్దార్ కార్యాలయంలో సమగ్ర విచారణ జరిపారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు ఆశ వర్లకర్కు నియామకాలు ఏ విధంగా జరిగాయో సంబంధిత డాక్టర్ వెంకటరమణను అడిగి తెలుసుకున్నారు. నివేదికను కలెక్టర్ శ్యాంప్రసాద్‌కు అందజేస్తానని, తదుపరి చర్యలు ఆయన తసీఉకుంటారని ఆమె విలేకర్లకు తెలిపారు. మద్యాహ్నం ప్రారంభించిన దర్యాప్తు ప్రక్రియ సాయంత్రం ఆరు గంటల వరకు పూర్తి కాకపోవడం గమనార్హం.

# సీఎం దృష్టికి పూర్ణపాడు-లాబేసు వంతెన : ఎమ్మెల్యే



కురుపాం, జూలై 22 ప్రభాతవార్త :

పూర్ణపాడు లాబేస్ వంతెన విషయమై ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం టిడిఎల్పీ సమా వేశంలో అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఈ వంతెనను పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు. వంతెన పూర్తి కాకపోవడంతో కొమరాడ మండలంలో గల తొమ్మిది పంచాయతీలు ప్రజలు మండల కేంద్రాలకి చేరటానికి ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్ళాలని ఆమె తెలిపారు. గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి కలిసి నియోజకవర్గంలో పలు సమస్యలను వివరించినట్లు ఆమె పేర్కొన్నారు.

# కలుపు యాజమాన్య పద్ధతి పాటించాలి : ఎడిఎ



గజపతినగరం, జూలై 22 ప్రభాతవార్త :

రైతులు ఎద పద్ధతిలో వరిని సాగు చేసినపుడు కలుపు యాజమాన్య పద్ధతి పాటిం చాలని వ్యవసాయ సహాయ సంచాలకుడు కె.మహారాజన్ సూచించారు. మండలంలోని మదుపాడ గ్రామంలోని పొలాలను ఎడి మహా రాజన్, పలువురు శాస్త్రవేత్తలు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తిన వెంటనే మూడు రోజుల వరకు ఎకరానికి ఒక లీటర్ పెండిమితాలిన్ , ప్రిటిలా క్లోర్ 400 మి.లీలను 200 లీ నీటికి కలిపి పిచికారీ చేయాలని అన్నారు విత్తిన 4-8 రోజులకు పైరోజో సల్ఫ్యూరాన్ ఈథైల్ అనే మందును 80 గ్రా 200 లీటర్ల నీటిలో కలుపుకుని పిచికారీ చేయాలని అన్నారు. 30-35 రోజులు అయితే తుంగ, వెడల్పాటి ఆకు కలుపు ఉన్నట్లు అయితే 2,4 డి అమైన్ సాల్ట్ 400 మి.లీ ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. ఉడిచిన వరిలో కలుపు నివారణకు నారును ఉడిచిన మూడు నుంచి ఐదు రోజులలో ఎకరానికి 100 గ్రాములు పైరిజోసల్ఫ్ యురాన్ ఇథైల్ అనే మందును 200 కిలోలు ఇసుకలో కలుపుకుని పలచని నీటిలో పొలమంతా సమానంగా జల్లుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు కె.లక్ష్మణ్,ఎం.వి.వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 287 అర్జీలు



సాలూరు, జూలై 22 ప్రభాతవార్త :

సాలూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో 287 ఆర్జీలు అందగా సోమవారం ఉదయం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్.సోబిక, ఆర్డీఓ హేమలత ప్రజల సమస్యలతో కూడిన వినతులను స్వీకరించారు. అంతేకాకుండా ప్రజలు తెలియజేసిన పట్టణ మున్సిపాలిటీ, రెవెన్యూ మండలంలో పంచాయతీ గ్రామాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరంచాలని సంబంధిత అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎండిఒ ఫనీంద్రకుమార్, ఏవో గొల్లపల్లి పార్వతి పట్టన ఎమ్మార్ సింహచలం, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15న అన్న క్యాంటీన్లు ప్రారంభం

విజయనగరం, జూలై 22 ప్రభాతవార్త ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆగస్టు 15న ప్రారంభించేదుకు జిల్లాలోని మూడు అన్న క్యాంటీన్లను సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. విజయనగరం, బొబ్బిలి, రాజాం నెల్లిమర్ల మున్సిపల్ కమిషనర్లతో తన చాంబర్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. ముందుగా మున్సిపాలిటీల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యంపై వ్యాధులు వ్యాప్తిపై సమీక్షించారు. మున్సిపాలిటీల్లో పారిశుద్యాన్ని మెరుగు పరచాలని, దోమల వ్యాపిస్తే అరికట్టాలని సురోఇతమైన తాగునీటిని సరఫరా చేయాలని కమిషనర్లకు ఆదేశించారు. ఆగస్టు 15న అన్నక్యాంటీన్లను ప్రారంభించాలని సూచించామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ ఎన్‌డి అనిత, విజయనగరం మున్సిపల్ కమిషనర్ ఎం.మల్లయ్యానాయుడు, నెల్లిమర్ల కమిషనర్ బాలాజీ ప్రసాద్, బొబ్బిలి కమిషనర్ ఎల్.రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శివశక్తి అంటే ఇదే



శృంగవరపుకోట, జూలై 22 ప్రభాతవార్త :

అది దేవుడు మహాదేవుడు పరమేశ్వరుడు నామంతో గిరిజను పాదయాత్ర చేయడం అమోఘం. సోమవారం ఆల్లూరి సీతారామరాజు జిల్లా సమీపంలో ఉన్న ఒడిశా రాష్టం పాడువ గిరిజన ప్రాంతం నుంచి సుమారు 150 కిలోమీటర్ల దూరం నుంచి దాదాపు వంద మంది గిరిజన శివభక్తులు కాలినడకన విజయనగరం జిల్ల ఎస్.కోట పట్టణ సమీపంలోని కొండ ప్రాంతంలో ఉన్న పుణ్యగిరికు చేరుకున్నారు. అనంతరం మహదేవుడు పరమేశ్వరుడుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పాతపట్నంలో ప్రభుత్వ ఐటిఐని మంజూరు చేయండి

## - రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే



**కొత్తూరు, జూలై 22 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో అత్యంత వెనుకబాటుకు గురైన పాతపట్నం నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కోరారు. సోమవారం అసెంబ్లీలోని మంత్రి చాంబర్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవితో కలిసి విన్నవించారు. పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఐటిఐని మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్ మంజూరుకు అవసరమైన చర్యలు చేపడతామని ఎమ్మెల్యేకు తెలిపారు.

## మొబైల్ ఆధార్ క్యాంపులను

# ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కోటబొమ్మాళి, జూలై 22 ప్రభాతవార్త :**

ఈ నెల 23 నుంచి 27వ వరకు ఆధార్ సెంటర్ లేని సచివాలయ పరిధి గ్రామాల్లో మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎంపీడీఓ వై.పద్మజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో మొబైల్ క్యాంపులు నిర్వహిచడం జరుగుతుందని ఆధార్ సమస్య ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు.

# పాఠశాలల్లో శిక్షా సప్తహ్ కార్యక్రమం



**కంచిలి, జూలై 22 ప్రభాతవార్త :**

మండలంలో గల అన్ని పాఠశాలలో సోమ వారం శిక్షా సప్తహ్ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. టిఎల్‌ఎంను అన్ని పాఠశాలల్లో మేళా నిర్వహించడం జరిగింది. టిఎల్‌ఎంను ఉపయో గించి బోధించడం వలన విద్యార్థులకు సులభంగా అర్థమవుతుంది. కార్యక్రమంలో భాగంగా ఎంఈఓలు, సిఆర్‌ఎంటిలు పలు పాఠశాలలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# సులభతర బోధనకు టిఎల్‌ఎం దోహదం : ఎంఇఓ



**సంతబొమ్మాళి, జూలై 22 ప్రభాతవార్త :**

విద్యార్థులకు సులభతర భోదనకు బోధనోప కరణాలు (టిఎల్‌ఎం) ఎంతో దోహదపడతాయని మండల విద్యాశాఖాధికారి జలుమూరు చిన్నవాడు అన్నారు. సంతబొమ్మాళి ఆదర్శ ప్రాథమిక పాఠ శాలలో శిక్ష సప్తహ్ వారం రోజులు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన టిఎల్‌ఎం మేళాలో ఎంఈఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు మేళాను ప్రారంభించారు. ఈ మేళాలో ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలలో ఉండే వస్తువులతో విద్యార్థులకు సులభంగా అర్ధమయ్యే విధంగా తయారు చేసే బోధనోపకరణాలు విద్యా బోధనలో ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, నరసింహమూర్తి, హరిప్రసాద్, ఆనందరావు, సిమ్మన్న, ఎల్.వి.రమణ, మయూరి, భవాని, రోజారమణి, రజిని, పావని, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# 23 నుంచి స్పెషల్ ఆధార్ మొబైల్ క్యాంపులు

**కంచిలి, జూలై 22 ప్రభాతవార్త :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 23 నుంచి 27 వరకు స్పెషల్ ఆధార్ మొబైల్ క్యాంపులు మండలంలోని కంచిలి హైస్కూల్, ఎంఎస్‌పల్లి హైస్కూల్‌లో నిర్వహించబడునని ప్రజలందరూ వీటిని వినియోగించుకోవాలని మండల అధికారి, సిబ్బంది కోరారు.

# ఆధార్ స్పెషల్ క్యాంపులు వినియోగించుకోవాలి

## - జిల్లా కలెక్టర్ స్వప్నిక దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, జూలై 22 ప్రభాతవార్త :**

ఆధార్ స్పెషల్ క్యాంపులు అందరు వినియో గించుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆధార్ స్పెషల్ క్యాంపులను ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 0-5 సంవత్సరాల్లోపు పిల్లలకు బాల ఆధార్‌లు చేయుట, 5 నుంచి 7 సంవత్సరాలు మరియు 15 నుంచి 17 సంవత్సరాలు వారికి తప్పనిసరిగా బయోమెట్రిక్స్ అప్‌డేట్ చేసుకోవాలని, గత పది సంవత్సరాల కాలంలో ఆధార్ కార్డు యందు పేరు, చిరునామా మరియు పుట్టిన తేదీలలో ఎటువంటి మార్పులు చేయనివారు వారి యొక్క ఒరిజినల్ గుర్తింపు ధృవపత్రంలతో ఆధార్ క్యాంపులలో అప్‌డేట్ చేసుకోవల్సిందిగా సూచించారు. జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియెట్, ఎడ్యుకేషన్, పీడీ ఐసిడిఎస్, పిడి డిఆర్‌డిఎ, డ్వామా, జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, డిఆర్ఓ ఎం.గణపతిరావు, పీడీ డిఆర్‌డిఎ కిరణ్‌కుమార్, సీఈఓ జిల్లా పరిషత్ వెంకేటవ్వరరావు, గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి వాసుదేవరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటి సాధించిన విద్యార్థులయికు నగదు బహుమతి



**వీరఘట్టం, జూలై 23 ప్రభాతవార్త :**

మండలంలోని నీలానగరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధిం చిన ఆరుగురు విద్యార్థులకు సోమవారం నగదు బహుమతిని అందజేసినట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు గుండ్రెడ్డి రవిప్రసాద్ విలేకర్లకు తెలిపారు. అదే గ్రామానికి చెందిన పాలవలస అమ్మదమ్మ సన్యాసినాయుడు మెమోరియల్ ట్రస్ట్ తరపున పాలవలస గోపాల కృష్ణారావు ఒక్కొక్క విద్యార్థికి 2వేలు రూపాయలు చొప్పున ఆరుగురు విద్యార్థులకు 12వేల రూపాయలు నగదును అందజేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఇటువంటి ప్రోత్సాకాలను ఇవ్వడం వల్ల విద్యార్థుల్లో మరింత పోటీతత్వం పెరుగుతుందని, ఇదే తరహాలో మరింత మంది విజయ పథంలో పయనించే విద్యార్థులకు బహుమతులను అందజేస్తే విద్యార్థులు మరింతగా రాణిస్తారని ప్రధానోపాధ్యాయులు రవిప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా నగదు బహుమతిని అందజేసిన గోపాలకృష్ణారావుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నవధాన్యాల సాగుతో రైతులకు ప్రయోజనాలు

## - ఎన్‌ఎఫ్‌ఎ ముసలయ్య, ఎంటి సూర్యనారాయణ వెల్లడి



**కొత్తూరు, జూలై 22 ప్రభాతవార్త :**

నవధాన్యాల సాగుతో రైతుకు ఎన్నో రకాల ప్రయోజనాలు చేకూరుతాయని ఐటిడిఎ ఎన్‌ఎఫ్‌ఎ ముసలయ్య ఏపిసిఎన్‌ఎఫ్ ప్రాజెక్ట్ డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణలు అన్నారు. మండలంలోని మాకవరం గ్రామంలో ఐటిడిఎ ఎన్‌ఎఫ్‌ఎ ముసలయ్య డివిజన్ మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణల ఆధ్వర్యంలో గ్రామా నికి చెందిన గోవిందరావు అనే రైతు నవధాన్యాలు సాగు (పిఎండిఎస్)లో పంటకోత ప్రయోగం సీసీఈ చేశారు. ఈ నవధాన్యాల సాగు గత మూడు సంవత్సరాలుగా వివిధ రకాల విత్తనాలతో సాగు చేస్తున్నట్లు ఈ సందర్భంగా రైతు తన అనుభవాలను వ్యక్తం చేశారు. తెగుళ్ళు, శత్రుపురుగులు తగ్గాయన్నారు. ముఖ్యంగా నవధాన్యాలు సాగు చేయడం వలన పంట దిగుబడి పెరిగిందని రైతు తన గత అనుభవాలను తెలియజేశారు. పంట కోత ప్రయోగంలో 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పులో 36 కేజీల పచ్చిరొట్ట ఎరువు దిగుబడి వచ్చిందన్నారు. ఒక ఎకరానికి సుమారు 5,832 కేజీల పచ్చిరొట్ట ఎరువులు దిగుబడి వచ్చినట్లు అంచనా వేయడం జరిగిందని వివరించారు.

# మహిళా సంఘాలకు ఇంటర్నల్ లెండింగ్ తప్పనిసరి

## - లీడ్ బ్యాంక్ మేనేజర్ సూర్యకిరణ్



**ఆముదాలవలస, జూలై 22 ప్రభాతవార్త :**

మహిళా స్వయంశక్తి సంఘాలకు వారు దాచుకున్న పొదుపు డబ్బుల నుంచి సభ్యురాలి అవసరం మేరకు అప్పులు ఇచ్చుకోవడానికి ఇంటర్నల్ లాండింగ్‌ను అందరూ బ్యాంకు మేనేజర్లు ప్రోత్సహించాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎం.సూర్యకిరణ్ తెలిపారు. సోమవారం సాయంత్రం ఆముదాలవలస మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాయింట్ మండల్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలన్నిం టికీ రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్స్ అందరినీ కోరారు. ఆముదాలవలస డిసిసిబి బ్యాంకులో మాత్రమే 70 సంఘాలకు రుణాలు మంజూరు చేయడం తిరిగి సక్రమంగా రీపేమెంట్ జరగడం రెండవసారి లింకేజీకు రెడీగా ఉన్నారని, అదేవిధంగా అన్ని గ్రామీణ బ్యాంకుల్లో కూడా రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఏపీఎం కూర్మారావు మాట్లాడుతూ ఉమెన్ లీడ్ ఎంటర్‌ప్రైజెస్ కోసం సంఘాలలో ఉన్న మంచి లబ్ధిదారులకు వ్యక్తిగతంగా రుణాలు మంజూరు చేసి ఆ కుటుంబాల ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్, అసిస్టెంట్ ఎల్‌డిఎం ఉమాశంకర్, స్టేట్‌బ్యాంక్ చీఫ్ మేనేజర్ కిరణ్‌తో పాటు నాలుగు మండలాల ఏపీఎంలు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, వ్యవసాయ అధికారులు, మెప్మా సిబ్బంది, నాలుగు మండలాల బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి



**సంతబొమ్మాళి, జూలై 22 ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి మండలం నౌపడ రైల్వేగేటు సమీపంలో గుర్తు తెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలిస్తే మృతుడు టెక్కలి గొల్లవీధికి చెందిన కూన పెంటయ్య (53)గా గుర్తించారు. ఉదయం ఈ ఘటన జరిగి ఉంటుందని స్థానికులు అంటున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

# రాయితీ ఎరువులను రైతులు వినియోగించుకోవాలి



**రణస్థలం, జూలై 22 ప్రభాతవార్త :**

ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రాయితీ ఎరువులను రైతులంతా సద్వినియోగం చేసుకో వాలని తిరుపతిపాలేం సర్పంచ్ ఆకుల రవికుమార్ కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం అందించిన రాయితీ ఎరువులను ఆయన సోమవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే రైతులకు రాయితీపై ఎరువులు పంపిణీ చేయడం పట్ల రైతులంతా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండల రామునాయుడు, కూటమి నాయకులు బొంతు రమణ, మండల నారాయణ, వాళ్లే అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలి

## - టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్.తేజ చక్రవర్తి మల్ల



**టెక్కలి, జూలై 22 ప్రభాతవార్త :**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగంపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌హెచ్‌ఆర్ తేజ చక్రవర్తి మల్ల తెలిపారు. సోమవారం టెక్కలి పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మరియు ఆది ఆంధ్రవీధి కూడలిలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు కూడా హెల్మెట్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని, అలాగే ప్రతి ఒక్కరు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు డి.వి.వివేకానంద, ప్యానెల్ న్యాయవాదులు ఎం.గోవింద్, పి.మధుబాబు, ఇతర న్యాయవాదులు పి.ఆనందరావు, ఐ.మల్లేసు, ధర్మారావు, టెక్కలి పట్టణ సీఐ పి.పైడయ్య,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలపై లైంగిక వేదింపుల చట్టంపై సమావేశం



**సంతకవిటి, జూలై 22 ప్రభాతవార్త :**

మండలంలో సోమవారం ఎంపీడీఓ కార్యాల యంలో మహిళలపై లైంగిక వేధింపులు చట్టంపై సమావేశం ఏర్పాటు చేశారు. మహిళలపై జరుగు తున్న దాడులు గురించి ప్రభుత్వం కొత్త చట్టం తీసుకు రావడం జరిగింది. ఈ చట్టం గురించి సీడీపీఓ కనకదుర్గా వివరించారు. అలాగే సీజనల్ వ్యాధులు స్పెషల్ డ్రైవ్ గ్రామ సందర్శన కార్యక్రమం, హౌసింగ్ 100 డేస్ టార్గెట్ అంశాలపై సమావేశం ఏర్పాటు చేయడమైంది. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, విఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఆశ్రమ విద్యార్థులకు గొడుగులు వితరణ



**కంచిలి, జూలై 22 ప్రభాతవార్త :**

సోంపేట పట్టణానికి చెందిన పురోహిత్ ప్రకాష్, విమల దంపతుల కుమారుడు చిరంజీవి క్రియాన్స్ జన్మదినం సందర్భంగా సీతయ్య ఫౌండే షన్ వానప్రస్థాశ్రమంనకు కుటుంబ సమేతంగా విచ్చేసి అక్కడ ఆశ్రయం పొందుతూ విద్యను అభ్యసిస్తున్న నిరుపేద గిరిజన విద్యార్థులకు వర్షాకాలం దృష్ట్యా 72 గొడుగులను సహాయంగా అందజేశారు. ఆశ్రమ విద్యార్థులకు గొడుగులు వితరణగా అందజేసిన పురోహిత్ ప్రకాష్ విమల దంపతులకు సీతయ్య ఫౌండేషన్ తరపున నిర్వాహకులు గుల్ల రమేష్, మోహనరావులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బోధనా సామాగ్రి ద్వారా విద్యార్థుల్లో

# సృజనాత్మకతను పెంపొందించవచ్చు

## - మండల విద్యాశాఖాధికారులు అప్పలరాజు, ప్రతాప్



**కోటబొమ్మాళి, జూలై 22 ప్రభాతవార్త :**

బోధనా సామాగ్రి (టిఎల్‌ఎం) పాఠశాలలో నిర్వహించుట ద్వారా విద్యార్థులలో దాగియున్న సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడానికి దోహదపడతాయని మండల విద్యాశాఖాధికారులు ఎస్.అప్పలరాజు, ఎల్.వి.ప్రతాప్‌లు అన్నారు. శిక్ష సప్తహ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కోటబొమ్మాళి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో టిఎల్‌ఎం (బోధనా సామాగ్రి దినోత్సవం)ను వీరు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ 2020) 4వ వార్షికోత్సవ సందర్భంగా ఈ నెల 22 నుంచి జిల్లాలోని అన్ని పాఠశాలల్లో శిక్ష సప్తహ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖాధికారి, అదనపు ప్రాజెక్ట్ సంచాలకులు, సమగ్ర శిక్ష వారు ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాలు తప్పక జరపాలని ఆదేశించారన్నారు. జిల్లా వ్యాప్తంగా జరుపుకుంటున్న ఈ వేడుకల నిర్వహణలో మన మండలం ముందంజలో ఉండాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యాభివృద్ధి చేయడంలో నిబద్ధతను తెలియజేసే దిశగా ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా

# రాష్ట్రంలో రక్తాన్ని పారిస్తున్నారు

## - 45 రోజులుగా రాష్ట్రంలో రాక్షస పాలన
## - ప్రస్తుత పాలన హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు
## - ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ద్వారా ఇచ్చిన హామీలు అటకెక్కినట్టే
## - మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**ఆముదాలవలస, జూలై 22 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో హత్యలు, హత్య ప్రయ త్నాలు, హత్యాచారాలు, దాడులు, దౌర్జన్యాలు, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తుల ధ్వంసం ఇది ఈ రోజు రాష్ట్రంలో కొత్తగా వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న కొత్త పాలన. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం ద్వారా రక్తాన్ని పారిస్తున్నారని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం విమర్శించారు. ఆముదాలవలసలో తన నివాసంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వచ్చి 45 రోజుల్లో 35 హత్యలు, 305 హత్యప్రయత్నం, 20 అత్యాచారాలు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ పరిస్థితి. ఇప్పటికైనా నరమేధం ఆపి శాంతిభద్రతలను నెలకొల్పాలని ఆయన అన్నారు. చిత్తూరుజిల్లా పుంగనూరులో ప్రస్తుత ఎంపీ మిథున్‌రెడ్డి మాజీ ఎంపీ రెడ్డప్ప ఇళ్లపై దాడి చేసి వారి వాహనాలకు నిప్పు పెట్టి ధ్వంసం చేశారని ఇది ఎంత వరకు సమంజసమని ఆయన అన్నారు. వినుకొండలో మైనార్టీ యువకుడు రషీద్‌ను నడిరోడ్డుపై నరికి చంపి రాక్షస పాలన సాగిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా నరమేధం ఆపి శాంతిభద్రతలపై దృష్టి పెట్టండని హితవు పలికారు. ప్రజలు పాలించండని అధికారమిస్తే రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వాన్ని ఎప్పుడు ఒకరే పాలించారని హెచ్చరించారు. ప్రజలకు మీరు ఇచ్చిన మేనిఫెస్టోని నమ్మి ఓట్లు వేసి గెలిపించారని, ఆ హామీలను అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని ఆయన అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని ఎరువులు, విత్తనాలు పూర్తిస్థాయిలో అందించలేదని, వచ్చిన అరకొర విత్తనాలు, ఎరువులు స్థానిక నాయకుల ఇళ్లల్లో వేసుకుని పసుపు కండువా వేసుకున్న వారికి అందిస్తున్నారని విమర్శించారు. రైతుకు అందవల్సిన పంటసాయం అందక ఎదురు చూస్తున్నారని వాటిపై దృష్టి పెట్టి పంటసాయం అందించాలని ఆయన కోరారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అటకెక్కించినట్టేనని ఆయన విమర్శించారు. తల్లికి వందన పథకం ద్వారా ప్రతి ఇంటిలో ఎంత మంది పిల్లలు చదివితే అంత మంది పిల్లలకు 15వేలు చొప్పున ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఒక్కరికే ఇస్తామని ప్లేట్ ఫిరాయించారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజలు మీకు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని ప్రజలకు మేలు చేయాలని ఆయన కోరారు. సమావేశంలో అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, దుంపల శ్యామలరావు పాల్గొన్నారు.

## కేంద్ర జలశక్తి శాఖామంత్రి విఆర్ పాటిల్‌తో

# కేంద్ర మంత్రి కింజరాపు భేటీ..!






**శ్రీకాకుళం, జులై 22 ప్రభాతవార్త ప్రతినిధి :**

కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఏపీ నీటి పారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడితో కలిసి కేంద్ర జలశక్తి శాఖా మంత్రి వీఆర్ పాటిల్‌తో భేటీ సోమవారం భేటీ అయ్యారు. ఇరువురు మంత్రులు పోలవరం ప్రాజెక్టు గురించి ఈ భేటీలో కేంద్ర మంత్రి వీఆర్ పాటిల్‌తో చర్చించారు. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడి సంయుక్త నాయకత్వంలోనే ప్రాజెక్టు విజయవంతంగా పూర్తవుతుందన్న విశ్వాసాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ సమావేశంలో వీఆర్ పాటిల్ వద్ద వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు ప్రాముఖ్యతతో పాటు ఏపీ అభివృద్ధి గురించి రామ్మోహన్ ఈ సందర్భంగా వీఆర్ పాటిల్‌కు ప్రత్యేకంగా వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే కాకుండా పోలవరం ఏపీకి గర్వకారణంగా నిలుస్తుందని వీఆర్ పాటిల్‌తో చెప్పారు. ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థికపరమైన సహాయమే కాకుండా సాంకేతికపరమైన సహకారం కూడా అందించాలని రామ్మోహన్ నాయుడు, నిమ్మల ఈ సందర్భంగా వీఆర్ పాటిల్‌ను కోరారు. 2014-19 మధ్య పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని వివరించడంతో పాటు 2019-24 మధ్య ప్రాజెక్టు ఏ విధమైన వివక్షకు, నిర్లక్ష్యానికీ గురైందో కూడా రామ్మోహన్ ఈ సమావేశంలో కేంద్ర మంత్రి వీఆర్ పాటిల్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో ఏపీ సర్కార్ ఇప్పుడు పోలవరం ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతాంశంగా గుర్తిస్తూ పూర్తి చేయాలనే సంకల్పంతో ఉందని రామ్మోహన్ స్పష్టం చేశారు. ఈ భేటీ అనంతరం రామ్మోహన్, నిమ్మల పాత్రికేయులతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రంతో ముందడుగు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**వీరఘట్టం, జూలై 22 ప్రభాతవార్త :**

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ మని అందుకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని మాజీ సర్పంచ్ మాచర్ల నందీశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు మాచర్ల అనిల్‌బాబులు అన్నారు. సోమవారం మండలంలోని చిట్టపూడి వలస సచివాలయంలో రైతులకు ఎరువులను పంపిణీ చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో రైతు ఎరువులు, విత్తనాల కోసం పడరాని పాట్లు పడ్డారని, కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో రైతు ఎరువులు, విత్తనాల కోసం పడరాని పాట్లు పడ్డారని, కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో రైతు ముఖంలో ఆనందం వెల్లి విరిసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టపుడివలస సర్పంచ్ ప్రతినిధి కుమిలి లక్ష్మణరావు, తెలుగుదేశం నాయకులు సాధు నారాయణరావు, శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF SURNAME**

I, SAKALABHAKTULA PARDHA SARADHI S/o SAKALABHAKTULA RAMA MOHAN, S.No:33/A, Arasavalli Road, CSP Main Road, Opp. Govt. Veterinary Hospital, Khajipeta Panchayat Arasavalli, Srikakulam, Andhra Pradesh-532401. Have changed my surname from SAKALABAKTHULA PARDHA SARADHI (old name) To SAKALABHAKTULA PARDHA SARADHI (new name) shall henceforth be known as SAKALABHAKTULA PARDHA SARADHI for all practical purposes.

**CHANGE OF NAME**

I, SAKALABHAKTULA RAMAMOHAN S/o SAKALABHAKTULA VISWANADHAM, S.No:33/A, Arasavalli Road, CSP main Road, Opp. Govt. Veterinary Hospital, Khajipeta Panchayat Arasavalli, Srikakulam, Andhra Pradesh-532401. Have changed my name from SAKALABAKTHULA RAMA MOHANA RAO (old name) To SAKALABHAKTULA RAMAMOHAN ( new name) shall henceforth be known as SAKALABHAKTULA RAMAMOHAN for all practical purposes.

**CHANGE OF SURNAME**

I, SAKALABHAKTULA SUJATHA, W/o SAKALABHAKTULA RAMA MOHAN, S.No:33/A, Arasavalli Road, CSP main Road, opp. Govt. Veterinary Hospital, Khajipeta Panchayat Arasavalli, Srikakulam, Andhra Pradesh-532401. Have changed my surname from SAKALABAKTHULA SUJATHA (old name) To SAKALABHAKTULA SUJATHA ( new name) shall henceforth be known as SAKALABHAKTULA SUJATHA for all practical purposes.

# ఇంగ్లండ్‌దే టెస్ట్ సిరీస్



**న్యూఢిల్లీ:** టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ క్రికెట్ చరిత్రలో భారీ స్కోరు నమోదు చేసింది. ట్రెంట్‌బ్రిడ్జ్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 241 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ రెండు ఇన్నింగ్స్‌ల్లో 400కు పైగా స్కోరు చేసింది. 147 ఏళ్ల ఇంగ్లీష్ క్రికెట్ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. ఇదే మ్యాచ్‌లో వెస్టిండీస్ సైతం

## 2-0 తేడాతో విండీస్ ఓటమి

తొలి ఇన్నింగ్స్‌లో 400కు పైగా స్కోర్ చేయడం విశేషం. ఓ టెస్ట్ మ్యాచ్‌లో ఒకటి, రెండు, మూడు ఇన్నింగ్స్‌ల్లో 400కు పైగా స్కోర్లు నమోదు కావడం ఇదే మొదటిసారి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 416 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో 425 పరుగులు చేయగా, వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 457 పరుగులు, సెకండ్ ఇన్నింగ్స్‌లో 143 పరుగులు చేసింది. కాగా 385 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వెస్టిండీస్ యువ స్పిన్నర్ క్షయబ్ బషీర్ బాదేయడంతో (5/41) 143 పరుగులకే కుప్పకూలింది.

తొలి ఇన్నింగ్స్‌లో 400కు పైగా స్కోర్ చేయడంతో పాటు, 41 పరుగుల కీలకమైన తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సాధించిన విండీస్ సెకండ్ ఇన్నింగ్స్‌లో చేతులెత్తేసింది. బషీర్‌తో పాటు, క్రిస్ వోక్స్ (2/28), అట్కిన్సన్ (2/49), మార్క్ వుడ్ (1/17) విండీస్ పతనాన్ని శాశించాయి. విండీస్ ఇన్నింగ్స్‌లో క్రెయిగ్ బ్రాత్‌వైట్ 47 పరుగులు, జేసన్ హోల్డర్ 37 పరుగులు, మికైల్ లూయిస్ 17 పరుగులు, జాషువ డసిల్వ 14 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు.

కాగా ఈ మ్యాచ్‌లో గెలుపుతో ఇంగ్లండ్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 తేడాతో కైవసంచేసుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ 121 పరుగులు, సెకెండ్ ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ 51 పరుగులు చేసిన ఓలీ పోప్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో కవెమ్ హాడ్జ్ 120 పరుగులతో సెంచరీ చేసి ఆకట్టుకోగా, ఇంగ్లండ్ సెకండ్ ఇన్నింగ్స్‌లో హ్యారీ బ్రూక్ 109 పరుగులు, జో రూట్ 122 సెంచరీలతో సత్తా చాటారు.



## మహిళల టోర్నీలో రన్నరప్‌గా సహజ

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డబ్ల్యూ75వ మహిళల టోర్నీలో తెలంగాణకు చెందిన క్రీడాకారిణి యామలపల్లి సహజ డబుల్స్‌లో రన్నరప్‌గా నిలిచింది. అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలోని ఇవాన్స్‌విల్లె పట్టణంలో ఈ టోర్నీ జరిగింది. డబుల్స్ ఫైనల్లో భారత్ నుండి సహజ-జపాన్‌కు చెందిన హిరోకో కువాటా జోడీ 2-6, 0-6తో స్వెయిన్‌కు చెందిన అలీసియా లినాశా-అర్జెంటీనాకు చెందిన మెలానీ క్రీవోజ్ ద్వయం చేతిలో ఓడిపోయింది. సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో సహజ 7-5, 2-6, 6-7 (6జ8)తో రష్యాకు చెందిన జరీనా షముసోవిచ్ చేతిలో పోరాడి ఓటమిపాలైంది.

## నైట్ రైడర్స్‌పై ముంబై ఇండియన్స్ విక్టరీ

### 4 వికెట్ల తేడాతో గెలుపు

### ప్లే ఆఫ్స్‌లోకి అర్హత



**న్యూఢిల్లీ:** మేజర్ లీగ్ క్రికెట్-2024లో ముంబై ఇండియన్స్ న్యూయార్క్ వరుసగా రెండో ఏడాది ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. లాస్ ఏంజెలెస్ నైట్ రైడర్స్‌తో సోమవారం జరిగిన కీలక మ్యాచ్‌లో ఆ జట్టు 4 వికెట్ల తేడాతో విక్టరీ కొట్టింది. ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే ముంబై ఇండియన్స్ ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో పట్టుదలతో ఆడిన ముంబై ఇండియన్స్ న్యూయార్క్స్ ఎట్టకేలకు విజయం సాధించి ప్లే ఆఫ్స్‌కు చేరుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన నైట్ రైడర్స్ రషీద్ ఖాన్ (4-0-22-3), నోష్తష్ కెంజిగే (4-0-22-2), ట్రెంట్ బౌల్ట్ (4-0-38-2), రొమారియో షెపర్డ్ (4-0-30-1), కీరన్ పోలార్డ్ (1-0-0-1) ధాటికి 19.1 ఓవర్లలో 130 పరుగులకు ఆలౌట్ అయింది. నైట్ రైడర్స్ ఇన్నింగ్స్‌లో ఆండ్రీ రసెల్ 21 బంతుల్లో 35 పరుగులు, 6 ఫోర్లు, 1 సిక్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలువగా, జేసన్ రాయ్ 23 బంతుల్లో 27 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్, నితీష్ కుమార్ 15 పరుగులు, స్పెన్సర్ జాన్సన్ 10 పరుగులతో రెండంకెల స్కోర్లు చేశారు, సునీల్ నరైన్ 6 పరుగులు, ఉన్ముక్త్ చంద్ 9 పరుగులు, డేవిడ్ మిల్లర్ 6 పరుగులు, సైఫ్ బదార్ 9 పరుగులు, కార్నే డ్రై 1 పరుగులు, అలీ ఖాన్ ఒక్క పరుగు చేయకుండా నిరాశపరిచారు.

ఇక 131 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 17 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి విజయ తీరాలకు చేరింది. డెవాల్డ్ బ్రెవిస్ 19 బంతుల్లో 27 పరుగులు, 5 ఫోర్లు, నికోలస్ పూరన్ 28 బంతుల్లో 35 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో ఓ మోస్తరు స్కోర్లతో రాణించగా, ఆఖర్లో పొలార్డ్ 12 బంతుల్లో 33 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సర్లతో నాటౌట్‌గా వీర బాదుడు బాదాడు. నైట్ రైడర్స్ బౌలర్లలో నరైన్ 2 వికెట్లు, స్పెన్సర్ జాన్సన్, డ్రై, రసెల్, అలీ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. ఈ ఓటమితో లాస్ ఏంజెలెస్ నైట్ రైడర్స్ టోర్నీ నుండి నిష్క్రమించింది. వాషింగ్టన్ ఫ్రీడం, శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్, టెక్సాస్ సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ న్యూయార్క్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి.



## పంచ్‌కు పతకం పడేనా?

### ఒలింపిక్స్ ఆశల పల్లకిలో భారత్ బాక్సర్లు

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్ల పంచ్‌లకు పతకాలు పడతాయని ఆశతో అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ సారి పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ నుండి 6గురు బాక్సర్లు అర్హత పొందారు. మహిళల 50 కేజీల విభాగంలో నిఖత్ జరీన్, 54 కేజీల విభాగంలో ప్రీతి పవార్, 57 కేజీల విభాగంలో జైస్మిన్ లంబోరియా, 75 కేజీల విభాగంలో లవ్లీనా భారత తరపున ఒలింపిక్స్‌లో పోటీ పడుతున్నారు. ఇక పురుషుల 51 కేజీల విభాగంలో అమిత్ పంఘాల్, 71 కేజీల విభాగంలో నిశాంత్ దేవ్ గోదాలోకి దిగుతున్నారు. ఈ ఆరుగురిలో అమిత్, లవ్లీనాలకు ఇవి రెండో ఒలింపిక్స్ కాగా, నిశాంత్, నిఖత్, ప్రీతి, జైస్మిన్ తొలిసారి ఒలిపిక్స్‌లో ఆడనున్నారు. వరుసగా రెండు సార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన నిఖత్ జరీన్‌పైనే అందరి దృష్టి ఉంది. ఆసియా క్రీడల్లో, కామన్వెల్త్ గేమ్స్‌లో, ఆసియా ఛాంపియన్‌షిప్‌లో పతకాలు నెగ్గిన నిఖత్ తొలి ప్రయత్నంలోనే ఒలింపిక్ పతకం సాధించే అవకాశాలు ఉన్నట్లుగా ఉన్నాయి. కాగా వందేళ్ల కంటే ఎక్కువ చరిత్ర ఉన్న ఒలింపిక్స్ బాక్సింగ్ క్రీడాంశంలో భారత్ నుండి తొలిసారి 1948 లండన్ ఒలింపిక్స్‌లో ఏకంగా ఏడుగురు బాక్సర్లు పోటీపడ్డారు. ఆతర్వాత 1952 హెల్సింకీ ఒలింపిక్స్‌లో నలుగురు భారత బాక్సర్లు బరిలోకి దిగారు. అయితే ఈ రెండు ఒలింపిక్స్‌లో భారత బాక్సర్లు ఆకట్టుకోలేపోయారు. హెల్సింకీ ఒలింపిక్స్ తర్వాత మరో నాలుగు ఒలింపిక్స్ క్రీడల్లో భారత్ నుండి ప్రాతినిధ్యం కరువైంది. మళ్లీ 1972 మ్యూనిక్ ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్లు పోటీ పడ్డారు. అప్పటి నుండి ప్రతి ఒలింపిక్స్‌లో భారత్ బాక్సర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. సుదీర్ఘ నిరీక్షకు తెరదించుతూ 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో 75 కేజీల విభాగంలో విజేందర్ సింగ్ కాంస్య పతకాన్ని భారత్‌కు బాక్సింగ్‌లో తొలిసారి అందించాడు. 2012 లండన్ ఒలింపిక్స్‌లో 51కేజీల విభాగంలో మేరీ కోమ్, 2020 టోక్యోఒలింపిక్స్‌లో 75కేజీల విభాగంలో లవ్లీనా బొర్గొహైన్ కాంస్యపతకాలు గెలిచారు.

## పసికూన నేపాల్‌పై పాక్ ప్రతాపం

**న్యూఢిల్లీ:** మహిళల ఆసియా కప్‌లో పాకిస్తాన్ పసికూన నేపాల్‌పై తన ప్రతాపాన్ని చూపించింది. నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో భారత్ చేతిలో ఓడిన పాక్ నేపాల్‌పై విరుచుకు పడింది. నేపాల్ నిర్దేశించిన 109 పరుగుల లక్ష్యాన్ని పాక్ 11.5 ఓవర్లలోనే ఛేదించింది. తద్వారా గ్రూప్-ఎలో రెండో స్థానానికి ఎగబాకింది. ఈ గ్రూప్‌లో భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే తొలుత బ్యాటింగ్ చేసిన నేపాల్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 108 పరుగులు మాత్రమే చేయగలిగింది. పాక్ బౌలర్లు పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు, మైదానంలో పాదరసంలా కదిలారు. పాక్ ఆటగాళ్ల ముగ్గురు నేపాల్ బ్యాటర్లను రనౌట్ చేశారు. సైదా ఇక్బాల్ 2 వికెట్లు, ఫాతిమా సనా ఓ వికెట్ పడగొట్టారు. నేపాల్ ఇన్నింగ్స్‌లో కబిత జోషి 31 పరుగులతో నాటౌట్‌గా టాప్ స్కోరర్‌గా నిలువగా, సీతా రానా మగర్ 26 పరుగులు, పూజా మహతో 25 పరుగులు, కబిత కన్వర్ 12 పరుగులు చేశారు. ఇక స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్తాన్ ఆదుటా పాదుటా విజయతీరాలకు చేరింది. ఓపెనర్ గుల్ ఫెరోజా 35 బంతుల్లో 57 పరుగులు, 10 ఫోర్లు, మునీబా అలీ 34 బంతుల్లో 46 పరుగులు, 8 ఫోర్లు చేసి నాటౌట్‌తో నేపాల్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొన్నారు. కాగా టీమిండియా తమ తదుపరి మ్యాచ్ ఈ నెల 23వ తేదీన నేపాల్‌తో తలపడనుంది.

# వడ్డీరేట్లను తగ్గించిన చైనా

**బీజింగ్, జూలై 22:** చైనా కేంద్ర బ్యాంకు 'పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా' కీలక నిర్ణయం తీసుకుంది. వడ్డీరేట్లను తగ్గిస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. వడ్డీ లోన్ ప్రైమ్ రేటుతో పాటు ఏడాది రుణరేట్లను కూడా తగ్గిస్తున్నట్లు తెలిపింది. తనఖా రుణాలకు ప్రామాణికంగా తీసుకొనే వడ్డీ రేట్లను చైనా కేంద్ర బ్యాంకు పది బేసిస్ పాయింట్లు తగ్గించి 3.85 శాతానికి చేర్చింది. ఏడాది కాలపరిమితితో కూడిన రుణరేట్లను 3.35 శాతంగా నిర్ణయించింది. రుణాలు తీసుకునేటప్పుడు బ్యాంకుల్లో ఉంచాల్సిన తనఖా నిబంధనలను కూడా సులభతరం చేసింది. హౌజ్ మార్కెట్‌పై ఒత్తిడిని తగ్గించడమే తమ లక్ష్యమని



పేర్కొంది. కొవిడ్ సంక్షోభం నుంచి చైనా ఆర్థిక వ్యవస్థ ఇంకా పూర్తిగా కోలుకోలేదు. ముఖ్యంగా స్థిరాస్తి రంగం కుదేలైంది. గత త్రైమాసికంలో దేశ వృద్ధిరేటు 4.7 శాతానికి కుంగింది. ప్రభుత్వం నిర్దేశించుకున్న ఐదు శాతం లక్ష్యానికి ఇది దూరంగా ఉంది. తాజా వడ్డీరేట్ల కోత నిర్ణయంతో ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతుందని అక్కడి ప్రభుత్వం భావిస్తోంది. స్థిరాస్తి రంగం తిరిగి కోలుకుంటుందని ఆశిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు వడ్డీరేట్లను భారీగా పెంచిన విషయం విదితమే. కొవిడ్ సమయంలో ఇచ్చిన ఉద్దీపనలు ప్యాకేజీల వల్ల వ్యవస్థలో ద్రవ్య లభ్యత పెరిగి ద్రవ్యోల్బణం గరిష్ఠ స్థాయిలకు చేరింది. ధరల భారాన్ని తగ్గించడం కోసం వడ్డీరేట్లను భారీగా పెంచాయి. ఫలితంగా ద్రవ్యోల్బణం పూర్తిగా దిగి రాకపోయినప్పటికీ, కొంతమేర శాంతించింది. దీంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ సహా ప్రపంచవ్యాప్తంగా వడ్డీరేట్లను తగ్గించే యోచనలో ఉన్నాయి. ఈ తరుణంలో చైనా నుంచి తాజా ప్రకటన రావడం విశేషం.

## వాణిజ్యం

### నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూలై 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. మంగళవారం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న వేళ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో సూచీలు రోజంతా ఒడుదొడుకుల ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా మార్కెట్ అంచనాలు అందుకోని కారణంగా రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. లాంగ్‌టర్మ్ కేపిటల్ గెయిన్స్ విషయంలో ఏమైనా మార్పులు చేస్తారా అనే దానిపై దేశీయ, విదేశీ ఇన్వెస్టర్లు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సెన్సెక్స్ ఉదయం 80,408.90 పాయింట్ల వద్ద



నష్టాల్లో ప్రారంభమైంది. చివరికి సెన్సెక్స్ 102 పాయింట్లు నష్టపోయి 80,502 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 21.65 పాయింట్లు క్షీణించి 24,509.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.67గా ఉంది. సెన్సెక్స్‌లో ఎన్‌టీపీసీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిశాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటీసీ, ఎస్‌బీఐ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 82.56 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2406 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.

## ఆర్థిక సవాళ్లపై అంచనాలు

**న్యూఢిల్లీ, జూలై 22:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ లోక్‌సభలో 2023- 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి మంగళవారం బడ్జెట్ సమర్పిస్తున్న వేళ సోమవారం ఆర్థిక సర్వేను సభ ముందుంచారు. దీంతో పాటు గణాంక అనుబంధాన్ని ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును, రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనమిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఎకనామిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనమిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒక రోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



మాట్లాడుతూ, ఆర్థిక సర్వేలో 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను దేశ వాస్తవ జీడీపీ 6.5-7శాతం వృద్ధి చెందుతుంది దని అంచనా. బడ్జెట్ 2024-25లో ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై చాలా నిర్ణయాలు తీసుకున్నాం. దాదాపు 11 దశల్లో దీనిపై చర్చలు జరిగాయి. ముఖ్యంగా 63 నేరాలను డీక్రిమినలైజేషన్ చేయడం వల్ల ప్రస్తుతం కంపెనీలు సమర్థంగా కొనసాగుతున్నాయి అన్నారు. బడ్జెట్‌కు ముందు కూడా సభలో ప్రవేశపెట్టారు.

## స్విగ్గీలో వాటాలపై అమెజాన్ చర్చలు!



**ముంబై, జూలై 22:** వేగంగా పెరుగుతున్న భారత క్విక్ కామర్స్ మార్కెట్ ట్రెండ్‌కి ఇప్పటికే పెద్ద ఆటగాళ్లు అడుగు పెట్టిన విషయం విదితమే. జెప్టో, టాటా బిగ్‌బాస్కెట్, స్విగ్గీ, జొమాటో సహా మరికొందరు తమ వ్యాపారాలను విస్తరిస్తున్నారు. ఇలాంటి సమయంలో అమెరికాకు చెందిన ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియాలో తన క్విక్ కామర్స్ వ్యాపారానికి సంబంధించిన సంభావ్య ఒప్పందం కోసం స్విగ్గీని సంప్రదించిందని ఇన్‌స్టామార్ట్ వర్గాలు చెప్పినట్లు నివేదికలు ప్రకారం తెలుస్తోంది. ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్‌గా కొనసాగుతున్న స్విగ్గీ ఇప్పటికే రూ.10,400కోట్ల ఐపీఓ కోసం డ్రాఫ్ట్ పేపర్లను సెబీ వద్ద ముసాయిదా పత్రాలను దాఖలు చేసిన క్రమంలో తాజా పరిణామాలచోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం అమెజాన్ కొనసాగుతున్న ప్రీ-ఐపిఒ ప్లేస్‌మెంట్ సమయంలో వాటాను కొనుగోలు చేయడం లేక ఇన్‌స్టామార్ట్ కోసం కొనుగోలును ప్రతిపాదించడంపై ఆసక్తి చూపుతున్నట్లు తెలిసింది. అయితే అధికారికంగా ఇలాంటి ప్రయత్నాలపై ఎటు వంటి ప్రకటన చేయలేదు. చర్చలుముందుకు సాగితే నెక్ సీటెల్‌లోని అమెజాన్ ప్రధాన కార్యాలయం నుంచి వేగవంతమైన చర్య అవసరమని మూలాలు సూచించాయి. ఒప్పందం సంక్లిష్టమైన నిర్మాణం కారణంగా ముందస్తు చర్చలు లావాదేవీకి దారి తీయకపోవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో స్విగ్గీ తన క్విక్ కామర్స్ వ్యాపారాన్ని మాతృ సంస్థ నుంచి విడగొట్టాలని ప్రణాళిక రచిస్తోంది. ఇదే క్రమంలో వృద్ధి మందగిస్తున్న ఫుడ్ డెలివరీ మార్కెట్‌పై అమెజాన్ ఆసక్తి చూపడం లేదని తెలిసింది. అయితే ప్రస్తుత స్టార్టప్ సంస్థ స్విగ్గీ విలువ మొత్తం 10-12 బిలియన్ డాలర్లు ఉన్నట్లుండగా కంపెనీని పూర్తిగా కొనే అవకాశాలు కనిపించడం లేదని తెలుస్తోంది. ఇది ఖరీదైన డీల్‌గా ఉన్నందున, అమెజాన్ సాధారణంగా మైనారిటీ వాటాలను తీసుకోదు.

## యేటా 78.5 లక్షల కొలువులు అవసరం

**న్యూఢిల్లీ, జూలై 22:** దేశంలో శ్రామిక జనాభా క్రమంగా పెరుగుతోందని ఆర్థిక సర్వే వెల్లడించింది. వారి అవసరాలను అనుగుణంగా వ్యవ సాయేతర రంగంలో ఉపాధి కల్పన జరగాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. 2030 నాటికి యేటా దేశ ఆర్థిక వ్యవస్థలో 78.5 లక్షల ఉద్యోగాల సృష్టి అవసర మని స్పష్టం చేసింది. పనిచేసే సామర్థ్యం ఉన్నవారందరికీ ఉద్యోగాలు అవసరం లేదని, వీరిలో కొంతమంది ఉద్యోగాలు ఇచ్చే స్థాయిలో ఉంటారని వ్యాఖ్యానించింది. మరికొందరు స్వయం ఉపాధి పొందే అవకాశం ఉందని తెలిపింది. 2023 నాటికి వ్యవసాయ రంగంలో శ్రామిక జనాభా 45.8 శాతంగా ఉన్నట్లు సర్వే వెల్లడించింది. 2047 నాటికి ఇది 25శాతానికి తగ్గుతుందని పేర్కొంది. ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహకాలు, ముద్ర, మిత్ర టెక్స్‌టైల్ వంటి పథకాలను మరింత పటిష్ఠం చేయడం ద్వారా వచ్చే ఐదేళ్లలో వ్యవసాయేతర రంగాల్లో పెద్దఎత్తున ఉద్యోగాలు సృష్టించే అవ కాశం ఉందని తెలిపింది. ఫలితంగా కార్మిక శక్తిని సంఘటిత రంగంలోకి తీసుకు రావా లన్న దీర్ఘకాల లక్ష్యం కూడా నెరవేరుతుందని పేర్కొంది. ఫలితంగా వారికి సామాజిక భద్రత పథకాలను విస్తరించే వెసులుబాటు ఉంటుందని వివరించింది. భూ చట్టాలు సహా ఇతర నిబంధనలను సడలించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఉపాధి అవకాశాలను మెరుగుపరచవచ్చని సర్వే సూచించింది. వివిధ నైపుణ్యాలకు చెందిన ఉద్యోగాలపై కృత్రిమ మేధ ప్రభావం ఎలా ఉంటుందనేది విషయంలో తీవ్ర అనిశ్చితి నెలకొందని ఆర్థిక సర్వే పేర్కొంది. అయితే ఈ



అధునాతన సాంకేతికత వల్ల ఆవిష్కరణలు ఊపందుకుంటున్నా యని, రాబోయే రోజుల్లో పని విధానాల్లో సమూల మార్పులు ఉండే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని రంగాల్లో పెద్దఎత్తున ఆటోమేషన్ రాబోతుందని తెలిపింది. సృజనాత్మక రంగంలో ఏఐ సాధనాల వినియోగం పెరుగుతుందని పేర్కొంది.

## యూట్యూబ్‌లో అంతరాయం..




**న్యూఢిల్లీ, జూలై 22:** గూగుల్‌కు చెందిన ప్రముఖ వీడియో ప్లాట్‌ఫాం యూట్యూబ్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. యూట్యూబ్ యాప్, వెబ్‌సైట్‌లో ఈ అంతరాయం ఏర్పడింది. వీడియోలు అప్‌లోడ్ కావడం లేదంటూ పలువురు యూజర్లు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం మధ్యాహ్నం 1.30 గంటల నుంచి ఈ సమస్య ప్రారంభమైంది. ఈ అంతరాయానికి గల కారణమేంటన్నది తెలియరాలేదు. యూట్యూబ్ దీనిపై ఇంకా అధికారికంగా స్పందించలేదు. కేవలం వీడియోలు అప్‌లోడింగ్ విషయంలోనే ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో చిన్నపాటి సాంకేతిక సమస్య అయి ఉంటుందని టెక్ నిపుణులు చెబుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. HSD/337/12-14.